వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 12, ఏప్రిల్ 2025 | 16 పేజీలు



## మహిళ ఆర్థిక అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం



మంత్రి సీతక్క

15లో..



మొర్రవానిగూడెం గ్రామ పంచాయతీకి 10:30 నిమిషాలు దాటిని తాళం వేసి ఉన్న దృశ్యం...



2 లో..

# పంచాయతీ కార్యదర్శుల ఇష్టారాజ్యం..

మంత్రి ఇలాకాలో వివాదాస్పదంగా కార్యదర్శుల పనితీరు...

సమయానికి తెరుచుకొని గ్రామపంచాయతీ కార్యాలయాలు...

ఫేక్ జిపిఎస్ యాప్ తో విధులకు డుమ్మా...

పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం...

ఉత్సవ విగ్రహాలను తలపిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శులు తీరు...

మండల ప్రత్యేక అధికారి ఆకస్మిక పర్యటన...

బయటపడ్డ కార్యదర్శులు భాగోతం...

లీడర్ అండతోనే దారి తప్పుతున్నారా...

ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాత వార్త : గ్రామ పంచాయతీల అభివృద్ధికి పాటుపడాల్సిన గ్రామపంచాయతీ కార్యదర్శులు వెంకటాపురం మండలంలో ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఫేక్ జిపిఎస్ యాప్ తో విధులకు హాజరైనట్టు ఉన్నతాధికారులకు మస్కా కొడుతున్నారు. సమయపాలన లేని కార్యదర్శులు తీరుతో వెంకటాపురం మండలంలో పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది.అభివృద్ధి కుంటుపడుతుందని, కార్యదర్శులు సమయపాలన పాటించడం లేదని స్థానిక ప్రజల నుండి ఎన్ని ఆరోపణలు వచ్చినా మండలంలోని పంచాయతీ కార్యదర్శుల పనితీరు మారడం లేదనే ఆరోపణలు గతంలో అనేక ఉన్నాయి.



# ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

మెగాజాబ్ మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మంత్రులు

నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యం గా ప్రభుత్వం పనిచేస్తుందని ఉద్ఘాటించిన మంత్రులు...

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) అభిప్రాయపడ్డారు. వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధి లోని ఏం కే నాయుడు కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా ను సహచర మంత్రి వర్యులు ధనసరి అనసూయ (సీతక్క) తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రులు కొండా సురేఖ, సితక్క, కలెక్టర్ లు పరిశీలించారు. తొలిత 17 మంది నర్సింగ్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మంత్రులు, కలెక్టర్ నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రులకు గణమాలలు వేసి, శాలువలతో ఘనంగా సన్మానించారు.

16 లో..

# మావోలకు ఎదురు దెబ్బ
# 22 మంది మావోలు లొంగుబాటు



2 లో..

జిల్లా ఎస్పీ ముందు లొంగిపోయిన మావోలు

వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఐపీఎస్

ప్రభాతవార్త, ములుగు జిల్లా క్రైమ్: ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 22 మంది మావోయిస్టు సభ్యులు శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఎదుట లొంగిపోయారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆద్వర్యంలో ములుగు జిల్లా పోలీసులు మరియు సిఆర్పిఎఫ్ 39 బెటాలియన్ అధికారుల సమక్షంలో అజ్ఞాతంలో ఉన్న మావోయిప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం నిర్వహిస్తున్నటువంటి పోరుకన్నా ఊరు మిన్న, మన ఊరికి తిరిగి రండి" కార్యక్రమం ద్వారా ములుగు జిల్లాలో లొంగిపోయినటువంటి మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకొని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని వివిధ హోదాలో పనిచేయుచున్న 22 మంది నిషేదిత సిపిఐ మావోయిస్టులు ఏసిఎమ్03, పార్టీ సభ్యుడు01 మరియు ఆర్పిసి కమిటీకి చెందిన 18 మంది, మొత్తం 22 మంది ములుగు ఎస్పీ ముందు లొంగిపోవడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శుల ఇష్టారాజ్యం...

మొదటిపేజీ తరువాయి

ఉన్నతాధికారుల హెచ్చరించిన వారి తీరు మార్చుకోక నేటికీ అదే పోకడ పోతున్నారనీ ప్రజలు అంటున్నారు.

### ప్రత్యేక అధికారి తనిఖీతో బయటపడ్డ కార్యదర్శులు భాగోతం...

వెంకటాపురం మండల ప్రత్యేక అధికారి శుక్రవారం కొన్ని గ్రామపంచాయతీలలో ఆకస్మిక తనిఖీ చేయడంతో గ్రామ పంచాయతీల నిర్వహణలో డొల్లతనం బయటపడింది. పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించడం లేదని, గ్రామాలలో పారిశుద్యం పడకేసిందని క్షేత్రస్థాయిలో మండల ప్రత్యేక అధికారి గుర్తించినట్టు సమాచారం. ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారిని జిల్లా అధికారి యంత్రాంగం నియమించింది. గ్రామపంచాయతీలో మెరుగైన అభివృద్ధికి బాటలు వేయాల్సిన ప్రత్యేక అధికారి కూడా గ్రామపంచాయతీ కార్యదర్శులతో జట్టు కట్టి పంచాయతీ పాలనను గాలికి వదిలేసారని ఆరోపణలు అనేకం ఉన్నాయి. నవ్వెపోదురు గాక నాకేటి... అన్న సామెతలా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల తీరు ఉంది. కొన్ని గ్రామ పంచాయతీలలో మురుగు నీటి కాలువలు పూడిపోయి కంపు కొడుతున్న ఆ గ్రామపంచాయతీలో కార్యదర్శి కనీసం ఆ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదనే బహిరంగ విమర్శలే ఉన్నాయి. మొర్రవానిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ అభివృద్ధికి పాటుపడడం లేదని, సమయపాలన పాటించకుండా విధులకు హాజరు కావడం లేదని స్థానికంగా ఉన్న ప్రజల నుండి ఆరోపణలు ఉన్నాయి. ఈ గ్రామపంచాయతీలో మురుగు నీటిపారుదల వ్యవస్థ పై పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని, మండు వేసవిలో తాగునీటి సమస్య తీవ్రమైన కార్యదర్శి స్పందించడం లేదని గ్రామస్తుడు సర్వేశ్వరరావు ప్రభాత వార్తకు తెలిపారు. వెంకటాపురం మండల వ్యాప్తంగా కార్యదర్శులు సమయపాలన పాటించడం లేదన్న సమాచారంతో ప్రభాత వార్త చరవాణిలో మండల ప్రత్యేక అధికారిని వివరణ కోరగా ఉప్పేడు వీరాపురం, వీరభద్రవరం, రామచంద్రాపురంలలో సమయం 10:30 నిమిషాలు దాటిన కార్యదర్శులు విధులకు హాజరు కాలేదని క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగిందని చరవాణిలో సంప్రదించగా తెలిపారు. విధుల నిర్వాహణ పట్ల కార్యదర్శులు నిర్లక్ష్యంగా ఉన్న విషయం జిల్లా అధికారుల దృష్టికి చేరవేసానని మండల ప్రత్యేక అధికారి అప్పలనాయుడు తెలిపారు.





# మావోలకు ఎదురు దెబ్బ.. 22 మంది మావోలు లొంగుబాటు

మొదటిపేజీ తరువాయి

లొంగిపోయిన వారి వివరాలను వెల్లడించారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం యకన్నగూడెం గ్రామానికి చెందిన మడవి మాస ఏసిఎమ్ (పిపిసిఎం) హోదాలో బెటాలియన్ నందు పనిచేస్తున్నాడు. ఇతను 2010 సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో చేరి బెటాలియన్ కమాండర్ ఇడుమా ఆధ్వర్యంలో పనిచేస్తూ పలు హింసాత్మక ఘటనలలో పాల్గొన్నాడు. ఇతను 2013 సంవత్సరంలో పార్టీ సభ్యుడు హోదా నుండి ఏసీఎం గా ప్రమోషన్ పొందారు. ఇతను మార్చి 2017 లో బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త చెరువు అంబుష్ ఘటనలో 12 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించిన సంఘటనలో, అదే సంవత్సరం ఏప్రిల్ నెలలో బుర్కపాల్ గ్రామం వద్ద రోడ్డు పనుల రక్షణ కోసం వచ్చినటువంటి సీఆర్పీఎఫ్ పోలీసులపై దాడి చేసి 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించిన ఘటనలో మరియు ఏప్రిల్ 2021 సంవత్సరంలో టేకులగుర్గా గ్రామం వద్ద పోలీసులపై చేసిన దాడిలో డిఆర్జి/సీఆర్పీఎఫ్ జవాన్లు 24 మంది మరణించిన ఘటనలలో పాల్గొన్నట్లు తెలిపారు. చత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మల్లంపేట గ్రామానికి చెందిన ముచ్చకి జోగా రామ్ అలియాస్ జోగా పామెడ్ ఏరియా కమిటీలో ఏసిఎం హోదాలో పని చేస్తున్నాడు. ఇతనికి పార్టీ సభ్యుడు నుండి 2016 సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యుడిగా హోదా పొంది కోమటిపల్లి ఆర్పిసి కి మిలిషియా చీఫ్ గా పనిచేస్తున్నాడు. ఇతను 2017 ఏప్రిల్ నెలలో బుర్కపాల్ గ్రామం వద్ద రోడ్డు పనుల రక్షణ కోసం వచ్చినటువంటి సీఆర్పీఎఫ్ పోలీస్ల పై దాడి చేసి 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించిన ఘటనలో మరియు పామెడ్ పిఎస్ పరిధిలోని ధర్మారం క్యాంప్ పై దాడి చేసిన ఘటనలో పాల్గొన్నాడు. ఈ ఘటన లో మావోయిస్టు పార్టీ బెటాలియన్ కి చెందిన కట్టమ్ దేవా, ముచ్చకి వీక్రమ్, మడకం దేవా అనే ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. చత్తీస్గఢ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లాలోని, తుమ్మిరిగూడ గ్రామానికి చెందిన తాటి జోగా పువ్వార్తి ఎల్ఓఎస్ డిప్యూటీ కమాండర్ మరియు ఏసీఎం హోదాలో పని చేస్తున్నాడు. ఇతను 2016 సంవత్సరంలో పార్టీలో చేరి 2020 సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యుడిగా ప్రమోషన్ పొందాడు. ఇతను 2017 లో జరిగిన బుర్కపాల్ దాడిలో 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మృతి చెందిన సంఘటనలో, అదేవిధంగా 2020 లో జరిగిన మిన్పా దాడిలో 17 మంది పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో, 2021 టేకులగూడెం దాడి 22 మంది పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో తొగ్గూడెం దాడి (2022) లో 2 డిఆర్జి జవాన్లు మృతి చెందిన సంఘటనలో, ఇతగూడెం దాడి (2022) లో 1 పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో పాల్గొన్నాడు. అలాగే పూణేం సుక్కు ఇతను 2010లో మావోయిస్టు పార్టీలో చేరి పార్టీ సభ్యుడిగా పని చేశాడు. అదేవిధంగా మావోయిస్టు పార్టీ యొక్క కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ అధ్యక్షుడు అయిన కోరం పాపారావు, మరియు కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ సభ్యులైన రైతు హనుమయ్య, హనుమ మడవి, వెట్టి వెంకన్న, మాసనోడి, మడకం దేవా, మడవి జోగా, బిరబోయిన నారాయణ, సోడి మాసు, దూది జయరాం, మజ్జి విజయ్, షారిటీ రవన్న, కొత్తకొండ మజ్జి హైమావతి, కల్లూరి శాంత, కల్లూరి తిరుపతమ్మ, మజ్జి నాగరత్న, మజ్జి తిరుపతమ్మ, మజ్జి సుశీల సభ్యులు లొంగిపోయారు. వీరు మావోయిస్టులకి పోలీసుల యొక్క సమాచారం, బియ్యం, కూరగాయలు మరియు ఇతర వస్తువులను చేరవేసేవారు.

ఈ సందర్భంగా ములుగు ఎస్పీ అజ్ఞాతంలో పనిచేస్తున్నటువంటి సిపిఐ మావోయిస్టు నాయకులు మరియు సభ్యులు స్వచ్ఛందంగా లొంగిపోయి తమ కుటుంబంతో ప్రశాంతంగా జీవించాలని, లొంగిపోయిన మావోయిస్టులకు జీవన ఉపాధి మరియు పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల సదుపాయాలు అందించడానికి ములుగు పోలీస్ ఎల్లప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ పిఎంజి పంచమీలాల్, ములుగు డిఎస్పి రవీందర్, వెంకటాపురం సిఐ కుమార్, పస్ర సిఐ రవీందర్, వెంకటాపురం ఎస్సై తిరుపతి, కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్ మరియు సిబ్బందిలు పాల్గొన్నారు.

# మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథక పనుల పరిశీలన

పర్వతగిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మండలంలోని జమాల్పురం గ్రామంలో ఉపాధిహామిలో జరుగుతున్న వరద నివారణ మట్టి కట్ట పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాలోతు శంకర్నాయక్ శుక్రవారం పరిశీలించారు. ఏప్రిల్ నుండి వేతనం 307 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది కావున కూలీలు కొలతల ప్రకారం పని చేసి 307 రూపాయలు పొందాలని సూచించారు. ఉపాధిహామి పథకంలో అనేక రకాల పనులను చేపట్టి వ్యక్తిగత అభివృద్ధి చెందాలన్నారు. సహజ వనరుల అభివృద్ధి నీటి నిల్వ, సంరక్షణ భూమి అభివృద్ధి పనులు, వ్యక్తిగత అభివృద్ధి పనులలో పశువుల పాక, గొర్రెల షెడ్, నాటు కోళ్ల పెంపకం, పండ్ల తోటల పెంపకం, అజోల్లా యూనిట్ ఏర్పాటు, నాడెప్ కంటపోస్ట్ పిట్ మొదలైన పనులు చేపట్టవచ్చునని సూచించారు. కావున ఇటువంటి పనులను మండలంలో రైతులు నిరుద్యోగులు, కూలీలు, ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి మాలోతు శంకర్నాయక్, మండల పంచాయతీ అధికారి పాక శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పి.దివ్య, పాషా, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత పాల్గొన్నారు.

# చిన్ననాటి గురువుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాళి

పర్వతగిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బోంపెల్లి రంగారావు మరణించగా వారి పార్థివ దేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. తన చిన్నప్పుడు విద్యాబుద్ధులు నేర్పి తను ఇంత ఎత్తుకు ఎదగడానికి సహకరించిన చిన్ననాటి గురువును కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# చింతనెక్కొండలో ఉచిత కంటి వైద్య శిబిరం

పర్వతగిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో గ్రామీణహితకారిణి సేవా సంఘం ఆధ్వర్యంలో శరత్ ఐ హాస్పిటల్ నిర్వాహకులు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. శిబిరంలో పలువురికి కంటి పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులను, కంటి అద్దాలను పంపిణి చేశారు. అవసరమైన వారికి ఆపరేషన్లకు సిఫార్సులు చేశారు. ఈ సందర్భంగా సంఘం చైర్మన్ గటిక మల్లయ్య మాట్లాడుతూ గ్రామస్తులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని కంటి చూపు మెరుగుపరుచుకోవాలన్నారు.

# అర్థశాస్త్ర విభాగంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై అంతర్జాతీయ గెస్ట్ లెక్చర్

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగంలో పాలకమండలి సభ్యులు అర్థశాస్త్ర విభాగాధిపతి ఎస్డిఎల్సిఈ సంచాలకులు ఆచార్య సురేష్ లాల్ అధ్యక్షతన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై గెస్ట్ లెక్చర్ ను నిర్వహించారు. ఈ గెస్ట్ లెక్చర్కు సౌత్ ఆఫ్రికాకు చెందిన డర్బన్ యూనివర్సిటీ ఆచార్యులు



ఆచార్య రవీందర్ రేన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ భారతదేశంలోని సుస్థిరాభివృద్ధి లక్ష్యాల తీరుతెన్నులు వివరించారు. భారతదేశంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు 17లో రెండు మూడు మాత్రమే సాధించడానికి వీలు పడుతుంది అని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాలు కూడా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించలేవు లక్ష్యాలు సాధించాలంటే ఆర్థిక అసమానతలు లేకుండా ధనవంతులు పేదవారికి ఆర్థిక సాయం చేసి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు దోహదపడాలని తెలిపారు. వృక్షో రక్షతి రక్షతః అనే నినాదంతో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణను నేటి యువత భుజస్కందాలపై మోయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని తద్వారా ఆరోగ్యకరమైన జీవనాన్ని పొందవచ్చు అన్నారు. ధర్మో రక్షతి రక్షతః అనే నానుడి ద్వారా ధర్మాన్ని రక్షిస్తే ధర్మం మిమ్ములను రక్షిస్తుందని తల్లిదండ్రులను గౌరవించాలని ప్రేమించాలని తెలిపారు. భారతదేశం సోలార్ పవర్, విండ్ పవర్ ఎనర్జీలో అద్భుతంగా ప్రగతి సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎకనామిక్స్ అధ్యాపకులు డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ రమేష్, డాక్టర్ సత్యనారాయణ, కేడీసీ అధ్యాపకులు డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ రవీందర్, డాక్టర్ రమణ, అర్థశాస్త్ర విభాగ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని ఘనంగా నిర్వహించారు. బీసీసెల్ సంచాలకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం లు ఎస్డిఎల్సిఈ లోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సెనేట్ హాల్లో కానిస్టిట్యూషన్ రిలేవెన్స్ ఎకనామిక్ పొలిటికల్ అండ్ ఎడ్యుకేషనల్ ఇంప్లికేషన్స్ ఆన్ బీసీస్ ఇన్ తెలంగాణ అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య సిహెచ్. శ్రీనివాస్ కీలకోపన్యాసం చేశారు. పూలే దంపతులు ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల మహిళల కు విద్య అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సురేష్ లాల్, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- ఆర్ట్స్ కళాశాలలో జ్యోతిరావు పూలే జయంతి..:**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో జ్యోతిరావు పూలే 198వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటుబడిన వ్యక్తి అని విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించి సమాజంలో విద్యాభివృద్ధిని పెంపొందించడానికి ఎనలేని కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు , బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయంనాయిని రాజేందర్ రెడ్డి

ఏప్రిల్ 11, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :

మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ములుగు రోడ్డు దగ్గర ఉన్న పులే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి ఆయనను స్మరించుకుంటూ ఆయన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సామాన్యుడిగా మొదలై.. సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన ఫూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావి తరాలకు సైతం మార్గదర్శకుడని నాయిని రాజేందర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడు పూలేకు నాయిని ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ !! అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ, ఎం.పి.కడియం కావ్యా, ఎం.ఎల్.ఏ. కే.ఆర్ నాగరాజు, రీగీదీతి చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, మున్సిపల్ కమీషనర్ అశ్విని తానాజీ వాకడే తదితరులు పాల్గొన్నారు.



# 25 ఏండ్ల నవ ఎవ్వన పార్టీ బీఆర్ఎస్ పార్టీ

### టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ భాస్కర్

ఏప్రిల్ 11, ప్రభాతవార్త హనుమకొండ టౌన్ :

ఈ నెల 27 న హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా భారీ బహిరంగ సభను నిర్వహించనున్నాం అని మాది చీఫ్ టిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ బాబు గారు, రైతులు స్వచ్ఛందంగా సభ నిర్వహణ కోసం భూములు ఇచ్చారు... వారికి ధన్యవాదములు అన్నారు.మా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మాజీ శాసనసభ్యులు, మా ప్రతినిధులు అందరం కలిసి కట్టుగా సభ ఏర్పాటు నిరంతరం పర్యవేక్షి స్తున్నాం. సభకు తరలి వచ్చే వారి కోసం అన్ని ఏర్పాట్లు చేశాం.ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా సభను విజయవంతం చేసేందుకు సన్నాక సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది.తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా పని చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు.బీ ఆర్ ఎస్ పార్టీ శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి మాట్లాడుతూ...భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున భారత ప్రభుత్వ పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. బీ ఆర్ ఎస్ పార్టీ చేసిన కృషి కి మీరు, చరిత్రే సాక్ష్యం...నాడు టీ ఆర్ ఎస్ పై ఇది మొగ్గ లాంటి పార్టీ వాడి పోతుంది, రాలిపోతుంది, 10 సీట్లు కూడా గెల్వలేదు... తల కాయ ఎక్కడ పెట్టుకుంటారు అంటూ అవహేళన చేశారు.కే సీ ఆర్ చావడమో, తెలంగాణ రావడమో అని పోరాటం చేశారు కే సీ ఆర్.తెలంగాణ కోసం అనేక మంది అమరులయ్యారు.తెలంగాణ కు నాడు ద్రోహం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. బలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ.బీ ఆర్ ఎస్ పార్టీ, టీ ఆర్ ఎస్ పార్టీ పోరాటాన్ని, 25 ఏండ్ల ప్రయాణాన్ని నాలుగు దశలుగా చూడవచ్చు.1. పార్టీ ఏర్పాటు ముందు2. పార్టీ ఏర్పాటు 14 ఏండ్ల ఉద్యమం3. 10 ఏండ్ల పాలన,4. ఈ 15 నెలల ప్రతిపక్ష పాత్రకాంగ్రెస్ పార్టీ తెలంగాణ కు ద్రోహమే చేసింది....2001 లో, ఉద్యమ సమయంలో చేసిన అన్ని మీటింగ్స్ విజయవంతం అయ్యాయి.ఉద్యమ సమయంలో వరంగల్, కరీంనగర్ జిల్లాలు ఉద్యమాన్ని నడపడంలో ముఖ్య భూమిక పోషించాయి. వరంగల్ లో జరిగిన సింహ గర్జన సభను చూసిన మాజీ ప్రధాని దేవ గౌడ గారు ఆ మీటింగ్ చూసిన అనంతరం మాట్లాడుతూ... నేను చాలా సభలు చూశాను... కానీ ఇలాంటి సభను ఎప్పుడూ చూడలేదు అన్నారుతెలంగాణ గడ్డ చైతన్యాల గడ్డ, కాంగ్రెస్ పాలనలో తెలంగాణ మళ్ళీ దగా పడుతోంది.కాంగ్రెస్ పాలన అంటేనే స్కాం లు ఫుల్లు... స్కీంలు నిల్లు.. మాట తప్పడం... మడిమ తిప్పడం, కాంగ్రెస్ అంటేనే మోసం16 నెలల్లోనే కాంగ్రెస్ పాలన లో ప్రజల హహకారాలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వం భూముల వేట చేస్తోంది...లగచర్ల, కంచె గచ్చిబౌలి లే ఉదాహరణ లు.బహిరంగ సభను విజయవంతం చేయండి.రేవంత్ రెడ్డి పని చేసిన పాపాన పోవడం లేదు... పర నిందలు తప్ప... కే సీ ఆర్ గారు ప్రపంచం మొత్తం తెలంగాణ వైపు చూసేలా చేశారు.నాడు తెలంగాణ అభివృద్ధి కి చిరునామా... నేడు ప్రజల ఆక్రందనలకు కేంద్రం అవుతోంది.ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూఎల్కతుర్తి ప్రాంత లో 1200 ఎకరాల భూమిని రైతులు మాకు, సతీష్ కుమార్ గారికి సభ కోసం అందించారు...గోపాల పురం ప్రాంతంలో పార్కింగ్ స్థలం వద్ద ఉన్న మొగిలి అనే రైతు తన పంట పూర్తి కాకున్నా మా కోసం తన 20 గుంటల భూమి ని ఇచ్చి సాపు చేసుకోండి అన్నారు... మరి పరిహారం కావాలా అని అడిగితే... కే సీ ఆర్ సభ కు పైసలు అడుగుతామా అన్నాడు...పెద్ది సుదర్శన్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కష్టపడుతున్నారు.పార్టీ నేతలు సభ ను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు...ఇటు రైతులు, అటు పార్టీ శ్రేణులు సభ కోసం సిద్ధం గా ఉన్నారు... వేలాది వాహనాల్లో, లక్షలాది మంది సభకు తరలి వస్తారు.ప్రజలకు ఏ ఇబ్బంది కాకుండా మా పార్టీ నేతలు విశేష కృషి చేస్తున్నారు...సభ కు వచ్చేందుకు ప్రజలు సిద్ధం గా ఉన్నారు... ఎందుకంటే... కాంగ్రెస్ పై వ్యతిరేకత... అందుకే నిలదీతలు ఎదురవుతున్నాయి...ప్రజల కోసమే మేము సంవత్సరమం కాలం ఆగాము... కానీ నేడు ప్రజలే మమ్మల్ని కోరుకుంటున్నారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమం లో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు పెద్ది సుదర్శన్ రెడ్డి, తాటికొండ రాజయ్య, నన్నపునేని నరేందర్, వొడితల సతీష్ బాబు, మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, వాసుదేవ రెడ్డి, నాయకులు సాంబారి సమ్మారావ్, సదానందం, యాదగిరి, జనార్దన్ గౌడ్, పులి రజినీకాంత్, ఎల్లావుల లలితా యాదవ్, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.




## జ్యోతి రావుపూలే గొప్ప సంఘ సంస్కర్త

### - ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ సెమినార్ హాల్ లో దళిత విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. అనతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి రావు ఫూలే అని, మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆశయాలను సమాజంలోని ప్రతీఒక్కరు కొనసాగించాలన్నారు. మహాత్మా జ్యోతి రావు ఫూలే సామాజిక ఉద్యమకారుడని, గొప్ప సంఘ సంస్కర్త అని, వెనుకబడిన, అట్టడుగు వర్గాల ప్రజల్లో వెలుగు నింపిన సామాజిక తత్వవేత్త అని అన్నారు. విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని, అయన చూపిన బాటలోనే అందరు నడవాలని, కుల మతాల వ్యతిరేకంగా సమానత్వం కోసం పోరాడిన మాత్మని కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీనివాస్ అలువాల కార్తీక్, గాండ్ల స్రవంతి, మనోహర్ పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## బైండోవర్ ఉల్లంఘించిన ఐదుగురికి జైలు శిక్ష

పరకాల ఏప్రిల్ 11( ప్రభాత వార్త)

గీసుకొండ మండలం ఎలుకుర్తి, జాన్ పాక, మనుగొండ లకు చెందిన బోడిగే దేవేంద్ర,,భూక్యా లలిత, బోడ బుజ్జి,ఎంబడి మల్లమ్మ ,గుర్రం దేవి నాటు సారా విక్రయిస్తూ పరకాల ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డాడు. వారిని



గీసుకొండ మండల తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. అయితే, బైండోవర్ ఉల్లంఘించి నాటు సారాయి విక్రయిస్తూ పరకాల ఎక్సైజ్ అధికారులకు పట్టుబడగా గీసుకొండ తహసీల్దార్ ఎదుట హాజరు పరచగా ఐదుగురికి జైలు శిక్ష విధించారు. శుక్ర వారం మహిళలను అరెస్ట్ చేసి నర్స ంపేట మహిళ జైలుకు రిమాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ ఓ ప్రకటనలో తెలిపారు. నాటు సారా ఎవరైనా తయారు చేసినా.. అమ్మినా, సరఫరా చేసినా.. బాధ్యులపై కఠిన చర్యలుంటాయని, అవసరమైతే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు.

## మాతృత్వం మంట కలిసింది.తల్లి మృతితో ..

### ఉడా యించిన కుమారుడుపోలీసుల రంగ ప్రవేశం. ..

### నిప్పు పట్టిన పెద్ద కుమార్తె.....

### .నైన్ పాకలో చోటు చేసుకున్న వైనం.

చిట్యాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

నవ మాసాలు గర్భాన మోసి ... జన్మించిన అనంతరం కంటికి కాపలా కాస్తూ.. మలమూత్రాధులలో నిండిపోతు ... చందమామ రావే... జాబిల్లి రావే.. అంటూ గోరుముద్దలు తినిపించి పెద్ద చేసిన అమ్మ రుణం తీర్చుకోవడానికి భయపడి తల్లి మృతి చెందగానే ఇంటికి తాళం వేసి ఉడాయించిన.... కుమారుడి విషయం సర్వత్ర విమర్శకులు తావిస్తోంది. మాతృత్వాన్ని మంటగలిపిన కుమారుడి ఉదంతాన్ని ... తెలుసుకున్న మండల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని నైన్ పాక గ్రామానికి చెందిన గోనెల రాధమ్మ మల్లయ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఓదెలు ఉన్నారు. మల్లయ్య గత పదేండ్ల క్రితం అనారోగ్యముతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. తల్లి రాధమ్మ తో కుమారుడు ఓదెలు గొడవపడి ఇంటి నుండి గెంటేసినట్లు తెలిపారు. అప్పటినుండి కూలి పని చేసుకుంటూ వృద్ధురాలు రాధమ్మ (68), పరాయి వాళ్ళ ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తుందని చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం ఉపాధి హామీ పనులకు వెళ్లిన రాధమ్మ అనే వృద్ధురాలు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఆమె చిన్న కుమార్తె వసంతకు సమాచారం అందించి జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. వంద పడకల ఆసుపత్రిలో చికిత్స అనంతరం వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున వృద్ధురాలు రాధమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న వృద్ధురాలు కుమారుడు ఓదెలు ఇంటికి తాళం వేసి భార్యతోపాటు పారిపోయినట్లు చెప్పారు. అక్కడ ఉన్న తన కుమార్తె కోసం ఓదెలు భార్య తిరిగి వచ్చినట్లు చెప్పారు. ఈ విషయం పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ శ్రావణ్ కుమార్ గ్రామానికి చేరుకొని పరిస్థితిని ఆకలింపు చేసుకున్నారు. అనాథగా మారిన వృద్ధురాలు రాధమ్మ మృతదేహాన్ని చూసి గ్రామస్తులు కంటతడి పెట్టారు. వృద్ధురాలు పెద్ద కుమార్తె స్వరూప కు నచ్చజెప్పి తల్లికి తలకొరివి పెట్టాలని సూచించడంతో ఆమె ఒప్పుకుంది. దీంతో ముదిరాజు కులస్తులంతా చందాలు వేసుకుని రాధమ్మ అంత్యక్రియలను ఏర్పాటు చేశారు. పెద్ద కుమార్తె స్వరూప నిప్పు పట్టడంతో అంతిమయాత్ర సాగింది. అనంతరం రాధమ్మ అంత్యక్రియలను గ్రామస్తుల సహకారంతో పూర్తి చేశారు. పున్నామ నరకం నుండి కాపాడే వాడే పుత్రుడు అని మన శాస్త్రాలు ఘోషించాయి. ఎందుకు భిన్నంగా కంప్యూటర్ యుగం నాటి నుండి తల్లిదండ్రులను పోషించలేని కుమారులు పుట్టినా... గిట్టినా ... ఒక్కటే అనే నినాదాన్ని తల్లిదండ్రు లు ప్రచారం చేసుకునే దుస్థితి సమాజంలో నెలకొనడం విస్మయానికి గురిచేస్తుంది.



# కాటారం వార్త

# నల్ల బ్యాడ్జీలతో ఉపాధి హామీ కూలీల నిరసన

## డేంజర్ జోన్‌లో డంపింగ్ ప్రయత్నించి

## ఏఎమ్ఆర్ కంపెనీకి నిరసనగా

*మల్హార్ రావు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో కోల్ బ్లాక్ మైన్1 డేంజర్ జోన్ లో ఉన్న భూ నిర్వాసితులు ఏమ్మార్ కంపెనీ పనితీరుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీల తో ఉపాధి హామీ పనిలో పాల్గొన్నారు.గురువారం రోజున సంస్థ జెన్కో భూనిర్వాసితుల ఇండ్లకు 100 మీటర్ల దూరంలో మట్టిని డంపింగ్ చేయడానికి పనులు చేపట్టారు ఇది గమనించిన స్థానిక భూనిర్వాసితులు కంపెనీ అధికారులను అడ్డుకొని వెనక్కి పంపించడం జరిగింది. దీనికి నిరసనగా శుక్రవారం గ్రామంలోని చింతలకుంట చెరువులో ఉపాధి హామీ పనులలో తాడిచర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి ఆధ్వర్యంలో 200 మంది జెన్కో భూనిర్వాసితులు ఉపాధి హామీ కూలీలు నల్ల బ్యాడ్జీలను ధరించి ఉపాధి హామీ పనుల్లో



పాల్గొని నిరసన వ్యక్తపరచడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు కేసారపు రవి మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం నిబంధనలను తుంగలో తొక్కి, భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించకుండానే, బొగ్గు వెలుకతీత పనులను చేపట్టడం జరిగింది జెన్కో నుండి సబ్ కాంట్రాక్టు పొందిన ఎమ్మార్ కంపెనీ గత 8 సంవత్సరాల నుండి బ్లాస్టింగ్ చేస్తూ బొగ్గు వెలికితీత పనులను ప్రారంభించారని బ్లాస్టింగ్ తర్వాత వచ్చే దుమ్ము దులితో డేంజర్ జోన్ లోని భూ నిర్వాసితులు పలు రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వారు ఆర్థికంగా శారీరకంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తపరిచారు 2022 సంవత్సరంలో నోటిఫికేషన్ ద్వారా ఇండ్లను సేకరిస్తామని పేపర్ ప్రకటన ద్వారా పేర్కొన్నారునేటి వరకు అమలుకు నోచుకోకపోవడం శోచనీయమని పేర్కొన్నారు డేంజర్ జోన్లో నివసిస్తున్న మా భూనిర్వాసితులను సురక్షి త ప్రాంతాలకు తరలించేంతవరకు మా ఇండ్ల పక్కన మట్టి డంపింగ్ పనులు చేయరాదని ఈ సందర్భంగా పేర్కొన్నారునల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధి హామీ కూలీలు పనిచేయడం అనేది భూ నిర్వాసితుల ఐక్యతను చాటిందని, ప్రభుత్వ అధికారులతో పాటు ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు ఇండ్లకు నష్టపరిహారంతో పాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ పునరావాస కల్పించే విధంగా పనులు చేపట్టాల్సిందని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

*మల్హార్ రావు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దతుండ్ల గ్రామంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలు వేసి, ఆయన సేవలు స్మరించుకున్నారు.ఎస్సీ ఎస్టీ బీసీల చదువుల కోసం ఆనాడు ఉన్న అంటరానితనాన్ని నిర్మూలించడంలో ముందడుగు వేసి మొట్టమొదటిగా ఒక అట్టడుగు కులస్తులకు చదువు నేర్పించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని బడతల రాజయ్య అన్నారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ఇప్ప మొండయ్య మాట్లాడుతూ ఒక అంటరాని తన నిర్మూలనే కాకుండా అప్పుడున్న సమాజంలో కుల వివక్షతో చాలామందిని చంపివేసినటువంటి మనుధర్మ విధానాన్ని ఎండ కడుతూ పేద బడుగుబలహీన వర్గాలకు చదువు బోధించిన ఒక బీసీ బిడ్డ మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు దండు రమేష్ ,పెద్దతూండ్ల గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకట స్వామి ఆడవాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అజ్మీర రాజు నాయక్, దుబ్బపేట బిక్షపతి, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహలరావు రావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అయిత రాజి రెడ్డి,మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బానోతు కిషన్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు కొండ రాజమ్మ,ఎస్టి సెల్ జిల్లా నాయకులు లకవత్ సవేందర్, మండల మహిళా ఉపాధ్యక్షురాలు రజిత, ఎస్సీ సెల్ మండల మంత్రి రాజ్యసమ్మయ్య, అధ్యక్షుడు మాజీ ఉపసర్పంచ్ కోడూరి మమత, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు మండల రాహుల్,మాజీ సర్పంచులు బానోతు రాజు నాయక్,మాజీ సర్పంచ్ లోకే సుధాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి నర్సింగరావు, బండ విష్ణువర్ధన్ రెడ్డి, సబ్బిడి రమణారెడ్డి, జోడు సదయ్యా, జోడు రాజేష్ జంగపోశయ్యా, అడువాలమహేష్, ఆడవాల శ్రీనివాస్, బియ్యని రాజమోళి, ఉజ్జా నాయకు అజ్మీర రాజు నాయక్, అజ్మీర లక్ష్మణ్ నాయక్, గడ్డం వేణు, జంగా పోచయ్యా,మందపల్లి అంజి, బబ్బిలిఅనిల్, దొంతుల సతీష్ తదితరులు పాల్గొన్నారు

## కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక సంస్కర్త జ్యోతిబాపూలే...

### ప్రిన్సిపల్ జన్ను విజయ్ కుమార్

### డిగ్రీ కళాశాలలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

*మహదేవపూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహదేవపూర్ లో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వంగపల్లి పరశురాములు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ముందస్తుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను కూడా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయ్ కుమార్ మాట్లాడుతూ.. సమాజంలో పేరుకుపోయిన అంటరానితనం, కుల వివక్ష, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తి, స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ మీరు ఒక స్త్రీకి విద్యను అందిస్తే ఆమె కుటుంబానికి విద్యను అందిస్తుందని పేర్కొన్న మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు. అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత అనగారిన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు ముందస్తుగా జరుపుకోవడం మహనీయుల ఆశయాలను కొనసాగించడం గర్వకారణమని తెలిపారు. కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

### భూపాలపల్లి కళాశాల ప్రిన్సిపాల్ రమణారావు

*మహదేవపూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండలం కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ మరియు వీడుకోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఐడి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో ప్రతిభ కనపర్చాలని, మంచి అభివృద్ధి సాధించినప్పుడే శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కళాశాల నుంచి వెళ్లిపోయే ఫైనలియర్ విద్యార్థులు దేశంలోని టాప్ యూనివర్సిటీలో సీటు సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఇంచార్జ్ డాక్టర్ రాజును ఇంత మంచి ప్రోగ్రామ్ చేసినందుకు అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయ్ కుమార్ మాట్లాడుతూ... కళాశాలలో డిగ్రీ విద్య పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నతమైన స్థానంలో స్థిరపడి ఈ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదోడి ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### సన్నబియ్యం పంపిణిలో పాల్గొన్న లేతకరి రాజబాబు

*కాళేశ్వరం ఏప్రిల్ 11 ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం సన్నబియ్యం కార్యక్రమాన్ని ఐటీ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు, శ్రీను బాబు గార్ల ఆదేశాల మేరకు శుక్రవారం కాళేశ్వరంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన కొన్ని నెలల్లోనే హామీలను అమలు చేసి చూపెడుతుందని అన్నారు ప్రతి పేదవాడి ఆకలి తీర్చడానికి గొప్ప సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ అధ్యక్షులు షేక్ షేకిల్,యూత్ కాంగ్రెస్ నాయకులు నిట్టూరి నగేష్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు షేక్ తజోద్దీన్ బాబా, యూత్ నాయకులు మాచెర్ల అరుణ్, అమృతపు సారయ్యా, లేతకరి రవి, సీనియర్ నాయకులు కొండ్ర రాజబాబు, తదితరులు పాల్గొన్నారు

## మల్లారం ఇసుక క్వారీలో అక్రమ వసూళ్ల దందా

### ఇష్ట రీతిగా వ్యవహరిస్తున్న క్వారీ నిర్వాహకులు

### ఒక్కో లారీకి 1600 నుండి 2000 వసూలు

*మల్హార్ రావు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని రావులపల్లి లో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇసుక క్వారీలో అంతా మా ఇష్టం అనే నినాదం గట్టిగా వినిపిస్తుంది. ఇసుక క్వారీ నుండి మొదలుకొని ఇప్పల వరకు రోడ్డుకు ఇరువైపులా ఇసుక లారీలను రైలు డబ్బాల మాదిరిగా పార్కింగ్ చేసి రోడ్డు మాదే అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. దీంతో అటు తాడిచర్ల నుంచి భూపాలపల్లికి బొగ్గు రవాణా చేసే లారీలు ఇటు ఇసుక లారీలతో నిత్యం మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం వచ్చి వెళ్లే సాధారణ ప్రయాణికులు ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే బెంబేలెత్తి పరిస్థితి కనిపిస్తుంది.ఇదిలా ఉండగా క్వారీ నిర్వాహకులు ఒక్కో లారీకి 1600నుండి2000 వరకు వసూలు చేస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో ఎందుకు వసూలు చేస్తున్నారు అనే విషయం అక్కడ వసూలు చేసే సిబ్బందికి ఏమాత్రం తెలియకపోవడం గమనార్హం.ఇంత పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మల్లారం, రావులపల్లి గ్రామాలలోని రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం మానేరులో ఫిల్టర్లు వేసుకొని పైపులైన్ల ద్వారా పంట పొలాలకు నీరందిస్తూ ఉంటారు. అయితే సదరు క్వారీ నిర్వాహకులు రైతులు వేసుకున్న ఫిల్టర్ల చుట్టూ ఇసుక తోడైయడంతో ఫిల్టర్లు ఎత్తిపోయి పంట పొలాలకు నీరు అందక పంటలు ఎండుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పలుమార్లు రైతులు క్వారీ నిర్వాహకులకు, అధికారులకు నీటి సమస్యపై వివరించిన ఎలాంటి స్పందన రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్వారీలో జరుగుతున్న అక్రమ వసూళ్లపై మరియు రోడ్డుపై లారీల పార్కింగ్ పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 11*

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు మహనీయుని ఆశాయలను కొనసాగిస్తాం ఈ రాయపర్తి మండలం,కోలన్ పల్లి గ్రామంలో సంఘసంస్కర్త మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే గారి వ జయంతి వేడుకల్లో భాగంగా మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, సేవలను స్మరించుకొని ఘనంగా జన్మదిన వేడుకలనూ నిర్వహించిన కార్యక్రమం.. రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరు మహనీయుడికి నివాళులర్పించి,దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాటాడుతూ,మహనీయుని ఆశాయలను కొనసాగిస్తాం అని,పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని అన్నారు,ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నానని చెప్పారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఉద్ఘాటించారు, సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు,పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పాలిటెక్నిక్ కళాశాల భవనానికి శంకుస్థాపన చేసిన కడియం కావ్య

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం ఏప్రిల్ 11:*

హనుమకొండలోని పాలిటెక్నిక్ కళాశాలలో 28 కోట్లతో నూతనంగా నిర్మించనున్న భవనానికి శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు గార్లతో కలసి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య భూమి పూజ, శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవితకు పాలిటెక్నిక్ బాటలు వేస్తున్నదని అన్నారు. విద్యకు రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలోని నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 11 వేల కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలోని 55 నియోజకవర్గాలలో మొదటి సారిగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తుందని ఎంపీ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో వరంగల్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఎంపీ తెలిపారు. ఎంతో గొప్ప చరిత్ర కలిగిన వరంగల్ లో ఇప్పటికే మమునూరు విమానాశ్రయం తో పాటు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, నగర అభివృద్ధికి ప్రజా ప్రతినిధుల సమిష్టిగా కృషి చేస్తున్నామని తెలియజేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎంఎల్సి శ్రీపాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.





## రేషన్ కార్డులు ఇంకెప్పుడు..?

### ఎక్కడికక్కడే ప్రజా పాలన దరఖాస్తులు..

### కొత్త కార్డుల కోసం ఎదురు చూపులు

*( పరకాల ప్రభాత వార్త)*

కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుదారులకు ఎదురు చూపులు తప్పడం లేదు. ఆర్జీలు పెట్టుకుని నెలలు గడుస్తున్నా.. కార్డుల జారీలో మాత్రం సాగదీత కొనసాగుతోంది. రేషన్ కార్డుల్లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందలేకపోతున్నామని దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు.ప్రజా పాలన దరఖాస్తులను ఇంకా పెండింగ్ లోనే ఉంచినట్టు సమాచారం. రేషన్ కార్డుల జారీ ఆలస్యమవుతుండటంతో డిజిటల్ కార్డులు ఇస్తారా..? సాధారణ కార్డులే జారీ చేస్తారా..? అని దరఖాస్తుదారులు ఎదురు చూస్తున్నారు.అర్హుల ఎంపిక పూర్తి.. జారీ కాని కార్డులు.. మార్చి 1వ తేదీ నుంచే కొత్త కార్డులు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం అమల్లోకి రాలేదు. దరఖాస్తుల పరిశీలన, అర్హుల ఎంపిక పూర్తయినా.. కార్డులు ఎందుకు జారీ చేయలేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అర్హులను గుర్తించి మార్చి 1న కొత్త కార్డులు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. కోడ్ లేని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలనిఉన్నతాధికారులు సైతం ఆదేశించినా అమల్లోకి రాలేదు.ప్రజాపాలనలో దరఖాస్తులుకొత్త రేషన్ కార్డుల కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు అందాయి. ఇక ప్రజావాణి, మీసేవా వెబ్ సైట్, కులగణన (సామాజిక, ఆర్థిసర్వే)లోనూ మరిన్ని ఆర్జీలు వచ్చాయి. పౌరసరఫరాలశాఖ ప్రస్తుతం పరిశీలిస్తున్నవి కులగణన దరఖాస్తులు మాత్రమే అని సమాచారం. ప్రజాపాలన కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన ఇంకా మొదలు కానట్టు తెలుస్తోంది. దరఖాస్తు చేసుకుని ఏడాది దాటిపోతున్నా.. దరఖాస్తుల పరిశీలనలో కదలిక లేకపోవడంతో దరఖాస్తుదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.రేషన్ కార్డుల్లేక పరేషాన్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు రేషన్ కార్డులనే అర్హతగా తీసుకుంటున్నారు. ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల వరకు ఉచితంగా గృహ విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను పొందాలంటే రేషన్ కార్డు తప్పనిసరి. రేషన్ కార్డుల్లో పేర్లున్నా.. కొన్ని కుటుంబాల్లో పెండ్లయిన తర్వాత విడిగా ఉంటున్న కుమారులు, కోడళ్లకు ఈ పథకాల ప్రయోజనం అందడం లేదు.సాధారణ కార్డులా..? డిజిటల్ కార్డులా..?సాధారణ కార్డులిస్తారా..? లేక డిజిటల్ రేషన్ కార్డులు జారీ చేస్తారా...? అని దరఖాస్తుదారులు కాస్త అయోమయంలో ఉన్నారు. కాగా ఏటీఎం కార్డు తరహాలో ప్రత్యేకంగా చిప్ ఉండేలా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గతేడాది భావించింది. వివిధ రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం సైతం చేశారు. అయినా ఏ నిర్ణయమూ తీసుకోలేదు. దీంతో కొత్త రేషన్ కార్డుల్ని సాధారణ పద్ధతిలోనే ఇవ్వాలని సర్కార్ ఆదేశించినా.. అడుగులు ముందుకు పడటం లేదు.

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుడు పూలే

### మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

*ఏప్రిల్ 11, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుడు పూలే అని మాజీ చీఫ్ హనుమకొండ జిల్లా ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూమహిళా విద్య కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప అభ్యుదయవాది పూలే అని అన్నారు. అలాగే 60 ఏండ్ల తెలంగాణ కలను నిజం చేసిన మహనీయుడు కేసీఆర్ అని అన్నారు. ఒక్కడిగా పోరు ప్రారంభించి... తెలంగాణ ను సాధించిన ధీరుడు కేసీఆర్, త్యాగాల పునాదిపై పార్టీ నడిపారు కేసీఆర్,14 ఏండ్ల పాటు తెలంగాణ అంతా తిరిగి, తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసిన నాయకుడు కేసీఆర్, తెలంగాణ వచ్చుడో.. కెసిఆర్ సచ్చుడో నినాదం తో కొట్లాడి, సకల జనులను ఏకం చేసి, ఉద్యమించి తెలంగాణ ను సాధించిన నేత కేసీఆర్, తెలంగాణ సాధించిన అనంతరం 10 ఏండ్ల పాటు తెలంగాణను దేశంలోనే నెంబర్ 1 గా నిలిపారు.అంబేద్కర్ ఆలోచన విధానం, గాంధీ చూపిన శాంతి మార్గంలో, పూలే ఆలోచన విధానం స్ఫూర్తి తో విద్యా, వైద్య ను ప్రజలకు అందించారు. దేశంలో తెలంగాణను రోల్ మోడల్ మార్చిన ఘనత కెసిఆర్ కె చెల్లుతుంది అన్నారు.




## రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు

*పరకాల ఏప్రిల్ 11( ప్రభాత వార్త)*

రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని ఏప్రిల్ 14 వరకు పొడగించినందున, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు ఒక ప్రకటనలో అన్నారు. నిరుద్యోగ




ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ ,ఓ బి సి, ఈ బీసీ యువతకు అమలు పరుచబడు రాజీవ్ యువ వికాస్ పథకానికి మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకుగాను ఏప్రిల్ 14 లోగా మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. మూడు రోజులు వరుస సెలవుల నేపద్యంలో కార్యాలయంలో ప్రత్యేకించి రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని, హెల్ప్ డిస్క్ ను ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాజీవ్ యువవికాసం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. యువత వారి కాళ్లపై వారు నిలబడి స్వయం ఉపాధి పొందెందుకు ఇది చక్కటి అవకాశం అని తెలిపారు.

## పెగడపల్లిలో అనీమియా పరీక్షలు

*హసన్ పర్తి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త.*

గ్రేటర్ వరంగల్ పరిధిలోని పెగడపల్లిలో ౨ నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు శుక్రవారం అనిమియా పరీక్షలను నిర్వహించారు. పోషణ్ పక్వాడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పిల్లల సంక్షేమ అధికారి జయంతి అధ్యక్షతన జరపడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో అన్ని రకాల పోషక విలువలు అందేటట్లుగా చూడాలని అంగన్ వాడి సిబ్బందికి సూచించారు. పిల్లల మానసిక, శారీరక పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.





# మూడు నెలల పాటు వ్యాధి నిరోధక టీకాలు

**డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాలరావు**

*ములుగు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :*

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి జిల్లాలో ని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో మరియు సూపర్వైజర్లతో ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమము గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి జూమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. జూమ్ మీటింగ్లో వైద్యాధికారులను మరియు సూపర్వైజర్స్ ను ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ, వ్యాధినిరోధక టీకాల ప్రత్యేక కార్యక్రమం , ఏప్రిల్, మే, మరియు జూన్ మాసాలలో వారం రోజులపాటు నిర్వహించబడుతుందని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలు వేసుకోలేని పిల్లలకు, షెడ్యూల్



ను ప్రకారము పూర్తిగాని పిల్లలకు మరియు షెడ్యూల్ ప్రకారము డ్యూ ఉన్న పిల్లలకు వారితోపాటు ఇతర ప్రాంతాల నుండి పనుల నిమిత్తము వలన వచ్చిన కుటుంబాలలోని గర్భిణీ స్త్రీలను మరియు ఐదు సంవత్సరాల లోపు పిల్లలను ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా గుర్తించి వ్యాధి నిరోధక టీకాలను ఇవ్వాలని వైద్యాధికారులకు మరియు సూపర్వైజర్లను కోరారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ, కార్యక్రమమునకు ముందు ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వేన నిర్వహించి ,గర్భిణీ స్త్రీలను మరియు 05 సంవత్సరంల పిల్లలను గుర్తించి, వ్యాధి నిరోధక టీకాల డ్యూ ఉన్న వారి వివరాలను నమోదు చేసుకోనీ, డ్యూ లిస్టును తయారు చేసుకొని, ఉప కేంద్రాల వారిగా గ్రామాలలో వ్యాక్సిన్ వేసే పిల్లల ఆధారంగా మైక్రో ఆక్షన్ ప్లాన్ ను తయారు చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ పవన్ కుమార్ డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పూర్ణ సంపత్ రావు , డి. డి. యం. ప్రవీణ్ పాల్గొన్నారు.

## ములుగు వార్త

## ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా గుంటోజు పావని

*ములుగు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా కేంద్రంలో మండల మహిళా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని గారు విచ్చేయగా నూతనంగా మండల అధ్యక్షురాలిగా ఎన్నికైన శుభసందర్భముగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల మహిళా కాంగ్రెస్ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## రాయినిగూడెం పీహెచ్సీ ని తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ

*ములుగు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :*



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జాకారం మరియు ములుగు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనఖీ చేశారు. రోజువారి రోగుల వివరాలను అడిగి తెలుసుకుని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు , గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చు తల్లులకు, వృద్ధులకు ఎండాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి వివరించారు. అటు తరువాత మందుల నిల్వల రిజిస్టర్లను పరిశీలించి అందుబాటులో లేని మందులను ముందస్తుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి రిక్వైర్మెంట్ పంపించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ మరియు జింక్ కార్నర్ ఏర్పాటు చేయాలని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీని ,మందుల నిల్వల రోజువారి రిపోర్టును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ జితేందర్ ,నవ్య, సూపర్వైజర్ దేవమ్మ, ఆరోగ్య కార్యకర్తలు తిరుమల ,నరసమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాంచారమ్మ జాతరకు సహకరించండి

**అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన**

**ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు**

*ములుగు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*



ప్రతి ఏడాది వైభవంగా నిర్వహించే ఎరుకల నాంచారమ్మ జాతరకు వచ్చే భక్తుల కోసం ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకుని సహకరించాలని శుక్రవారం ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు ను కలవగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా లోకిని రాజు మాట్లాడారు. కాకతీయుల పాలన కాలంలో రామప్ప దేవాలయం తో పాటు నిర్మించబడిన పంచకూటాలయాన్ని ఎరుకల నాంచారమ్మ దేవాలయంగా పిలుచుకుంటారని అన్నారు. 2017 సంవత్సరం నుంచి ఐదు రాష్ట్రాల ఎరుకలకులస్తులను ఏకం చేసి ఇక్కడ జాతర నిర్వహిస్తున్నామని, గతంలో చుట్టుపక్కల వారు మాత్రమే దర్శించుకునే ఆలయాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో భక్తులు ఎక్కువ సంఖ్యలో సందర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈసారి జాతరకు వచ్చే భక్తులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయాన్ని పునర్నిర్మాణం పేరుతో విప్పి కుప్ప పెట్టారని ప్రభుత్వం స్పందించి ఎరుకల నాంచారమ్మ ఆలయానికి పూర్వ వైభవం తీసుకువచ్చేలా పునర్ నిర్మించాలని కోరారు. ఆయన వెంములుగు జిల్లా ఉత్సవ కమిటీ డైరెక్టర్లు కేతిరి బిక్షపతి , పల్లకొండ భాస్కర్ ,మేడ బంగారయ్య ,పాలకుర్తి సురేష్, దేవర్ల పరమేష్, కేతిరి అశోక్, పాలకుర్తి ప్రమీల, కూరాకుల సరోజన,భూపాలపల్లి జిల్లా ఉత్సవ కమిటీ డైరెక్టర్లు కేతిరి సుభాష్ ,అంగిడి ప్రశాంత్, దేవరకొండ లక్ష్మణ్, సుల్తాన్ సుధాకర్, దుగ్యాల రామ్, సుల్తాన్ రవి, హనుమకొండ జిల్లా ఉత్సవ కమిటీ డైరెక్టర్లు మానుపాటి రమేష్ , సురేందర్, గణేష్ వరంగల్ జిల్లా ఉత్సవ కమిటీ డైరెక్టర్లు ఒని సదానందం ,దుగ్యాల రామ్ తదితరులు ఉన్నారు.

## బార్ అసోసియేషన్ ను సన్మానించిన బాదం

*ములుగు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :*




ములుగు జిల్లా న్యాయస్థానం లో జరిగిన బార్ అసోసియేషన్ ఎలక్షన్ లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు అడ్వకేట్ వేణుగోపాల చారి మరియు వారి కార్యవర్గానికి ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బజారు శ్యాంప్రసాద్ మరియు ఉపాధ్యక్షులు మేకల మహేందర్, కార్యదర్శి, బిక్షపతి, కోశాధికారి బానోతు స్వామిదాస్, జాయింట్ సెక్రెటరీ రాజేందర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ రాచర్ల రాజకుమార్, ఈసీ మెంబర్లు మేకల అశోక్, సూర్యం పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కతోనే ములుగు అభివృద్ధి పిఎసిఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి

*ములుగు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :*



పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తోనే ములుగు ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ములుగు పిఎసిఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన శుక్రవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పాలన చాలా బాగా ఉందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. ప్రతిపక్ష టిఆర్ఎస్, బిజెపి పార్టీలు అర్థంపర్థం లేని విమర్శలు చేస్తూ అభివృద్ధిని జీర్ణించుకోవడంలేదని ఆయన పేర్కొన్నారు. ములుగు జిల్లాలో మంత్రి సీతక్క ప్రజలకు సాగునీరు, త్రాగునీరు, రోడ్ల నిర్మాణం చేయడంలో కోట్లాది రూపాయలు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతుందని ఆయన స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ములుగు జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లుతుందని బొక్క సత్తి రెడ్డి వివరించారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు**

*ములుగు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :*




జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా కమిటీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల అర్పించి సమసమాజ స్థాపన కోసం వారు చేసిన కృషిని, త్యాగనిరతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రాము, ఉపాధ్యక్షులు బుద్ధి మల్లయ్య, ములుగు పట్టణ అధ్యక్షులు ఉప్పుల

## అబ్బపూర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్**

*ములుగు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :*

అబ్బాపూర్ గ్రామంలో మహిళా సంఘాల చే ఏర్పాటు చేయబడ్డ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ మరియు కోశాధికారి ఎలగందుల మోహన్ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి, ములుగు డిపిఎం గోవింద్ చౌహాన్, జవహర్ ఐకెపి సెంటర్ నిర్వాహకులు సరిత, స్రవంతి, అక్షయ, పద్మ మరియు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యమును మాత్రమే రైస్ మిల్లులకు పంపాలని సెంటర్ నిర్వాహకులకు సూచనలు చేయడం జరిగింది.



# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే198వ జయంతి వేడుకలు

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు.

ఏటూరునాగారం రూరల్,ఏప్రిల్ 11,(ప్రభాత వార్త) : మంత్రి దనసరి అనసూర్య సీతక్క, ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు, ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇర్పవద్ద వెంకన్న, ఎండి అయూబ్, గుడ్ల దేవేందర్ లు మాట్లాడుతూ, భారత సామాజిక విప్లవకారుడు కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధిరాశాలి, సంఘసంస్కర్తగా, రచయితగా అనగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం, స్త్రీ విద్యావ్యాప్తి కోసం 58



పాఠశాలలు స్థాపించి అందరూ చదవాలి, అందరూ ఎదగాలి, అందరూ మంచిగా బతకాలని ఈ దేశ దళిత బహుజనులకు చదువు చెప్పి అక్షరాలు నేర్పించి "మహాత్మా" అనే బిరుదు పొందిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. కష్టాలకు అవమానాలకు భయపడకుండా 1873 "సత్యశోధక సమాజాన్ని" స్థాపించి బడుగు బలహీన వర్గాల మహిళా అభ్యున్నతి కోసం తన జీవితాంతం పాటుపడ్డారు. ఈ దేశానికి అక్షర జ్ఞానాన్ని అందించి సమత మమతల్ని పంచిన మహాత్ముడు మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. ఆయన 198 వ జయంతి సందర్భంగా యావత్ సమాజానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల ప్రెసిడెంట్ జయరామ్ రెడ్డి, కన్నాయిగూడెం మండల ప్రెసిడెంట్ అప్సర్ పాషా, వెంకటాపురం మండల ప్రెసిడెంట్ హుస్సేన్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, మాజీ జడ్పీటీసీ నామ కరం చంద గాంధీ, ఆర్టిఏ రాష్ట్ర డైరెక్టర్ వసంత శ్రీనివాస్, మండల ఇంచార్జ్ పూజారి సురేందర్, జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్, ఎండి ఖలీల్ ఖాన్, ముక్కెర లాలయ్య, వావిలాల ఎల్లయ్య, గంపల శివ, కట్కూరి రాధిక, గికురు భాగ్య, గద్దల నవీన్, మురుకుంట్ల నరేందర్, నాలుగు మండలాల సీనియర్ నాయకులు, నాలుగు మండలాల యువజన నాయకులు,నాలుగు మండల గ్రామ అధ్యక్షులు,మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం

## రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్.

## 30 పడకల ఆస్పత్రిని 50 పడకల ఆస్పత్రి గా అప్ గ్రేడ్ చేయడంతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు.

ఏటూరునాగారం రూరల్,ఏప్రిల్ 11, (ప్రభాత వార్త) : రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క కృషితో ఏటూరునాగారం మండలం అభివృద్ధి పథకంలో దూసుకుపోతోందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఏటూరునాగారంలోని 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రి ని 50 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూ 22 కోట్ల నిధులు మంజూరు చేయడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్త చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సామాజిక ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క,



వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ చిత్రపటాలకు జిల్లా, మండల, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. మండల పార్టీ అధ్యకుడు చిటమట రము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వసంత శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సీతక్క నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యంగా ఏటూరునాగారం మండలానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. 50 పడకల ఆస్పత్రి అప్ గ్రేడ్ వల్ల ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట, తాడ్వాయి, వాజేడు, వెంకటాపురం మండలాల ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రయాణ సమయం కూడా అదా అవుతుందని, రోగులను నిరంతరం పర్యవేక్షి ంచడానికి వైద్యుల సంఖ్య కూడా పెరుగుతుందని శ్రీనివాస్ ఆశాబావం వ్యక్తం చేశారు. ఏటూరునాగారం మండల ప్రజల పక్షాన మంత్రి సీతక్కకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు ఇరపద్ద వెంకన్న, పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మంగపేట మండల అధ్యక్షుడు జయరామ్ రెడ్డి కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు ఎమ్. అప్సర్ పాషా, వెంకటాపురం మండల అధ్యకుడు హుస్సేన్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, కన్నాయిగూడెం మాజీ జడ్పీటీసీ నామ కరం చంద గాంధీ మండల ఇంచార్జీ పూజారి సురేందర్, నాయకులు ఎమ్. ఖలీల్ ఖాన్, ముక్కెర లాలయ్య, వావిలాల చిన్నఎల్లయ్యతో పాటు నాలుగు మండాల సీనియర్ నాయకులు, య వజన నాయకులు, గ్రామ అధ్యక్షులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అఖిలభారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం

## గోవిందరావుపేటలో రైతు సంఘం జెండా ఆవిష్కరణ....

గోవిందరావుపేట ప్రభాతవార్త. మండల కేంద్రంలో అఖిలభారత రైతు సంఘం ఆవిర్భావ దినోత్స వాన్ని గోవిందరావుపేటలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది . ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షుడు గుండు రామస్వామి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం రామస్వామి మాట్లాడుతూ అ ఖిలభారత రైతు సంఘం 1936 ఏప్రిల్ 11న ప్రారంభించడం జరిగిందని తెలిపారు .నాటి నుండి నేటి వరకు అఖిలభారత కిసాన్ సభ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు జరిగాయని ఆయన అన్నారు. తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ సాయుధ రైతాంగ



పోరాటం మహారాష్ట్రలో వర్లి ఆదివాసీల తిరుగుబాటు బెంగాల్లో తేబాగ పోరాటం కేరళలో ఉన్నప్ర వాయిలార్ పోరాటం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పటికి నేటి పాలకులు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతాంగాన్ని దగా చేస్తున్నారని రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి కార్పొరేట్లకు కట్టబెడు తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రైతుల ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నిమ్మల బిక్షం, గుండు లెనిన్, కావ కోటేశ్వరరావు, సోమ మల్లారెడ్డి, సామా మహేష్, పొరబోయిన రాజయ్య, వేముల విజయ , తదితరులు పాల్గొన్నారు.




## అధ్వాన్నంగామారిన జి సి సి డిపోలు,,,!!

### బియ్యం అమ్మితే ఆతర్వాత ఖాళేనా?

### డిపోలను గుల్లచేస్తున్న ఉచిత పథకాలు ,

### ఇబ్బందులు పడుతున్న సేల్స్ మేన్లు శిథిలావస్థకు వచ్చిన భవనాలు.

తాడ్వాయి(ప్రభాతవార్త ఏప్రీల్ 11)



గ్రామాలలో పనిచేస్తున్న జి సి సి డిపోలు, భవనాలు అధ్వాన్నంగా మారాయి. భవనాలు శిథిలావస్థకు చేరాయి. ఇగనో ఇప్పుడో కూలేవిధంగా ఉన్నాయి. మండలంలోని కాటాపురం, మేడారం, కొడిశల, ఊరట్టం ఈడిపోల భవనాలు పైకప్పులు పాడైపోయాయి. వర్షాలు కురిస్తె నీరంతా గదుల్లోనే ఉంటుంది. ప్రజలకు పంపిణి చేసె బియ్యం తడుస్తున్నాయి, భవనాలను పట్టించుకునే నాథుడే కరువయ్యడనే ఆరోపనలు వస్తున్నాయి. ఉచితపథకాల వలన డిపోలు బియ్యం అమ్మకాల తర్వాత మళ్లీ డిపోలు తెరవకుండా పోయింది. నిత్యవసర వస్తువులు అమ్మక పోవడంతో ప్రజలు కూడడిపోలకు రావడం మానివేసి గ్రామాలలోని ప్రవేటు దుకాణాలలో సరుకులు కొనుగోలు చేస్తున్నారు. కేంద్ర,,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేసిడిపోలలో సరుకులు అమ్మేవిధంగా చర్యలుచేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా భవనాలు కూలిపోయే విధంగా ఉన్నడిపోల స్తానంలో కొత్తభవనాలు నిర్మిస్తె సెల్స్ మేన్లకు ఇబ్బందులు లేకుండా ఉంటుంది పై అధికారులు, ఐటిడిఏ ఏ పీ ఓ గాని దృష్టిపెట్టాలని కోరుతున్నారు.

## పశువువైద్యంపై పట్టింపులేని అధికారులు,,,?

### పశులకు ప్రబలుతున్న వ్యాదులు డాక్టర్లు ను నియమించని ప్రభుత్వాలు

### గోపాలమిత్ర, సాయ వైద్యుడి తొ నెట్టకొస్తున్నవైనం.

తాడ్వాయి(ప్రభాతవార్త ఏప్రిల్ 11

మండలం లొ పశువు వైద్యంపై అధికారులకు పట్టింపు లేదనె ఆరోపనలు వస్తున్నాయి. మండలంలో కాటాపురం ఏరియ పెద్దిదిగా ఉంటుంది. పశువు సంపదకుడా బాగానే ఉంటాయి. ప్రతీ ఇంటికి ఆయిదు నుంచి పదిహేను పాడిగేదెలు, ఆవులు, దుక్కిటెద్దులు పది, దూడలు ముప్పై దాక ఉంటాయి. చుట్టుపక్కల గిరిజన గ్రామాలలో ఇంటికొక దొడ్డెడు పశువులు 100 దాక ఉంటాయి, ఎనిమిది జి పిల్లో ఎనిమిది వందల పశువులు ఉంటున్నాయి, ప్రస్తుతం పశువులకు వ్యాదులు వస్తున్నాయని యజమానులు అంటున్నారు. కాటాపురంలో ఆసుపత్రిలేదు, డాక్టర్లను పదేండ్లకాలంగా నియమించలేదు. తాత్కాలికంగా గోపాలమిత్ర, సాయవైద్యుడు రాజు మాత్రమే తాత్కాలికంగ వైద్యం చేస్తె ఉపశమనం కలుగుతుంది వ్యాదిప్రబలిన పశువు బ్రతికి భయట పడుతున్నాయి. జిల్లా ఉన్నతాదికారుల దృష్టికి పలుదపాలుగా తీసుకెల్లినా నిర్లక్షంగా ఉన్నారనె ఆరోపనలు వస్తున్నాయి.



# సమానత్వ సాధనకు కృషి చేసిన జ్యోతిరావు పూలే

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు**



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

సామాజిక, సమానత్వ సాధన కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూపూలే చేసిన పోరాటాలు, పాఠశాలల స్థాపన ద్వారా విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. పూలే దూరదృష్టి, సామాజిక సేవా దృక్పథం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఏదైనా మార్పు మనలో వచ్చాకే సమాజంలో మార్పు వస్తుందని విస్వసించిన వ్యక్తి జ్యోతీరావు ఫూలే అని అందుకే ఆయన అందరికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. మహిళలకు విద్య ఎంతో అవసరమని భావించి తన భార్యను విద్యావంతురాలిని చేసి ఆమె ద్వారా మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. ఆ రోజుల్లోనే సామాజిక న్యాయం అనే కొత్త ఆలోచన విధానాన్ని తీసుకువవచ్చి మార్పుకోసం కృషి చేశారని అన్నారు. ఈనాటికి ఆయన ఆశయాలను స్ఫూర్తితో ముందుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ఆయన జీవితాన్ని, సేవలను స్మరించుకున్నారు. మహాత్మ ఫూలె ఆలోచనలను అనుసరిస్తూ సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. బిసి సంక్షేమ అధికారి శైలజ, డీఈఓ రాజేందర్, పరిశ్రమల శాఖ జిఎం.సిద్దార్థ, డిఆర్డీఓ నరేష్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి ఇతర శాఖల జిల్లా అధికారులుతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ ప్రకారం పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో పోషణ పక్వాడ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో మహిళా, శిశు, వయోవృద్ధులు మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు చేపట్టనున్న కార్యక్రమాలు పోషణ పక్వాడ కార్యక్రమాల షెడ్యూల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. ముఖ్యంగా అంగన్వాడీ సిబ్బంది గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సంరక్షణ చర్యలను చేపట్టాలన్నారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్న చిన్నారుల పెరుగుదలను నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. నిర్దేశిత మాడ్యూల్ ప్రకారం పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించి గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాలను తగ్గించడానికి కృషి చేయాలని తెలిపారు. పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించేందుకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేయాలని తెలిపారు. గర్భ నిర్ధారణ జరిగిన నాటి నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు. తీవ్ర, అతితీవ్ర పోషణ లోపం ఉన్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు తగు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరాన్ని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డిపిఓ నారాయణ రావు, డిఆర్డీఓ నరేష్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, బిసి, ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునీత, డీఈఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలను టీమ్ వర్క్‌తో విజయవంతంగా నిర్వహించాలి

**-దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్**

**-పనుల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ**



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

సరస్వతి పుష్కరాలను సమన్వయంతో, అన్ని విభాగాల అధికారులు టీమ్ వర్క్‌తో విజయవంతంగా నిర్వహించాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అన్నారు. శుక్రవారం దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, పర్యాటక శాఖ ఎండి ప్రకాష్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే మరియు ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో పుష్కరాల సందర్భంగా జరుగుతున్న పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వివరించారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, సరస్వతి పుష్కరాల ప్రాధాన్యతను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. భక్తులకు సమాచారం అందించేందుకు ప్రత్యేక యాప్ రూపకల్పన జరుగుతోందని తెలిపారు. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. పుష్కరాల 12 రోజుల కార్యక్రమాల షెడ్యూల్‌ను ముందుగా రూపొందించి, ప్రతి రోజు జరిగే కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. టెంట్ సిటీ ఏర్పాటుకు సంబంధించి పర్యాటక శాఖ ఎండి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి రోజు జరిగే హారతి, సంగీత కార్యక్రమాలకు ప్రత్యేక ఇంచార్జ్‌లు నియమించాలని సూచించారు. ట్రాఫిక్ సునాయాసంగా కొనసాగేందుకు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, వివిధ శాఖల స్టాళ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆధ్యాత్మిక పుస్తకాల ప్రదర్శన ఏర్పాటు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిపిఓ నారాయణ రావు, ఇరిగేషన్ ఈ ఈ తిరుపతి రావు, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, విద్యుత్తు శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, దేవస్థానం ఈఓ మహేష్, మత్స్యశాఖ అధికారి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆశాలను నిబంధనలకు విరుద్ధంగా నియామకం చేసిన డీపీహెచ్ఎన్‌వోపై చర్యలు తీసుకోవాలి

**-బిఆర్‌టియు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి**

నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



వరంగల్ డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో ఇంచార్జి డీపీహెచ్ఎన్‌వోగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో అవినీతికి పాల్పడి నిబంధనలకు విరుద్ధంగా ఆశాల నియమకాలు చేపట్టిన డిపిహెచ్ఎన్‌వోపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్యశారదకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఆశాల రిక్రూట్ చేసుకోవాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ గ్రామానికి ఆశా కార్యకర్త అవసరం ఉంటే స్థానికంగా నివాసం ఉంటూ ఆ ఊరి కోడలు అయ్యుండి గ్రామ సభ తీర్మానం లేదా కమీషనర్ నుండి నోటిఫికేషన్ విడుదల చేసి జిల్లా కలెక్టర్ ద్వారా నియమకాలు చేపట్టి తప్ప ఎవరికి తెలియకుండా దొంగ చాటుగా అవినీతికి పాల్పడి నోడల్ ఆఫీసర్ ద్వారా సమాచారాన్ని సేకరించి నాన్ లోకల్ వ్యక్తులను తీసుకోవడం సరికాదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇలా నిబంధనల విరుద్ధంగా 20మంది ఆశాలను నియమకాలు చేసిందని ఒక్కొక్కరి దగ్గర నుండి లక్ష రూపాయల వరకు డబ్బులు వసూలు చేశారని ప్రత్యేక జిల్లా అధికారిని కేటాయించి లోతుగా విచారణ చేస్తే ఇంకా అనేక విషయాలు బయట పడుతాయని తెలిపారు.

# పైల వాసుదేవరావు ఆశయ సాధనకై పోరాడుదాం

నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



శ్రీకాకుళ గిరిజన సాయుధరైతాంగ పోరాటయోధుడు ప్రతిఘటన ఉద్యమ దళపతి పీడిత ప్రజల ఆశాజ్యోతి అయినటువంటి పైలవాసుదేవరావు మరణం భారత విప్లవోద్యమానికి తీరని లోటని సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ డివిజన్ కార్యదర్శి వేరకంటి రాజేందర్ అన్నారు. శుక్రవారం ఆయన 11వ వర్ధంతి సందర్భంగా నివాళ్లర్పించి మాట్లాడుతూ వాసుదేవరావు జీవితం ఆదర్శనీయమని ఆచరణీయమని ఆయన ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి అడవిలో నివసిస్తున్నటువంటి ఆదివాసీ పేద ప్రజల కోసం ఈ దేశ మూలవాసులైనటువంటి ఆదివాసుల ఆభివృద్ధి కోసం ఆయుధాన్ని చేతబట్టి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఒక నూతన సమాజ నిర్మాణం కోసం పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు గట్టి కృష్ణ, ఐఎఫ్టియు జిల్లా నాయకులు గొర్రె ప్రదీప్, పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క, రాజు, ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు మల్లయ్య, పివైఎల్ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, నాయకులు, రాజు, అశోక్, ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు భద్రాద్రి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# పక్షిని కాపాడిన సమాజ సేవకుడు బెజ్జంకి

నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన పర్యావరణ ప్రేమికుడు, సమాజ సేవకుడు బెజ్జంకి ప్రభాకర్ శుక్రవారం వేసవితాపంతో దాహానికి తట్టుకోక క్రింద పడిపోగా ప్రభాకర్ ఆ పక్షిని చేరదేసి మంచినీరు త్రాగించి కాపాడినారు. ఈ సందర్భంగా బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ వేసవి తాపానికి పక్షులు మంచినీరు దొరకక దాహానికి విల విల ఆడుతుంటాయని వాటి దాహార్తి తీర్చడానికి సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు ఆవరణంలో పక్షల కొరకు కొంత మంచినీరు, ఆహారంగా కొన్ని బియ్యం, నూకల గింజలు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. పర్యావరణంలో పక్షులు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని ప్రతి ఒక్కరు గుర్తించాలని తెలియజేశారు.

## ధామెర లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర నీరాజనం పలికిన గ్రామస్థులు.....

**అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మోదీ ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్ప డు తుంది.**

**మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి...**

ప్రబాత వార్త ఎల్క తుర్తి

మండలములోని దామెర గ్రామంలో శుక్రవారం రోజుకాంగ్రెస్ పార్టీ గత పది రోజుల నుండి గ్రామ గ్రామాన పాదయాత్ర లో భాగంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై స్నవిదాన్. అనే కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి కార్యక్రమంలో భాగంగా మండలంలో మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తో పాటుమండల అబ్జర్వర్ అని మిరెడ్డి కృష్ణారెడ్డి, పీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి. ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి అధికారంలో ఉండి అధికార దాహంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని విస్మరిస్తూ రాజ్యాంగాన్ని మార్చే ఆలోచన చేస్తుందని ఎస్సీ బీసీ మైనార్టీలకు అన్యాయం చేస్తూ కుట్రపూరితమైన ఆలోచనలు చేస్తుందని ప్రతి ఒక్క పౌరుడు వ్యతిరేకించాలని అన్నారు బిజెపి ప్రభుత్వం సనాతన ధర్మాన్ని పెంచి పోషిస్తూ హిందూ ముస్లింలకు కక్ష సాధింపులకుపాల్పడుతుందని ఈ సందర్భంగాఅన్నారు..జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్. అబ్జర్వర్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వంలో మహాలక్ష్మి శ్రీ ఆరోగ్యశ్రీ గృహజ్యోతి 500 గ్యాస్ సిలిండర్ ఇందిరమ్మ ఇల్లు ఉద్యోగ భర్తీ రాజీవ్ యువ వికాసం. రుణమాఫీ రైతు భరోసా 500 బోనస్ తో పాటు మహిళా సంఘాలకు 21 వేల కోట్ల రుణాలు.ఇంచిందని అన్నారు అలాగే ఎస్సీ వర్గీకరణ. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ. సంక్షేమ హాస్టల్లో కాస్మోటిక్ చార్జీలు పెంపు. గిగ్ ర్కర్లకు ప్రమాద బీమా. నిరుపేదలకు సన్న బియ్యం తో పాటు పలు సంక్షేమ పథకాలు అందిస్తుందని సంక్షేమ పథకాలు చూసి ప్రజలు నీరాజనం పడుతున్నారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అడ్రస్ లేకుండా పోయిందని ఈ సంధర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి. మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గోలి రాజేశ్వరరావు జిల్లా ఎస్సీ భాగం అధ్యక్షులు గొర్రె మహేందర్ మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంతాజి యాదగిరి గౌడ్ ముప్పు మహేందర్ మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పిన్నింటి సుష్మా రెడ్డి కట్లపల్లి నరసమ్మ ఎస్సి విభాగం రత్నాకర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఠాగూర్ రామ్ సింగ్ ,మాజి ఎంపీటీసీ గొర్రె ఆధాం మాజీ సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి. చల్ల పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేషు సాతూరి ప్రభాకర్.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరట్లపల్లి రమేష్ మాజీ వార్డు సభ్యులు. కడారి రాజేందర్. సాతూరీ సదానందం. ఎండి కంరుద్దీన్ గొర్రె సదానందం. మాజీ వార్డు సభ్యులు మద్దే. రాములు. లక్ష్మణ్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు , పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ ఓ బి సి మండల అధ్యక్షులు గోడిశాల నరేష్ కాంగ్రెస్ నాయకులు శనిగారపు మొదలగున వారు పాల్గొన్నారు...




## నేలరాలిన మొక్కజొన్న పంప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు

**మొక్కజొన్న పంటలను సందర్శించిన వ్యవసాయ అధికారులు**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండలంలోని పాపయ్యపల్లి గ్రామానికి చెందిన గాజుల రవి తన మూడు ఎకరాల 20 గుంటల విస్తీర్ణంలో మొక్కజొన్న పంట వేయగా.. ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చే సమయంలో ఈదురు గాలుల బీభత్సంతో మొక్కజొన్న పంట మొత్తం నేలపాలు కాగా సుమారు మూడు లక్షల నష్టం జరిగిందని రైతు కన్నీటి పర్యంతమయ్యాడు. అలాగే గ్రామంలో వాసాల భద్రయ్య రెండెకరాలు, సూత్రపు కవిత రెండు ఎకరాలు, మేకల రవి ఎకరం 20 గుంటలు, మల్యాల కొమురయ్య రెండెకరాల 20 గుంటలు, సాయిరాం రెండెకరాలు, గాజుల సదయ్య రెండు ఎకరాలు మొక్కజొన్న పంట వేయగా ఈదురు గాలులకు తీవ్ర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.మొక్కజొన్న పంటను సందర్శించిన ఏవో శైలపాపయ్యపల్లి గ్రామంలో ఈదురు గాలులకు నష్టపోయిన మొక్కజొన్న పంటలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి శైలజ సందర్శించారు. ఈ సందర్భంగా దెబ్బతిన్న పంటలను నష్టాన్ని పరిశీలించి నష్టపోయిన ప్రతి రైతు వివరాలు నమోదు చేశారు. ఈ నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని అన్నారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఏఓ శైలజ రైతులతో అన్నారు. ఆమె వెంట ఏఈఓ సాయి కుమార్ ఉన్నారు.





## జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ప్రభాత వార్త ఏల్క తుర్తి

మండల కేంద్రము తో పాటు దామేర గ్రామములో శుక్రవారం రోజున గ్రామపంచాయితీ లో అంబేద్కర్ చౌరస్తాలో సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే 198వ. జయంతి వేడుకలు అంబేద్కర్ వాదులు కాంగ్రెస్ నాయకులు వర్ధంతి జయంతి ఉత్సవాల కమిటీ ల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు బిసి ఎస్సీ ఎస్టి మైనార్టీ నాయకులు అంబేద్కర్ వాదులు దళిత బహుజన నాయకులు హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమం మహనీయుల ఉత్సవ కమిటీ మండల అధ్యక్షులు పాక రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొర్రె మహేందర్ యూత్ అధ్యక్షులు తంగెళ్లపల్లి రమేష్ మండల బీసీ సెల్ అధ్యక్షులు నరేష్ లక్ష్మణ్ కేశవాపూర్ గ్రామ అధ్యక్షులు రమేష్ సదానందం. మొదలగు అంబేద్కర్ నాయకులు సాతూరి రాజమోళి గంప శ్రీనివాస్ గొర్రె థామస్ మొదలవారు ఉన్నారు.



## సన్న బియ్యం పేరిట స్కాంగ్రెస్ అబద్దపు ప్రచారం

**ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ**

**బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

సన్నబియ్యం లబ్ధిదారు ఇంట్లో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ శుక్రవారం భోజనం చేశారు.వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని దేశాయిపేట 12వ డివిజన్ లో రాగి రజిని ఇంట్లో సన్నబియ్యంతో వండిన అన్నంతో గంట రవికుమార్ మరియు బీజేపీ నాయకులు సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందని, లబ్దిదారుని ఇంట్లో అన్నం తింటుంటే నా సొంతింట్లో తిన్నట్టు అనిపిస్తుంది. సన్నబియ్యం పంపిణీతో పేదవాడి కుటుంబం ఆనందంతో పెద్దోలు తినే బియ్యం పేదోలు తింటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా పేదప్రజల కడుపు నింపడానికే 80 శాతనికి పైగా బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనారిటీ నిరుపేద ప్రజలు లబ్ది పొందుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గడిచిన 5 సంవత్సరాలుగా కరోనా సమయం నుంచి దేశవ్యాప్తంగా ఉచిత బియ్యం పంపిణీకి సహకరిస్తుందని అన్నారు.






## అధిక ఉష్ణోగ్రత వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రత వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వేసవి కాలంలో ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ గిరిబాబు అన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కార్యక్రమంలో తహశీల్దార్ మాట్లాడుతూ.. రోజు రోజుకీ పెరుగుతున్న ఎండల ఉష్ణోగ్రత తీవ్రత ఉన్నందున ప్రజలు వడదెబ్బకు గురవుతారని, మండు వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రత సమయంలో బయట ఎక్కువగా తిరగకూడదని, ఎండ వేళలో ఇంటి దగ్గరే ఉండాలని, బయటకు వెళ్లాల్సి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోని వెళ్ళాలని సూచించారు. డీ హైడ్రేషన్ కాకుండా తగినంత మంచినీరు తీసుకోవాలని, ఏఎన్ఎమ్, ఆశాలు 100 రోజుల ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలకు వెళ్ళి వడదెబ్బ గురించి అవగహన కల్పించి, ఓఆర్ఎస్ లను అందించాలని సూచించారు. ఎండల తీవ్రత ఉష్ణోగ్రత వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉదయం 6 నుండి 10 గంటల వ్యవధిలోనే రోజు వారి పనులను పూర్తి చేసుకోవాలని, మండలంలోని ప్రజలు వడదెబ్బ తగిలి అస్వస్థకు గురైతే వెంటనే సంబందిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, ఎంపీడీఓ రాజు, ఎంపీఓ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతో నే సంపూర్ణ ఆరోగ్యం.

**అంగన్వాడి సెంటర్ లో నే సాధ్యం.**

**అంగన్వాడి టీచర్ సుఖినే.. మాలతి.**

ప్రభాత వార్త ఎల్క తుర్తి

పోషణపక్షం. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా పిల్లలకు బాలింతలకు పిల్లల తల్లులకు గర్భిణీలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారుపిల్లలను ప్రతిరోజు అంగన్వాడి సెంటర్ కు పంపించాలని సెంటర్లో ఏర్పాటుచేసిన పోషకాహారం ను తింటేనే ఎదుగుదల తో పాటు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోషణ పక్షం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చింతలపల్లి అంగన్వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు అంగన్వాడీ టీచర్స్ సుకినే మాలతి ఈ సందర్భంగా మిడితో అన్నారు వారు మాట్లాడుతూ పౌష్టికాహారం పిల్లలు మరియు బాలింతలకు పలు రకాలైన ప్రాముఖ్యతను తెలియ చేసామని తల్లిపాలు ప్రాముఖ్యత 6 నెలలు దాటిన పిల్లలు పోషకాహారం తీసుకోవాల్సి జాగ్రత్తలపై పోషణ పక్షం చిత్రపటం వేసి బాలింతలకు పిల్ల తల్లులకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమం చేపట్టామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తో పాటు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు ఉన్నారు



జనగామ వార్త

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర

**బచ్చన్నపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**



అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం ను ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకటచారి తెలిపారు. శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలోని చిన్న రామంచర్ల, బచ్చన్నపేట, నారాయణపురం, బసిరెడ్డిపల్లి, ఆలీంపూర్ గ్రామముల లో మండల పరిధి నాయకులు, స్థానిక నాయకులతో కలసి కొనుగోలు కేంద్రాలని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యమును తక్కువ ధరకు దళారుల పాలు చేయకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతవెంకటాచారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, ఏఈఓ హారిక, ఐకెపి సీసీ సత్య నారాయణ, విజయలక్ష్మీ, తిరుమల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు మాసపేట రవీందర్ రెడ్డి, ఎండి మసూద్ , జంగిటి విద్యానాద్, పరిదే శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఎద్దు హరిష్, జిల్లా సందీప్, కొండ హరికృష్ణ, జ్యోతి బాస్కర్, మహిపాల రెడ్డి, చిన్న రామన్ చర్లలో సీసీ విజయలక్ష్మీ కొనుగోలు కమిటీ బుచ్చిరాజు, మహిళలు నూనె ముంతల దీక్షిత, కాసర్ల లావణ్య, కాసర్ల రమాదేవి, కళ్లెం శైలజ, బెజగం లావణ్య, నారాయణపురం గ్రామంలో సీసీ తిరుమల, గంగ భవాని గ్రూపు కొనుగోలు వివో ఏలు మహిళలు ప్రేమలత లావణ్య మంజుల ప్రణీత , గీత , భూలక్ష్మీ, స్వప్న, భవాని, బచ్చన్నపేటలో సీసీ విజయలక్ష్మీ, ధాన్యం కొనుగోలు కమిటీ మహిళలు కొయ్యడ భవాని, దేవరకొండ లత, బైరి రజిత, బీ.దేవి, జిల్లా సమ్మక్క ఆలీంపూర్ గ్రామంలో సీసీ సత్యనారాయణ కొనుగోలు కమిటీ మహిళలు వివో ఏ కవిత, లలిత, భాగ్యమ్మ, స్వాతి, స్వప్న, బసిరెడ్డిపల్లి గ్రామంలో కొనుగోలు వివోఏలు కమిటీ సభ్యులు పంజాల భవాని, మాధవి, రేణుక, వెంకటలక్ష్మి రాజమణి పద్మ, పలువురు నాయకులు కనకయ్య రాజు వెంకటయ్య ప్రభాకర్ లక్ష్మయ్య, రైతులు పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

**నర్మెట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలోనే చేర్పించాలని ఉపాధ్యాయులు పగిడిపల్లి దామోదర్, రావుల రాంరెడ్డి తెలిపారు. మాన్సింగ్ తండాలో శుక్రవారం ముందస్తు బడిబాటను విద్యార్థులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి తల్లిదండ్రులను కోరారు. ఈసందర్భంగా వారు పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు దుస్తులు పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాల గురించి వారికి వివరించారు. మన ఊరిలోని మనబడిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఈసందర్భంగా వారు కోరారు.



# జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

**- వరంగల్ ఎంపీ కడియం కావ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, దిశ కమిటీ చైర్మన్ కడియం కావ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటీ కోకన్వీనర్ చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్రనాయక్, డీఆర్డీఏ వసంతలతో కలిసి ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భువనగిరి, వరంగల్ ఎంపీలు, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కడియం కావ్య అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముందుగా సామాజిక తత్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా ఫూలే 199వ జయంతిని పురస్కరించుకొని జ్యోతిబా ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వివిధ శాఖల అభివృద్ధి పనులకు సంబంధించిన పలు అంశాలపై అధికారులతో క్షుణ్ణంగా చర్చించి, సమీక్షించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, దిశ కమిటీ చైర్మన్ కడియం కావ్య మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఒక్కసారి కూడా దిశ సమావేశం నిర్వహించలేదని, ఇక పై నిరంతరం దిశ సమావేశం ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ




ప్రసవాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బాలసదన్‌లో మహిళల పట్ల ప్రత్యేక పర్యవేక్షణతో పాటు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్ జెండర్లకు వారానికి రెండు సార్లు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అలాగే ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

**- సమస్యల పరిష్కారానికి అధికారులు మరింత కృషిచేయాలి..: ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**

ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు మరింతగా కృషి చేయాలని భువనగిరి ఎంపీ, దిశ కమిటీ కో కన్వీనర్ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన, చర్చించిన, పరిష్కార విషయాలను ప్రతి మూడు మాసాలకు సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. జాతీయ రహదారుల రంగంలో పనులు వేగవంతం అయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.

**- కేంద్ర ప్రభుత్వ నిధులు సమర్థంగా వినియోగించుకోవాలి..: ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

కేంద్ర ప్రభుత్వ నిధులను సమర్థంగా వినియోగించుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లను అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి పారుదలశాఖ అధికారులు నాలాల మరమ్మతులపై చర్యలు చేపట్టాలని, అప్పుడే రైతులకు మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

**-రాష్ట్రంలో నాల్గవ స్థానంలో ఉన్నాం..: జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి ఉపాధి హామీ పథకం కింద 31లక్షల 7వేల పని దినాలను కూలీలకు కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. అలాగే రాష్ట్రంలో 4వ స్థానంలో ఉన్నామన్నారు. ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన పథకం కింద భూగర్భ జలాలను పెంపొందించే విధంగా వాటర్ షెడ్ పనులను చేపట్టామన్నారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల కింద పట్టణంలో 760ఇళ్లకు, గ్రామీణంలో 3633 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓ గోపీరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా ఫూలే 199వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా పాల్గొని మహాత్మా జ్యోతిబా ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారుడిగా, కుల వివక్షతకు వ్యతిరేకంగా అన్ని వర్గాల సమానత్వానికి పాటుపడిన మహాత్మా జ్యోతిబా ఫూలే సేవలు నేటి సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. సమానత్వంలేని కాలంలో సత్య శోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేసి సమానత్వానికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడటమే కాకుండా, సంఘ సంస్కర్తగా సేవలందించారని, ఆయన చేసిన కృషి ఫలితంగానే సమాజంలో నేడు మార్పులు వచ్చాయని, ఆనాటి పరిస్థితులు, నేటి పరిస్థితులు వేరైనప్పటికీ, మహాత్మా జ్యోతిబా ఫూలే ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. మహాత్మా జ్యోతిబా ఫూలే చదువు ప్రాముఖ్యతను విస్తరింపజేశారని, ప్రత్యేకించి మహిళల విద్యకు కృషి చేశారని, సతీసహగమనం, వర్ణ వ్యవస్థ నిర్మూలనకు తన



జీవితాన్ని త్యాగం చేశారని వెల్లడించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడారు. దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబా ఫూలే అని కొనియాడారు. అంతకుముందు సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలచే మహాత్మా జ్యోతిబా ఫూలే గొప్పతనాన్ని తమ పాటల ద్వారా ఆహుతులకు తెలియజేశారు.

**- ఈనెల 14లోపు రాజీవ్ యువవికాస పథకానికి దరఖాస్తు చేసుకోవాలి..:**

రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని నూతనంగా ప్రారంభించిందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తోందని పేర్కొన్నారు. ఈ నెల 14వ (గడువు తేదీ) వరకు ఆసక్తి గల వారు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా కోరారు. అదే విధంగా పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో, అలాగే ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రంలో దరఖాస్తులకు సంబంధించిన ధ్రువ పత్రాలను సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.

జ్యోతిబా పూలే కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రవీందర్, డీఎస్సీడీఓ విక్రమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కల్లు గీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బార్నె వెంకట మల్లయ్య, జిల్లా పద్మశాలి సంఘ అధ్యక్షులు వేముల బాలరాజ్, విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు నారోజు రామేశ్వర చారి, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జామ మల్లేష్, కురుమ సంఘ అధ్యక్షులు బాల్దే మల్లేశం, వడ్డెర సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి దుర్గయ్య, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు శివరాత్రి కుమార్, సంచార జాతుల జిల్లా అధ్యక్షులు కడారి రమేష్, కురుమ సంఘ పట్టణ కార్యదర్శి జూకంటి శ్రీశైలం, రజక సంఘ నాయకులు మామిడల రాజు, కురుమ సంఘ నాయకులు మంగ రామకృష్ణ, సీనియర్ పాత్రికేయులు కన్నా పరశురాములు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభ సంబురాలు అంబరాన్ని అంటాలి

**-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే**

**పెద్ది సుదర్శన్‌రెడ్డి**



*నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ రజతోత్సవ సభకు నర్సంపేట నియోజకవర్గం అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో నిలిచిపోయే సభలు నిర్వహించిన సత్తా బిఆర్ఎస్ పార్టీదని, మన చైతన్యం అలాంటిదని, ఈ రోజు నుండి గ్రామాల పరిధిలో ఉంటూ ప్రతి గ్రామానికి వెళ్లి కార్యకర్తల సమావేశం నిర్వహించి అక్కడ అందుబాటులో ఉండే వాహనాలు సభకి వచ్చే పార్టీ శ్రేణుల సంఖ్యను అంచనా వేసుకొని వారికి సమన్యాయం చేసుకొనుట కొరకు సమావేశాన్ని నిర్వహించాలని మండలాల, గ్రామాల పరిధిలో చర్చ మొదలు పెట్టండి, గ్రామాలలో మన పార్టీ కార్యకర్తలు చాలా ఉత్సహంతో ఉన్నారు. కేసిఆర్‌ను చూడాలని సభకు రావాలని కార్యకర్తల నుండి ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభిస్తుంది కావున వారికి అనుగుణంగా మన ఏర్పాట్లు గ్రామస్థాయిలో జరగాలని, కేసిఆర్ నాయకత్వంతోనే తెలంగాణ అభివృద్ధి సాధిస్తుందని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఆనాడు ఎన్నికల్లో మన కోసం కష్టపడి ఇబ్బందులు పడ్డ దెబ్బతిన్న పార్టీ కోసం కష్టపడిన వాళ్లను వారి అవకాశాలు వచ్చినటువంటి వాళ్లను రిజర్వేషన్లు కలిసి వచ్చేటువంటి వాళ్లను ఖచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో మెజారిటీ స్థానాలను గెలిపించే బాధ్యత నాదన్నారు. మన వృత్తి ప్రజాసేవ, రాజకీయం, వేరే పనులు ఏమీ లేవు ఓడిన గెలిచిన ప్రజల మధ్యలోని బ్రతికే వాడే నాయకుడు అవుతాడు ఆనాడు ఎలా ఉన్నానో ఇప్పుడు కూడా ఉంటాను మీ అందరికి మాట ఇస్తున్నానన్నారు. ఇవాళ గెలిచిన ఎమ్మెల్యే కంటే నేను పది రెట్లు ఎక్కువ గ్రామాల్లో పనిచేశం. ఇది మనం అనడం లేదు అధికార పార్టీ వాళ్లు అంటున్నారు. ఏప్రిల్ 27న సభ విజయవంతం చేసి ఉమ్మఇ వరంగల్ జిల్లాలో నర్సంపేట నియోజకవర్గం నుండి 25వేల మంది కార్యకర్తలు ఒక్కరు తక్కువ కాకుండా తరలిరావాలని కేసిఆర్ దగ్గన నర్సంపేట పౌరుషం చూపించాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. మహిళలను ఎక్కువ శాతం వస్తే ఇబ్బందులు ఉంటాయి ఎండకాలం కాబట్టి అందుకే పురుషులు పైన ఎక్కువ టార్గెట్ చేస్తున్నామని మండల, గ్రామ పట్టణ జిల్లా స్థాయి వరకు అధిక సంఖ్యలో తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అద్యక్షులు అన్ని మండల పార్టీ అధ్యక్షులు పీఎసిఎస్ చైర్మన్లు, మాజీ ఎంపిపిలు, మాజీ జడ్పిటిసిలు, నియోజకవర్గ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




## వేసవి కాలంలో ప్రజలు అప్రమత్తం చేయాలి

*చెన్నారావుపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



వేసవి కాలంలో ఎండల తీవ్రత నుండి ప్రజలు ఆరోగ్య సంరక్షణకు జాగ్రత్తలు పాటించే విధంగా వారిని అప్రమత్తం చేయాలని వైద్యాధికారి డా. సరోజ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వేసవి కాలంలో వ్యవసాయ పనులు ఉదయం సాయంత్రం వేళల్లో చేసుకోవాలని సూచించారు. మధ్యాహ్న సమయంలో పనులు కానీ, ప్రయాణాలు కానీ చేయకూడదన్నారు. కూల్ డ్రింక్స్ తాగకూడదని,, మసాలాలతో కూడిన ఆహారం తినకూడదని అన్నారు. మంచి నీళ్లు కూడా ఎక్కువగా తాగాలని సూచించారు. కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ ద్రావణం తాగాలని సూచించారు. ఆరోగ్య ఉపకేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆశా కార్యకర్తలు గ్రామంలో సందర్శించినప్పుడు అవసరం ఉన్న వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలన్నారు. ఉపాధిహామి కూలీలు ఫీల్డ్ సహాయకులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచి కూలీలకు అందించాలని సూచించారు. సిహెచ్‌వో భద్రయ్య, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుట్టిన రోజు వేడుకలో నర్సంపేట కోర్టు ఎజిపి అడ్వకేట్

*నెక్కొండ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన బూరుగు రవి కుమారుడు శివ గణేష్ పుట్టినరోజు వేడుకలకు నర్సంపేట కోర్టు ఎజిపి అడ్వకేట్ బండి శివకుమార్, సింగం అరుణ్, బొల్ల రంజిత్‌యాదవ్‌లు హాజరై పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ నెక్కొండ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు బూరుగు నరేష్, కూస విజేందర్, కందిక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పూలే దంపతులకు భారతరత్న కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలి

*నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

భారతదేశం తొలి సామాజిక విప్లవజ్వాల పూలే దంపతులకు భారతరత్న కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని మాజీ మున్సిపల్ చైర్మన్ గుంటి కిషన్ రజిని అన్నారు. శుక్రవారం స్థానిక సెంట్రల్ బ్యాంక్ ముందు మహాత్మజ్యోతిరావుపూలే జయంతి కార్యక్రమానికి సభాధ్యక్షులుగా దళితరత్న గుంటి వీరప్రకాష్, దళిత ప్రజా సంఘాల కో కన్వీనర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మజ్యోతిరావుపూలే 190వ జయంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కుల వ్యవస్థ ప్రతిపాదిక సమాజగామనం ఉన్న సమయంలో అతి సామాన్యమైన విషయంగా ఉన్నప్పుడు దానివల్ల ఎదురైన కష్ట నష్టాలను ఓర్చుకొని ముందుకు సాగటం అంతా సులభం కాదు. మహాత్మజ్యోతిరావుపూలే కోట్లాది మంది గుండెల్లో నిలిచి ఉన్నాడు. మన సమాజానికి పునాధిరాళ్ళుగా నిలిచిన నిమ్మ వర్గాల ఉన్నతి కోసం పాటుపడ్డ మహావ్యక్తి మహాత్మజ్యోతిరావుపూలే. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పూలే రాసిన గులాం గిరిలోని భావాలు కొన్ని కోట్ల మందిలో ఆలోచనలు రేకెత్తించాయి. తన జీవితం మొత్తం నిమ్మ కులాలకు ఆత్మగౌరవం కోసం పోరాడిన పూలే అగ్రకుల ఆధిపత్యం వల్ల బానిసలుగా మారిన వారు బానిసత్వమే తమ జీవనమనే అమాయక భావాలలో ఉన్న వారిలో చైతన్యాన్ని నింపిన మహనీయుడు. దేశంలో సామాజిక విప్లవ జ్వాలలను రగిలించిన మొదటి వ్యక్తి మహాత్మజ్యోతిరావుపూలే దేశంలో మొట్టమొదటి చదువుల తల్లి సావిత్రిబాయిపూలే దంపతులకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని పూలే దంపతులు కలలు గత్న సత్యం సమానత్వం కోసం ప్రతిన పూనాలని అప్పుడే వారు కలలు కన్న సమాజాన్ని సాధించగలుగుతామన్నారు ఈ కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్‌గౌడ్, గద్దవ ఎంకటేశ్వర్లు, జనగాం కుమార్, కళ్లెపల్లి ప్రణయ్‌దీప్, తడుగుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



**నల్లబెల్లిలో....:** మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో సంఘు సంస్కర్త మహాత్మజ్యోతిరావుపూలే 190వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి ఆధ్వర్యంలో బస్టాండు కూడలిలో గల అంబ్కేర్ ప్రాంగణంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో మహానుభావుడు జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో పిఆర్‌టియు టిఎస్ నల్లబెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు నకిరెడ్డి మహేందర్, ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహానుభావుడు జ్యోతిరావుపూలే స్ఫూర్తితో దళిత బహుజనులంతా ఏకం కావాలని వారు కోరారు. వేల సంవత్సరాలుగా దేశంలో అమలవుతున్న వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా దళిత బహుజనుల కోసం తమ జీవితమంతా కృషి చేశాడని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఇంట్లో విద్యా కుసుమాలు విరభూయాలని మహిళలు సైతం విద్య నేర్చుకోవాలని పునరుద్ఘాటించి విద్య నేర్పిన బహుజనులకు ఆదిగురువుగా జ్యోతిరావుపూలే ముందుండి సమసమాజ స్థాపన కోసం కృషి



చేశారన్నారు. ఆమహానుభావుడిని నేటి యువత స్పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...:** మహాత్మజ్యోతిబాపులెను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఇంచార్జి ప్రిన్సిపాల్ చల్ల సతీష్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం మహాత్మజ్యోతిబాపూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వ్యవస్థ నిర్మూళనతో పాటు మహిళల అభివృద్ధికి కృషి చేశాడన్నారు. అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశాడన్నారు. 1873 సెప్టెంబర్ 24న తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందడానికి సత్యషోదక్ సమాజ్‌ను ఏర్పాటు చేశాడన్నారు. అతని భార్య సావిత్రిబాయిపూలే, భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలన్నారు. విద్యకు మార్గదర్శకులని పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూనేలో ప్రారంభించారన్నారు. 1853లో వితంతు మహిళల అనాథ శిశువుల కోసం ఒక సేవ సందానమును ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, రాజు, కృపాకర్‌రెడ్డి, అయేష్, సుభాన, సమత, కోటి, అనిల్, లక్ష్మణ్, కుమారస్వామి, అనిత, సునిత తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో.....:** సామాజిక వేత్త మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 198వ జయంతిని పురస్కరించుకొని చెన్నారావుపేటలోని జాగృతి విద్యానికేతన్ హైస్కూల్‌లో సిపిఎం ఆధ్వర్యంలో పూలె చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల నాయకుడు జన్ను రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు దేవి, శిరీష, కవిత, రేణుక, గీత, రాధిక, సృజన తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

**బి ఆర్ ఎస్ రజితోత్సవ సభకు భారీగా తరలిరావాలి**

**పలు గ్రామాలలో సమాయత్త సభలు**



*చిట్యాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ద్రోహం చేసిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి విమర్శించారు. రానున్న కాలంలో బి ఆర్ ఆర్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు. ఈనెల 27 బి ఆర్ ఎస్ 25 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో నిర్వహించబోయే రజితోత్సవ సభకు మండలం నుండి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని నవాబుపేట, ఏలేటి రామయ్య పల్లి, చింతకుంట రామయ్య పల్లి, చిట్యాల, తిరుమలాపూర్, గుంటూరుపల్లి, గ్రామాలలో జన సమీకరణ కోసం సమాయత్త సభలు మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ అధ్యక్షతన జరిగాయి. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై మాట్లాడారు. ఆంధ్ర వలస పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోక ఆమడ దూరంలో నిలిచిందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 1969 ఉద్యమ స్ఫూర్తిని పునికి పుచ్చుకున్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిధులు, నీళ్లు, నియామకాల కోసం అనేక ఉద్యమాలు చేసి, ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారని గుర్తు చేశారు. రాష్ట్రం సిద్ధించిన అనంతరం పదేళ్లపాటు కెసిఆర్ సుపరిపాలనను అందించారని కొనియాడారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా ప్రజలను మోసం చేసిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎలుకతుర్తి మండలంలో సుమారు 1500 ఎకరాల్లో భవిష్యత్తులో ఎవరు నిర్వహించలేని విధంగా బిఆర్ఎస్ పార్టీ 25వ రజితోత్సవ వేడుక ల భారీ బహిరంగ సభను నిర్వహిస్తుందని చెప్పారు. ఈ సభకు మండలంలోని పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నవ పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్, మడికొండ రవీందర్, మండల యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, నాయకులు కొత్తూరి రాజిరెడ్డి, ఏలేటి రాజు, సాదరాజు, మాజీ మార్కెట్ డైరెక్టర్ రాజు, కాత్రేవుల కుమార్, పెరుమాండ్ల రవీందర్, మాంద్రాల వీరస్వామి, శంషుద్దీన్, శ్రీమన్నారాయణ, రమణాచారి, శ్రీధర్, కొమురయ్య, రవీందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**

## సాంఘీక సమానత్వ సాధనే మహాత్మా పూలే కు నిజమైన నివాళి

*భూపాలపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా లో మహాత్మా జ్యోతిరావ్ ఫూలే జయంతి సభలో ఇంచార్జి జనరల్ మేనేజర్ వెంకట్రామిరెడ్డిమహాత్మా జ్యోతిరావ్ ఫూలే మహిళా విద్య కోసం, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం, సకలజనుల సామాజిక న్యాయం కోసం పోరాడారని, సమాజంలో సాంఘిక సమానత్వం సాధించి చూపటమే మహాత్మ జ్యోతిరావ్ ఫూలేకి నిజమైన నివాళి అవుతుందని సింగరేణి భూపాలపల్లి ఏరియా ఇంచార్జి జనరల్ మేనేజర్ వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. భూపాలపల్లి ఏరియా జిఎం ఆఫీస్ కార్యాలయంలో జరిగిన మహాత్మా జ్యోతిరావ్ ఫూలే జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావ్ ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగిస్తూ 150 సంవత్సరాలకు పూర్వమే జ్యోతిరావ్ ఫూలే అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, మహిళల విద్య కోసం అవిశ్రాంతంగా శ్రమించారని, అణిచివేత చర్యలకు వ్యతిరేకంగా దళితుల తరఫున పోరాడారని వివరించారు. తన భార్య సావిత్రి ఫూలేకి స్వయంగా విద్య నేర్పి, మహిళ ఉద్యమానికి నాయకత్వం వహించేలా చేశారని, ఆయన గొప్ప నిస్వార్థ సంఘ సంస్కర్త, మానవతావాది అని ప్రశంసించారు. సనాతన మూఢాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఉద్యమాలు నడిపారని, అన్ని జాతుల, కులాల వారికి సాంఘిక, ఆర్థిక సమానత్వం కోసం తన జీవితాన్ని ధారపోసారని, ఆయన మహోన్నత సిద్ధాంతాలు మనకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవింద్ర, ఏజీఎం జ్యోతి, భూపాలపల్లి బిసి లైసన్ ఆఫీసర్ బాలరాజు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ప్రాతినిథ్య సంఘం నాయకులు హుస్సేన్, అధికారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ జాకీర్ హుస్సేన్, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ , బీసీ ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ మురళీ మోహన్, ఏరియా ఇంజనీర్ అరుణ్ ప్రసాద్ మరియు జిఎం ఆఫీసు ఉద్యోగులు, అన్నీ గనుల అధికారులు పాల్గొన్నారనీ ఏరియా ఇంచార్జి అధికార ప్రతినిధి గుండు రాజు తెలిపారు.

## నూతన వధూవరుల ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు

*గణపురం ఏప్రిల్ 11 ప్రభాతవార్త*



మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన గంధం రేణుక విజేందర్ ల కుమార్తె శ్రీజ, ప్రశాంత్ ల వివాహ వేడుకలకు శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ పోలసాని లక్ష్మీ ్మనరసింగ రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు వైనాల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామంచ భద్రయ్య, శివరాత్రి గణేష్, మాజీ సర్పంచ్ ఓధాకర్, కాళ్ల రంగయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

*గణపురం ఏప్రిల్ 11 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన ప్రాంగణంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారుఈ సందర్భంగా అణగారిన కులాల ప్రజల్లో విద్యా వ్యాప్తికి తన కృషిని కొనసాగించిన సేవలను గుర్తు చేశారు. అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్ దూడపాక శ్రీనివాస్ రజనీకాంత్ సంపత్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**గణపురం ఎస్ఐ రేఖ అశోక్**

*గణపురం ఏప్రిల్ 11 ప్రభాతవార్త*



ఈనెల 26న భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ కరే ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను గణపురం మండలో లోని నిరుద్యోగ యువతి యువకులు అవకాశాన్ని సద్వినియోగం చే సు కోవాలని ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు శుక్రవారం గణపురం మండలంలోని గాంధీనగర్ ,మైలారం గ్రామాల్లోని నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతి యువకులు ఈ నెల 15 లోగా గూగుల్ ఫామ్ క్యూఆర్ కోడ్ ద్వారా పేరు నమోదు చేసు కోవాలని ఎస్ఐ యువకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

## జాగృతి ఆధ్వర్యంలో పూజ జయంతి

*భూపాలపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి మాడ హరీష్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు శ్రీనాథ్, వినయ్, శ్రీనివాసరెడ్డి, రామయ్య, అభినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ పక్వాడ

*టేకుమట్ల ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో టేకుమట్ల మండల కేంద్రంలో ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి ముఖ్యదిగా హాజరై మాట్లాడుతూ పోషణ పక్వాడ కార్యక్రమం 2018లో ప్రారంభించడం జరిగిందని, ఇట్టి కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం రెండుసార్లు ప్రత్యేకంగా గ్రామ గ్రామాన జరుపుకోవడం జరుగుతుందని దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే మహిళల్లో, పిల్లల్లో, కిశోర బాలికలలో పోషకాహార లోపాన్ని, రక్తహీనతను, లోబర్త్ వేటు, మాతృ మరణాలను, శిశు మరణాలను తగ్గించుటకు తీసుకోవలసిన ఆహార వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించడం జరిగింది. పోషణ పక్వాడ ఉద్దేశాన్ని అన్ని గ్రామాలు జరుపుకుంటూ మండల స్థాయిలో ఈరోజు 5 శాఖల సమావేశం తో జరుపుకోవడం, తీసుకోవలసిన చిరుధాన్యాలతో వంటలను అందులో ఉండే పోషక పదార్థాలు విటమిన్స్ ప్రోటీన్స్ గురించి వివరించారు. గర్భం ధరించిన ప్రతి ఒక్కరూ ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ప్రతి నెల బరువు తీసుకుంటూ ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీ కావాలని వివరించారు. హెల్త్ సూపర్వైజర్ విజయ, సీసీ మంజుల 40 మంది అంగన్వాడి టీచర్లు, గర్భవతులు బాలింతలు పిల్లలు హాజరైనారు.

# మహాత్మా జ్యోతి రావుబాపూలే ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ బ్యూరో.ఏప్రిల్11. ప్రభాత వార్త: హక్కుల కోసం పోరాడిన మహాత్మా జ్యోతి రావు బాపూలే బలహీన వర్గాలకు ఆత్మ స్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు జ్యోతి రావుబా పూలే అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు బాపూలే 199వ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జ్యోతి వెలిగించి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతి రావు బాపూలే జీవిత చరిత్రను వివరిస్తూ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావుబాపూలే అని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ఉద్యమకర్త, సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా అభ్యుదయ వాది, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహాత్మ జ్యోతి రావు బాపూలేను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని పేర్కొన్నారు. ఆయనను స్మరించుకోవడం ప్రతి ఒక భారతీయుడి బాధ్యత అని అన్నారు. ఈ కార్యాక్రమంలో బి.సి. డెవలప్మెంట్ అధికారి ఎం. నరసింహస్వామి, మైనారిటీ శాఖ అధికారి శ్రీనివాస్, జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి విజయ, ఉద్యమకారుడు గుగు లోతు కిషన్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు మదన్ మోహన్, వినోద్, కుల సంఘాల నాయకులు కామా సంజీవరావు, బోడ లక్ష్మణ్ నాయక్, పొన్నాల యుగంధర్, చిత్తారి సోమన్న, సూర్య ప్రకాష్, రాందాస్, మంద శశి, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

# మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి

## సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు

మహబూబాబాద్ టౌన్. ఏప్రిల్ 11. ప్రభాత వార్త:



మహత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో సామాజిక ఉద్యమాలను ముందుకు తీసుకొని పోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అన్నారు. జ్యోతిరావు 199వ. జయంతిని పురస్కరించుకుని సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గారే కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన. ఆకుల రాజు మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన యోదుడన్నారు. పూలే తన భార్యతో కలిసి స్త్రీ విద్య, హక్కులకై పోరాడుతూ నిమ్నకులాలకు అక్షర జ్ఞానం పంచాడన్నాడు. నాటి సామాజిక పర దృష్ట్యా కొందరివద్దే బందీ అయిన చదువుల తల్లిని అట్టడుగువర్గాల అందివ్వాలని పాఠశాలలు ఏర్పాటు చేశాడని తెలిపారు. 1827లో ఇదేరోజున జన్మించిన పూలే భౌతికంగా మనమధ్య లేకపోయినా సమాజానికి వారుచేసిన నిస్వార్థ సేవలు మన భవిష్యత్తుకు బంగారు బాట వేసాయన్నారు. చదువుతోనే మనిషి అభివృద్ధి అవుతాడని నమ్మిన ఆయన అందరికీ చదువును నేర్పాలని కృషి చేశాడని అన్నారు. పూలే ఆశయాలకనుగుణంగా దేశంలో పుట్టిన ప్రతిబిడ్డా చదువుకోవాలని అందుకు ప్రభుత్వాలు కృషిచేయాలని సూచించారు. సిఐటియు పట్టణ కన్వీనర్ కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ పూలే ఆశయ సాధన కోసం రాబోయే తరాల అభివృద్ధికి అందరు కృషి చేయాలని కార్మిక హక్కులు చట్టాలు సాధన కోసం పోరాటాలు ఉద్యమాలను ముందుకు తీసుకుపోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి ధారా స్నేహ బిందు,వాసం దుర్గా రావు, ఆండాలు, వెంకన్న, రవి, జనార్ధన్, శీను, హరి హేమ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే

గార్ల, ఏప్రిల్11 ప్రభాతవార్త:



సమాజంలో అణగారిన వర్గాల ప్రజలకు విద్యావకాశాలు అందాలని, వారి అభ్యున్నతి కోసం పోరాడిన మానవతావాది, సంఘసంస్కర్త, మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. మానవతావాది సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మండల నాయకులతో కలిసి జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అక్షర జ్ఞానం కొందరికి కాదని అందరిదని ఆకాంక్షించి పాఠశాలలు స్థాపించి, మహిళల చదువు సమాజానికే వెలుగని మహిళల చదువుకోసం తన సతిమణిని మొదటి ఉపాధ్యాయురాలిగా చేసి మహిళలకు విద్యను అందించి ప్రోత్సహించిన గొప్ప మానవతావాది పూలే అని కొనియాడారు. నిమ్నకులాల, స్త్రీ ఉద్ధరణకోసం దేశంలోనే ప్రధమంగా పాఠశాలలు స్థాపించి విద్యావ్యాప్తి ద్వారా వారిని దాస్య విముక్తిని చేసేందుకు, కులవివక్షత, సాంఘీక దోపిడిని మూఢనమ్మకాలను వాటికి కేంద్రబిందువైన బ్రహ్మణ ఆదిపత్యాన్ని బద్దలు కొట్టేందుకు తిరుగుబాటు బావుటాను ఎగురవేసిన తొలితరం సామాజిక విప్లవకారుడు జ్యోతిరావుపూలే అనిఅన్నారు. జ్యోతిరావుపూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యాసంస్థలలో జ్యోతిరావుపూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని, అంతేకాకుండా వారి స్ఫూర్తిని నేటి భావితరాలకు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు లావూద్య, భీముడు, ధరావత్ వీరన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్, చౌకాల భిక్షం, రమేష్, తేజ, తదితరులున్నారు.

# యువజన మండల అధ్యక్షునిగా దిలీప్

నల్లబెల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల యువజన గోప(గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫేషనల్ అసోసియేషన్) మండల కేంద్రానికి చెందిన కామగోని దిలీప్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొరుకొప్పుల నగేష్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని సంఘ నిర్ణయాలకు, అభివృద్ధికి యువత తోడ్పాటే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకంతో యువజన గోపా నల్లబెల్లి మండల అధ్యక్షునిగా ఎంపిక చేసిన రాష్ట్ర కార్యవర్గానికి, అధ్యక్షునికి కామగోని దిలీప్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న శ్రీఆంజనేయస్వామి జన్మోత్సవ వేడుకలు

గార్ల, ఏప్రిల్11 ప్రభాతవార్త:

శ్రీఆంజనేయ స్వామి జన్మోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీవేటవెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీఆంజనేయస్వామి జన్మోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం ఒక ప్రకటనలో తెలిపారు. చైత్రపౌర్ణమి శనివారం చిత్తనక్షత్రం హనుమంతుడి విజయోత్సవం సందర్భంగా ఉదయం7గం.ల నుండి జక్కుల పాండురంగారావు భజనమండలిచే 108పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, భజనకార్యక్రమం నిర్వహించబడును. అనంతరం అన్నదానం కార్యక్రమం జరుగునని తెలిపారు. ప్రతి శనివారం సాయంత్రం శ్రీవేటవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఇస్కాన్‌కమిటి ఆధ్వర్యంలో శ్రీభగవద్గీత ప్రవచనాలు చెప్పబడునని, అనంతరం దాత శ్రీవెంకటేశ్వర స్వామి భక్తులు విశ్రాంత ఉపాధ్యాయులు బేతి వెంకటేశ్వర్లు సువర్ణ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన ప్రసాదం వితరణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భక్తులు హనుమాన్ చాలీసా, అన్నదానం కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి దేవుని కృపకు ప్రాప్తులు కాగలరని కోరారు.

**ఆంజనేయస్వామి జన్మోత్సవ బైక్ర్యాలీని విజయవంతం చేయండి:**

శ్రీకార్యసిద్ధి హనుమాన్ విజయోత్సవం ఆంజనేయస్వామి జన్మోత్సవం సందర్భంగా తూర్పుఆంజనేయ స్వామి ఆలయం నుండి ఉదయం 9.30గం.లకు బైకుర్యాలీ నిర్వహించబడునని మండలంలోని హిందుబంధువులందరు పాల్గొని బైకుర్యాలీని విజయవంతం చేయాలని, అభయ ఆంజనేయస్వామి కృపకు ప్రాప్తులు కాగలరని విశ్వహిందూ పరిషత్ కోరారు.

# 27న జరిగే రజతోత్సవ సభను జయప్రదం చేయండి

నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

ఈ నెల 27న జరిగే రజతోత్సవ సభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని, ఈ నెల 27న నిర్వహిస్తున్న రజతోత్సవ సభను జయప్రదం చేయాలని గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈర్ల నర్సింహరాములు, మోతు జైపాల్‌రెడ్డి, మంచిక నర్సయ్య, మోతె పద్మనాభరెడ్డి, తాళ్లపల్లి రాంప్రసాద్, భూక్య వీరన్న, కడారి కుమారస్వామి, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, వక్కల కర్ణాకర్, అల్లి రవి, పెండ్యాల మునేందర్, మంచిక రాజు, పెండ్యాల బిక్షపతి, చంద్‌పాషా, సంగెం శ్రీకాంత్, చిప్ప రాజు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఘనంగా శ్రీలక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణం

గార్ల, ఏప్రిల్11 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శనివారం శ్రీలక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించబడునని ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చార్యులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీ ప్రకారం చైత్రశుద్ధ పౌర్ణమి రోజున ఆలయంలో శ్రీలక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం నిర్వహించడం జరుగునని, ఉదయం 10.30గం.లకు స్వామివారి కళ్యాణం జరుగునని, మధ్యాహ్నం 12.30గం.లకు హారతీ, తీర్ధప్రసాద వినియోగం జరుగునని భక్తులు సకాలంలో విచ్చేసి స్వామి అమ్మవారల కళ్యాణం కనులారా తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు ప్రాప్తులు కాగలరని కోరారు.



# పార్టీ రజితోత్సవ సభను విజయవంతం చేయండి : బిఆర్ఎస్

## పోస్టర్ ఆవిష్కరణ



నెల్లికుదురు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త

ఈ నెల 27న ఎల్కతూర్తిలో నిర్వహించే బిఅర్ఎస్ పార్టీ రజితోత్సవ సభను కనివిని ఎరుగనిరీతిలో విజయవంతం చేయాలని బిఅర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షురాలు మాలోతు కవిత,మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌లు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అద్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిఅర్ఎస్ పార్టీ సిల్వర్‌జూబ్లీ(రజితోత్సవం)సభ సన్నాహాక పమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా విచ్చేసి సందర్భంగా వారు మాట్లాడుతూ....ఈ నెల 27న బిఅర్ఎస్ పార్టీ సిల్వర్‌జూబ్లీ సమావేశం చరిత్రలో నిలిచిపోయే విదంగా 12వందల ఎకరాల్లో సభను నిర్వహించకోసం,సమావేశానికి విచ్చేసిన నాయకులు,కార్యకర్తలు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.సభ ప్రారంబానికి ముందే నెల్లికుదురు మండలానికి చెందిన 2వేల మంది మీరు ముందు వరుసల్లోని ఖుర్చీల్లో కనపడాలన్నారు.మీకిచ్చిన టార్గెట్‌కు మించి జనం తరలిరావాలని,కానీ తగ్గకుండా చూసుకోవాలన్నారు.ప్రజల గుండెల్లో బిఅర్ఎస్ పార్టీ చెదరిపోలేదన్నారు.ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన వచ్చేది బిఅర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అన్నారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్దానిక సంస్దల్లో బిఅర్ఎస్ పార్టీని గెలిపించుకునేందుకు తీవ్రంగా కృషిచేయాలన్నారు.అనంతరం కార్యకర్తల మద్యలో సభకు సంబందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న, మాజీ ప్రజాప్రతినిధులు బత్తిని అనీల్‌గౌడ్,కొమ్ము అనీల్,నల్లాని నవీన్‌రావు,నాయకులు ప్రభాకర్‌రెడ్డి, కసరబోయిన విజయ్‌యాదవ్, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, వెన్నాకుల శ్రీనివాస్,పులి రామచంద్రు, ఆదిరెడ్డి, వీరగాని మల్లేషం, పెరుమాండ్ల ఉపేందర్ రాజులతోపాటు బారీ సంఖ్యలో మాజీ ప్రజాప్రతినిదులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

నెల్లికుదురు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో జాతీయ మాలమహానాడు మండల అద్యక్షులు కారెం ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి జాతీయ మాలమాహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద బాస్కర్‌తోపాటు పలువురు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరిరెడ్డి,బిఅర్ఎస్ మండల పార్టీ ఉపాద్యక్షులు పులి రామచంద్రు,కాంగ్రేస్ పట్టణశాఖ అద్యక్షులు రత్నపురం యాకయ్య,బీమడు తదితరులు పాల్గొన్నారు.

## ॥ఇసుక ట్రాక్టర్లు పట్టివేత : తహశీల్దార్

### పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

నెల్లికుదురు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఆకేరువాగు శివారు ప్రదేశం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 11 ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని రక్షణ నిమిత్తం స్దానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు స్దానిక తహశీల్దార్ కోడిచింతల రాజు తెలిపారు.ఈ సందర్బంగా విలేకరులతో తహశీల్దార్ మాట్లాడుతూ...రెవిన్యు అధికారులు పట్టుకున్నటువంటి ఈ 11ట్రాక్టర్లకు ఏలాంటి ఇసుక అనుమతులు లేనందున నిర్దారించిన అనంతరం కేసులు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేయనున్నట్లు తెలిపారు.

## నేడు విద్యుత్ అంతరాయం

నల్లబెల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

నేడు రెండవ శనివారం సందర్భంగా విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తం మండలంలోని నందిగామ, రంగాపురం, మూడుచెక్కలపల్లి, మేడపల్లి, నల్లబెల్లిసబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని స్థానిక ఏఈ హరిబాబు పేర్కొన్నారు. ఆయా సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## బంగారు కత్వ వద్ద ప్రమాదానికి గురైన కారు దగ్ధం

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 11



మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు కారు దగ్ధమైన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది మండల కేంద్రం నుండి తొర్రూర్ వైపు వెళుతుండగా రాత్రి రెండు గంటల సమయంలో బంగారుకత్వ వద్ద మూలమలుపులో అదుభతప్పి తాటి చెట్టుకు కారు ఢీ కొట్టి బలంగా తాకడంతో గ్యాస్ లీకై మంటలు చెలరేగాయని అప్రమత్తమైన డ్రైవర్ బయటికి దూకడంతో కాలు విరిగి ప్రాణాలతో బయటపడ్డాడని క్షతగాత్రుడిని 108 లో ఏరియా హాస్పిటల్ కి తరలించారని కాగా మరిపెడ మండలం జిపి తండా కు సంబంధించిన కారుగా పలువురు చర్చించుకుంటున్నారు

## అంగన్వాడి కేంద్రానికి భూదానం

నరసింహుల పేట,ప్రభాతవార్త



నర్సింహులపేట మండలం అజ్మీర తండా గ్రామపంచాయతీ శివారు ఎర్రకుంట తండా అంగన్వాడి భవన నిర్మాణం కోసం రెండు గుంటల భూమిని తండాకు చెందిన బానోత్ రమేష్ భూదానం చేయడంతో తండవాసులు శుక్రవారం ఏర్పాటుచేసిన అభినందనీయ సమావేశంలో క తండవాసులు రమేష్ ను అభినందించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడడం అభినందనీయమని తండవాసులు కొనియాడారు ఈ కార్యక్రమంలో తండవాసులు భూక్య నగేష్ లచ్చు నాయక్ సోనియా జామల మన్సూర జగన్ రమేష్ రవి శీను రెడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవానికి పునాదులు వేసిన ఉద్యమకారుడు జ్యోతిరావు పూలే

నర్సింహులపేట,ప్రభాతవార్త



సామాజిక విప్లవానికి పునాది వేసిన ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిబాయ్ పూలే అని ఎంపీడీవో కిన్నెర యాకయ్య అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ పూలే దంపతుల వల్ల దేశంలోనే మెజార్టీ ప్రజలకు విజ్ఞాన దారులు ఏర్పడ్డాయని పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుణగంటి మోహన్ కెవిపిఎస్ నాయకులు మందుల యాకూబ్ జాటో సురేష్ రమేష్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీలు నిరక్ష్యం వస్తే చర్యలు

### తాసిల్దార్ నాగరాజు

నరసింహుల పేట,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేదల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు అందించే సన్న బియ్యం పంపిణీలో రేషన్ డీలర్లు నిరక్ష ్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ చప్పిడి నాగరాజు అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించడం జరుగుతుందని ఎవరైనా బియ్యం పంపిణీ నిరక్ష ్యం వహించిన లబ్ధిదారుల నుండి ఎలాంటి ఫిర్యాదు అందిన సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## చిన్నారుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిని శ్రీదేవి అన్నారు. ఆర్‌బిఎస్‌కే వారి ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు చిన్నారులందరిని పరీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యం నుండి పరిశుభ్రత ఆరోగ్యం, ఎంతో ముఖ్యమన్నారు. తగు జాగ్రత్తలు తీసుకుంటేనే ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ముఖ్యంగా చిన్నారులకు మొబైల్ ఫోన్‌లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు దూరంగా ఉంచాలన్నారు. పౌష్టికాహారం అందిస్తేనే ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జులేక, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో మృతుని కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన నాగోతు జయరాజు(56) అనే వ్యక్తి తెల్లవారుజామున అకస్మాత్తుగా చాతిలో నొప్పివచ్చిందన్నారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరళిస్తుండగానే మృతి చెందాడన్నారు. మృతుని భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ డివిజన్ నాయకుడు కొండవీటి ప్రదీప్‌కుమార్ అక్కడికి చేరుకొని ఆయన మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరివెంట కిషోర్ తదితరులున్నారు.

# మహిళ ఆర్థిక అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం

**దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పథకం**

**ఆధ్యాత్మిక, పర్యటక అభివృద్ధి ప్రాంతంగా శ్రీగుంజేడు ముసలమ్మ దేవాలయం**

**స్త్రీ, శిశు, గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు మంత్రి సీతక్క**

కొత్తగూడ ఏప్రిల్ 11 (ప్రభాతవార్త)

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం దేశానికె ఆదర్శం పంచాయితీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం మండలంలోని గుంజేడు గ్రామంలో రేషన్ కార్డుదారుడు సిరబోయిన క్రాంతి కుమార్ వారి కుటుంబ సభ్యులు పద్మ, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అటవీ శాఖ అధికారి విశాల్, తదితర అధికారులతో కలిసి మంత్రి సీతక్క సన్న బియ్యం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు చేదోడు, వాదోడుగా ఉంటుందని అన్నారు. ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు ఈ సన్న బియ్యం పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత బస్సు ప్రయాణం, 500 కె గ్యాస్ పంపిణీ పథకం, వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు వివిధ నూతన వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఇప్పపువ్వు ద్వారా ఉత్పత్తి అయ్యే పదార్థాల ద్వారా మహిళలకు ప్రతి ఒక్కరికి ఎంతో ఆరోగ్యకరమైన పదార్థాలు తయారు చేయాలని సూచించారు, సోలార్ విద్యుత్ సరఫరా ప్లాంట్, వ్యవసాయ ఆధారిత వ్యాపారులతోపాటు వాణిజ్య వ్యాపారాలను ప్రారంభించాలన్నారు. మండల కేంద్రంలో శ్రీ గుంజేడు ముసలమ్మ గ్రామ ఐక్య సంఘానికి 60 లక్షలు, వడ్డీ లేని రుణాలు, 25 కోట్ల బ్యాంకు లింకేజీ, గంగారం మండలానికి 15 లక్షల వడ్డీ లేని రుణాలు, పది కోట్ల బ్యాంకులు లింకేజ్ మంజూరు చేయడం జరిగిందన్నారు. శ్రీ గుంజేడు ముసలమ్మ ఆలయలో ప్రత్యేక పూజలు చేశారు. అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రకటించి 50 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలని, చుట్టుపక్కల అడవిని పెంపొందించాలని, ప్రభుత్వం, ఆలయ అభివృద్ధి కమిటీ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం అంతర్గత రోడ్ల అభివృద్ధి, త్రాగునీరు సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, క్యూలైన్ల నిర్మాణం, తదితర సౌకర్యాలు కల్పించుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు, మహిళలకు, పౌష్టిక ఆహారం అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోషణ పక్షం, కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో వారికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కొత్తగూడ గ్రామపంచాయతీ లోని గాంధీనగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించి సామూహిక శ్రీమంతాలు, అక్షర అభ్యాసం, అన్నప్రాసం, చేశారు. అనంతరం ములుగు నియోజకవర్గం లోని కొత్తగూడ, గంగారం మండలాలు, జిల్లా అభివృద్ధిపై సంబంధిత అధికారులు పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అన్ని విభాగాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అటవీ శాఖ అధికారి విశాల్, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిడబ్ల్యుఓ ధనమ్మ, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, స్థానిక తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలి

గూడూరు, ఏప్రిల్ 11, (ప్రభాతవార్త)

సోషియో, ఎకనామిక్ సర్వే చేసిన ఉపాధ్యాయులకు వెంటనే రెమ్యూనరేషన్ ఇవ్వాలని డిటిఎఫ్ మండల శాఖ డిమాండ్ చేసింది. ఈ



మేరకు ఆ సంఘ ప్రతినిధులు శుక్రవారం గూడూరు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గత సంవత్సరం సర్వే చేయించి ఇప్పటివరకు ఉపాధ్యాయులకు రమ్నరేషన్ చెల్లించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రూప్ సింగ్, చందా, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య, రాష్ట్ర కౌన్సిలర్ నిర్మల, జిల్లా కౌన్సిలర్స్ మల్లేశం, హరిశంకర్, మంగీలాల్, వీరన్న, కుమారస్వామి పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ జయంతి

కేసముద్రం, ఏప్రిల్ 11, (ప్రభాతవార్త)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని కేసముద్రం డిగ్రీ కళాశాలలో శుక్రవారం ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా



నివాళులర్పించారు. అదేవిధంగా ఈరోజు ప్రముఖ సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కూడా కావడంతో ఆ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి రాజు మాట్లాడుతూ ఆటు జ్యోతిరావు పూలే ఇటు బి.ఆర్ అంబేద్కర్ దేశానికి సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, సి హెచ్ మైసయ్య, గడిగెల రాజు, ఎం.డి. మున్ని, అలువల యాదగిరి, ఉడుత రవి, సోమ ప్రవీణ్ పాల్గొన్నారు.



## కేసముద్రంలో జ్యోతిరావు పూలే జయంతి

కేసముద్రం, ఏప్రిల్ 11, (ప్రభాతవార్త)

కేసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెఆధ్యాత్మిక భక్తి భావం కూడుకున్న నెల అని, ఎందరో మహనీయులు జన్మించిన మాసమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసయ్య, వాల్యా నాయక్, మల్సూర్, వెంకన్న పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

గూడూరు, ఏప్రిల్ 11, (ప్రభాతవా

ఈనెల 12న గూడూరు విద్యుత్ సబ్ స్టేషన్ లో మైంటెనన్స్ పనులు నిర్వహించనున్నందున ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ప్రణీత్ తెలిపారు. అందువల్ల గూడూరు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజలు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.




## గ్యాస్ చమురు ధరలు తగ్గించాలి

గంగారం ఏప్రిల్ 11(ప్రభాతవా

పేదలపై పన్నులు సంపన్నులకు రాయితీలు నరేంద్ర మోదీ నయా వంచన పాలన సాగుతుందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ గంగారం, కొత్తగూడ సంయుక్త మండలాల కమిటీ కార్యదర్శి పూనెం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం గంగారం మండల కేంద్రం లో నిరసన తెలిపారు. ప్రభుత్వం పెంచిన చమురు ధరలు, వంట గ్యాస్ ధరలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ప్రభాకర్ ఈ సందర్భంగా మాట్లాడుతు ప్రధాని



నరేంద్ర మోడీ 11 ఏళ్లుగా సంపన్నులైనా కార్పొరేట్ల కుమ్ముగాస్తు దేశ ప్రజలు ముఖ్యంగా పేదలపై ధరలు, పన్నులు పెంచి వాళ్ల వెన్ను విరుస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా చమురుకుదాయి రేట్లు తగ్గిన ఇక్కడ పెట్టుబడిదారుల కు వత్తాసు పలుకుతూ పెట్రోల్ వంట గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటు . మతం మత్తులో దేశ ప్రజలను ముంచి తుగ్లక్ ను మించిన మతి లేని పరిపాలన చేస్తున్నాడు ప్రజల మస్తికాన్ని పక్కదోవపట్టిస్తు దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు. ధరలు, నిరుద్యోగం, ఆకలి, పేదరికం, ద్రవ్యోల్బణం లాంటి సమస్యలను పట్టించుకోకుండా, పరిష్కరించకుండ మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ఇట్లా ప్రజలను మరింత భారం వేయడం శోచనీయం అన్నారు. కేంద్రం పేదల పొట్టకొట్టడం తప్ప పేదలను ఆదుకున్నది లేదు కోటీశ్వరులకు మేలు చేసేందుకే చమురు వంట గ్యాస్ లను పెంచి తమ నైజం చాటుకున్నారుఇప్పటికైనా ప్రధాని మోడీ పెంచిన ధరలను తాగించాలని డిమాండ్ చేస్తున్నాం వంట గ్యాస్ పై 50,పెట్రోల్ 2రూ, తగ్గింపు చేయాలన్నారు. కేంద్రం పై నిర్మాణాత్మక పోరాటాన్ని సీఎం రేవంత్ రెడ్డి చేయాలని సబ్సిడీ లు పెంటచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మాస్ లైన్ కాంతారావు, భూమయ్య వెంకన్న, కృష్ణ అది నారాయణ అనసూర్య దేవక్క సాంబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## గూడూరులో పూలే జయంతి

గూడూరు, ఏప్రిల్ 11, (ప్రభాతవా

శ్రమసమాజ స్ఫూర్తిదాత మహాత్మా జ్యోతిరావుపూలే 198వ జయంతిని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య, విశ్రాంత హెచ్ఎం చీర బిక్షపతి, అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు మోకాళ్ళ వెంకన్న ,మండల అధ్యక్షుడు చుంచ బాలయ్య, రుద్ర తిరుపతి , సింగూడాల వీరస్వామి పాల్గొన్నారు.



# ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ మంత్రి కొండ సురేఖ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు ధనసరి సీత**

**మెగా జాబ్ మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మంత్రులు**

**నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యం గా ప్రభుత్వం పనిచేస్తుందని ఉద్ఘాటించిన మంత్రులు...**





*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) అభిప్రాయపడ్డారు.వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధి లోని ఏం కే నాయుడు కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా ను సహచర మంత్రి వర్యులు ధనసరి అనసూయ (సీతక్క) తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రులు కొండా సురేఖ, సితక్క, కలెక్టర్ లు పరిశీలించారు. తొలిత 17 మంది సర్వింగ్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మంత్రులు, కలెక్టర్ నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్బంగా మంత్రులకు గణమాలలు వేసి, శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాను ఉద్దేశించి మంత్రి శ్రీమతి కొండ సురేఖ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్ష తో ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2లక్షల ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని అన్నారు.తెలంగాణ రైజింగ్ ఇక ఆగదని,ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్‌గా మనం నిలిచామని మంత్రి తెలిపారు. నిరుద్యోగుల బాధలను గుర్తించే.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 59 వేల వివిధ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరిగింది. ఒకే ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తెలంగాణలోని ప్రజా ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు.నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగం లోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 65 కి పైగా వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు.జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అర్హత ఉండి సాధించే సత్తా ఉంటే అవకాశాలు లభిస్తాయని అందివచ్చిన అవకాశాలను వదులు కోవద్దని జాబ్ ద్వారా ఆత్మసంతృప్తి లభిస్తుందని భవిష్యత్తులో ఉన్నతం గా ఎదగడానికి అప్ గ్రేడ్ కావడానికి ఇలాంటి ఉద్యోగాలు ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తాయని, ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు. కంపెనీ ప్రతినిధులు మానవత దృక్పథం తో నిరుద్యోగ అభ్యర్థులకు అవసరం మేరకు శిక్షణ అందజేసి ఉద్యోగాలు ఇవ్వాలని తెలిపారు. నిరుద్యోగ సమస్యను పారద్రోలడానికి ఇలాంటి జాబ్ మేళా లు ఎంతగానో ఉపయోగపడతాయని, వరంగల్ జిల్లా లో ప్రాధాన్య క్రమం లో నియోజక వర్గాల వారిగా జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇప్పటికే పరకాల భూపాలపల్లి నియోజక వర్గాల్లో జాబ్ మేళా లు ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి కొండ సురేఖ తెలిపారు.మరో మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించడం చరిత్రాత్మకం అని మంత్రి సురేఖ ను అభినందించిన మంత్రి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నది ఉద్యోగాల కోసమని రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగాల కోసం యువకులు పోరాడి సాధించుకున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గడచిన సంవత్సర కాలం లో 59 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని కుటుంబ సభ్యులకు భారం కాకుండా ఈ ఉద్యోగాలు తోడ్పాటును అందిస్తాయని సుమారు 11 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయని రాబోయే కాలం లో రాష్ట్ర వ్యాప్తం గా 14 వేల అంగన్వాడీ ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తం గా వివిధ విభాగాల్లో ఖాళీ గా ఉన్న ఉద్యోగాల వివరాలు సేకరిస్తున్నామని, అప్పటి వరకు ఖాళీ గా ఉండకుండా ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం అవుతూనే ఇలాంటి జాబ్ ల ద్వారా ఉపాధి అవకాశాలు పొందాలని, నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ఎక్కడ ఉద్యోగ అవకాశం వచ్చినా సద్వినియోగం చేసుకోవాలని దీని ద్వారా పనిలో అనుభవం నైపుణ్యం లభిస్తుందని అన్నారు. ఏ ఉద్యోగం చేసిన ఉన్నత చదువులు చదువుకోవాలని అలా ఎంతోమంది కలెక్టర్లు గా ఉన్నత ఉద్యోగాలు సాధించారని, తల్లిదండ్రుల కు నిరాశ కలిగించవద్దని, రాబోయే కాలం వరంగల్ జిల్లా కు స్వర్ణ యుగం అని సుదీర్ఘ కాలం పెండింగ్ లో ఉన్న మామునూరు ఎయిర్పోర్ట్ జిల్లాకు రావడం ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల ల సమష్టి కృషి కి నిదర్శనమని, రాబోయే కాలంలో వరంగల్ నగరానికి పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పన జరగాలని, వరంగల్ నగరం పెద్ద ఎత్తున అభివృద్ధి జరగాలని హైదరాబాద్ తర్వాత రెండవ పెద్ద నగరంగా వరంగల్ ఉండాలనేదే ముఖ్యమంత్రి ఆకాంక్ష అని అన్నారు. వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి పయనించుటకు ముఖ్యమంత్రి వేల కోట్ల రూపాయలను కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, టాస్క్ సీఈఒ రెడ్డి, కార్పొరేటర్లు చింతకుల అనిల్ కుమార్ పోశాల పద్మ కావేటి కవిత భైర బోయిన ఉమా బాల్నే సురేష్ బసవరాజు కుమారస్వామి పుర్కాన్ బల్దియా అదనపు కమిషనర్ జోనా జడ్ పి సి ఈ ఓ రామ్ రెడ్డి డి ఆర్ డి ఏ కౌసల్య సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి రాజేశ్వర్ ఏం హెచ్ ఒ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయం నుండి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, ఉపాధిహామీ పథకం పనులకు లేబర్ మొబలైజేషన్, అమ్మ ఆదర్శ పాఠశాలల బిల్లుల చెల్లింపు, వృద్ధాప్య పింఛన్లు, రాజీవ్ యువ వికాసం తదితర అంశాలపై గృహనిర్మాణ శాఖ, డీఆర్డీఓ, డీఈఓ, మున్సిపల్ కమిషనర్ ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు. కాటారం డివిజన్ లో లబ్ధిదారుల విచారణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఎంపికైన లబ్ధిదారులకు అవగాహన కల్పించి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధిహామీ పథకం పనులకు పెద్దఎత్తున లేబర్ ను మొబలైజ్ చేయాలని తెలిపారు. మన జిల్లాలో ఉపాధిహామీ పథకం పనుల్లో ఆశించిన ప్రగతి రావడం లేదని అన్నారు. మన జిల్లాలో కూలిరేటు సరాసరి 211 రూపాయలు ఉన్నట్లు తెలిపారు. ప్రతి వారం ప్రగతి రావాలని సూచించారు. ఉపాధిహామీ పథకం పనులు వినియోగానికి ఈ రెండు నెలలు చాలా కీలకమని తెలిపారు. ఎక్కువ మందికి పనులు కల్పించడం ద్వారా నిధులు మంజూరుకు అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం గురించి మాట్లాడుతూ దరఖాస్తు చేయడానికి ఏ రోజులు సమయం మాత్రమే ఉన్నందున పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని తగు ఏర్పాట్లు తో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఆఫ్ లైన్ లో వచ్చిన దరఖాస్తులు ఎప్పటి కప్పుడు ఆయా కులాలు వారిగా రిజిస్టర్ లో నమోదులు చేయడంతో పాటు ఆన్లైన్ చేయాలని, రశీదు ఇవ్వాలని ఆదేశించారు. మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు. దరఖాస్తు తీసుకోవడం ఎంత ముఖ్యమో ... నమోదు, రశీదు ఇవ్వడం అంతే ముఖ్యమని తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు మాత్రమే దరఖాస్తు చేయడానికి అవకాశం ఉన్నందున మండలస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఆయా మండలాల ప్రత్యేక అధికారులు రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు నమోదును పరిశీలన చేయాలని సూచించారు. సెర్ప్ కార్యక్రమాలు గురించి ప్రస్తావిస్తూ వృద్ధాప్య. పింఛను తీసుకుంటున్న వ్యక్తి మరణిస్తే అతని/ఆమె భార్యా లేదా భర్తకు పింఛను మంజూరుకు విచారణ నిర్వహించాలని తెలిపారు. వలస వెళ్లిన పింఛను దారులు, మూడు నెలల పాటు పింఛను తీసుకోని వారి జాబితా సేకరణ చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులకు బిల్లులు చెల్లింపు చేసేందుకు సోమవారం వరకు బిల్లులు అంద చేయాలని పీఆర్, గిరిజన, టీజీడబ్ల్యూ ఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పేమెంట్ చేయడంలో జాప్యం జరుగుతోంది అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ నరేష్, డిపిఒ నారాయణ రావు, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, డీఈఓ రాజేందర్, బిసి, ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునీత, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*చిల్పూర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*

ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న ప్రజాప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండలకేంద్రంలోని గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలానికి సంబంధించిన 34మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు 34లక్షల 3వేల944రూపాయల విలువ గలవి అందచేశారు. అదేవిధంగా 32మంది సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు 8లక్షల 11వేల 500రూపాయల విలువగల చెక్కులను అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటవెంటనే పరిశీలించి త్వరితగతిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య రెడ్డి, చిల్పూర్ దేవస్థాన కమిటీ చైర్మన్ శ్రీధర్ రావు, తహసీల్దార్ సార్వస్వతి, పోలాపెల్లి రంజిత్ రెడ్డి, మామిడాల లింగారెడ్డి, బొమ్మిషెట్టి బాలరాజు, ఇల్లందుల విజయ్ అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జ్ఞానవంతులవ్వాలని జీవితాంతం కృషి చేసిన మహనీయుడు జ్యోతిబాపులే

**-బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి పూలే వేడుకలు**

మహముత్తారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



మహాత్మ జ్యోతిబాపులే 198వ జయంతిని పురస్కరించుకొని మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపు మేరకు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. వేల సంవత్సరాలుగా ప్రజలను బానిసలుగా వేసి ఆధిపత్యం చెలాయిస్తున్న అగ్రవర్ణాల అరాచకాలను ఎదిరించి, సమాజంలో అత్యధిక శాతంగా ఉన్న బలహీన వర్గాలు ఉన్నతంగా ఎదగాలని, సామాజిక, ఆర్థిక అసమానతల ఉండగూడదని, అందరు చదువుకోవాలని, జ్ఞానవంతులుకావాలని, అందరికోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు, మహాత్మా జ్యోతి బాపులే, ఈరోజు ఆ ధన్యజీవి జన్మదినం, ఈ సందర్భంగా శుభాకాంక్షలుతదనంతరం బి ఆర్ స్ పార్టీ నాయకులు యామన్‌పల్లి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ స్ పార్టీ మాజీ జడ్పీటీసీ మండల రాజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మార్క రాము గౌడ్, మండల అధికార ప్రతినిధి బోడ బాలాజీ, మాజీ ఎంపీటీసీ శ్రీపతి సురేష్, మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామి, అల్లావుద్దీన్, బొబ్బిలి వెంకన్న, బోడ రాజన్న, పంగ సంపత్, సీత రాజస్యుధాకర్, పోచయ్య, దేవ్ సింగ్, జనార్దన్, జాడి రాజేష్, ఆవులా రాజేందర్, సోనారి సమ్మయ్య, మేకల లచ్చయ్య, బౌత్ సదవలి పెద్దోడు పాల్గొన్నట్లు తెలిపారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించిన నాయకులు..

మహాముత్తారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



మహా ముత్తారం, మహబూబ్ పల్లి, వజీనపల్లి, గ్రామలలో, ఏఐసీసీమరియు టిపిసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు..మహాత్మాగాంధీ ,అంబేద్కర్,రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అనే ఉద్దేశ్యంతో ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, ఎస్టీ సెల్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహాముత్తారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారులకు నేడు అనగా 12న రెండవ శనివారంలో భాగంగా మహాముత్తారం ఉపకేంద్రం మరియు బోర్లగూడెం ఉప కేంద్రంలో మరమ్మత్తులు జరుగుచున్నాయని మహముత్తారం విద్యుత్ శాఖ ఏఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుతున్నట్లు ప్రకటించారు.

## చిరుధాన్యాలతోనే అధిక పోషకాలు

**-సూపర్ వైజర్లు వీణ, శివరాణి**

**-అల్లీపూర్, అంకుషాపూర్‌లో ఘనంగా పోషణ పక్వాడ్ వేడుకలు**

కాటారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



చిరుధాన్యాలతోనే అధిక పోషకాలు కల్గి ఉంటాయని అల్లీపూర్ అంగన్‌వాడీ టీచర్ ఎం.శ్రీలత రెడ్డి తెలిపారు. శుక్రవారం కాటారం మండలంలోని ఒడిపిలవంచ గ్రామ పంచాయతీ పరిధిలోని అల్లీపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో మిల్లెట్స్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమానికి అంగన్‌వాడీ లాభోక్తులు, తల్లులు, పిల్లలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, గ్రామస్తులు మరియు గంగారం సెక్టార్ సూపర్ వైజర్ వీణలు హాజరై మాట్లాడారు. స్థానిక ఆహారపదార్థాలు చిరుధాన్యాలను ఉపయోగించి అనుబంధ ఆహార వంటకాలను ఎలా తయారు చేసుకోవాలనే దానిపై చిరుధాన్యాలను డిస్ప్లే ద్వారా చూపించడం జరిగిందని వివరించారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, హ్యాండ్ వాష్, ఎండకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అంకుషాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. పోషకాహార లోపం లేకుండా పౌష్టికాహారం తీసుకోవాలని తల్లులకు వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శివరాణి, ఆశావర్కర్ లక్ష్మీ, తల్లులు, పిల్లలు హాజరైనట్లు అంగన్‌వాడీ టీచర్లు షహేద బేగం, శ్రీలత తదితరులు తెలిపారు.

## జెసిబి, లారీలతో పెద్దవాగులో ఇసుక అక్రమ తరలింపు

**-తహశీల్దార్‌కు విన్నవించిన ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు రాజు**

కాటారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



కాటారం మండలం దామరకుంట గ్రామంలోని పెద్దవాగులో జెసిబి, లారీలతో ఇసుకను అక్రమంగా కాంట్రాక్టరు తరలిస్తున్నారని ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు రాజు శుక్రవారం కాటారం తహశీల్దార్ నాగరాజుకు ఫిర్యాదు చేశారు. ఇసుకను అక్రమంగా తరలించడం వలన పెద్దవాగు పరిసర ప్రాంతాల్లోని రైతుల బోర్లు నీటి ఎద్దడి వచ్చే అవకాశం ఉందన్నారు. రైతుల పొలాలు కోతలకు వచ్చే అవకాశం ఉన్నందున ఈ సమయంలో ఇసుకను తరలించడం వలన పంట నష్టం ఏర్పడే అవకాశం ఉన్నదని ఫిర్యాదులో పేర్కొన్నారు. కావున ఈ విషయంపై స్పందించి అక్రమంగా తరలిస్తున్న వారిపై వాల్టా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నట్లు కాటారం తహశీల్దార్‌కు ఫిర్యాదు ద్వారా కోరినట్లు తెలిపారు.

## ఒసీ2 లో పూలే జయంతి వేడుకలు

భూపాలపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

తొలి సామజిక విప్లవ మూర్తి, అణగారిన వర్గాల చైతన్య స్ఫూర్తి, శ్రామికుల హక్కుల పోరాట వై తాళికులు జ్యోతి భా పూలే 198వ జయంతి వేడుక శుక్రవారం కె టి కె ఓ సి 2లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గని మేనేజర్ కృష్ణ ప్రసాద్, కార్మిక నాయకుడు ఏఐటిసి ఆగయ్య మాట్లాడుతూ పూలే సమాజానికి చేసిన సేవల ను వివరించారు. 1848లోనే అస్పృశ్య త, అంటరాని తనానికి వ్యతిరేకంగా, స్త్రీ లకు, దళితుల కు విద్యానందించేందుకు, వెనుక బడిన వర్గాలు ఆత్మ గౌరవం తో బతికేందుకు జీవిత కాలం పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమం లో కార్మిక నాయకులు, రాంచేందర్, మంద సంపత్, సమ్మిరెడ్డి, పి. కృష్ణ, కె. రాజయ్య, చంద్ర మోళి ,అధికారులు కలేషా, సమ్మిరెడ్డి, శివ, గండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అకాలవర్షంతో నష్టపోయిన రైతులు..

**- సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా**

రఘునాథపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :



గత రాత్రి అకాల వర్షం వడగళ్ల వాళ్ళతో నష్టపోయిన రైతుల సమస్యను స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రభుత్వం దృష్టికి వెళ్లి రైతును ఆదుకుంటామని జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ ఎం.రాంబాబు అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి వ్యవసాయ అధికారులతో మంగలిబండ తండా గ్రామంలో వరి పొలాలని సందర్శించారు. అలాగే కోమళ్ళ, ఖిలాషాపూర్, ఫతేషాపూర్ ఇబ్రహీంపూర్ గ్రామాల్లో వడగళ్ల వానతో అధిక మొత్తంలో వడ్లు రాలి,రైతులకు తీవ్ర నష్టం జరిగిందని వ్యవసాయ అధికార దృష్టికి తీసుకెళ్లారు రైతులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని అధికారుల ద్వారా నివేదికలు తెప్పించుకుని స్థానిక లీలిత శ్రీహరి దృష్టికి తీసికెళ్ల ప్రభుత్వం ద్వారా జరిగిన నష్టానికి పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వేముల మల్లేష్, మార్కెట్ డైరెక్టర్ బంధకుమార్ ,లోనే శ్రవణ్,తాటికొండ వెంకటేష్ యాదవ్,నీలం యువరాజ్,ప్రకాష్ రెడ్డి,బాల్ రెడ్డి అధికారులు,ఏఓ, ఏఈవో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

భూపాలపల్లి , ఏప్రిల్ 11, ప్రభాతవార్త




భూపాలపల్లి పట్టణంలోని స్థానిక భగత్ సింగ్ కాలనీలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే 192వ జయంతి వేడుకలు నిర్వహించారు. జ్యోతిబాపూలే చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే మహిళల కోసం దేశంలోనే మొట్టమొదటగా పాఠశాలలు ప్రారంభించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మను ధర్మానికి వ్యతిరేకంగా మనుషులంతా సమానమని అనేక పోరాటాలు నిర్వహించిన మహాత్ముడు అని అన్నారు. సావిత్రిబాయి పూలె ను పెళ్లి చేసుకుని అనేక సంఘసంస్కర్త కార్యక్రమాలను నిర్వహించారు. మహాత్మ పూలే రచించిన మహత్తర గ్రంథం 'గులాంగిరి'. సమాజంలో వెనుకబడినవర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికోసం చేసిన కృషికి ఆయనకు 'మహాత్మ' బిరుదు ఇచ్చారు తెలిపారు. ప్రతి ఒక్కరూ జ్యోతిబాపూలేని ఆదర్శంగా తీసుకొని సమసమాజన స్థాపన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నేరెళ్ల జోసెఫ్, యాకూబ్ పాషా, ఆనందపు రవి, ధరావత్,ఇటుకల శ్రీలత, పల్లెల రజిత, పెద్దమాముల సంధ్య,పోతుగంటి స్వప్న, వాసం రజిత, చిట్యాల పద్మ, ఎండీ నాజీయా తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరుల ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు

గణపురం ఏప్రిల్ 11 ప్రభాతవార్త



మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన గంధం రేణుక విజేందర్ ల కుమార్తె శ్రీజ, ప్రశాంత్ ల వివాహ వేడుకలకు శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి మాజీ ఎంఎంపీ చైర్మన్ పొలసాని లక్ష్మీ నరసింగ రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు వైనాల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామంచ భద్రయ్య, శివరాత్రి గణేష్, మాజీ సర్పంచ్ ఓధాకర్, కాళ్ల రంగయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

*గణపురం ఏప్రిల్ 11 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన ప్రాంగణంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారుఈ సందర్భంగా అణగారిన కులాల ప్రజల్లో విద్యా వ్యాప్తికి తన కృషిని కొనసాగించిన సేవలను గుర్తు చేశారు. అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్ దూడపాక శ్రీనివాస్ రజనీకాంత్ సంపత్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలి

*మల్హార్ రావు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ కమిటీ చైర్మన్ విజయగిరి సమ్మయ్య ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్జిగిరి సమ్మయ్య మాట్లాడుతూ బలహీనవర్గాల పై జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ పెరిగిన ఫూలే సమాజంలో మహిళపై వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన పూలే 1948లో అమ్మాయిల కోసం ప్రత్యేకంగా స్కూలు ఏర్పాటు చేశారని, కుల మతాలకు అతీతంగా అందరికీ సమానంగా హక్కులు ఉండాలని పూలే పోరాటం చేశారని, వెనుకబడిన కులంలో పుట్టి చిన్నప్పుడు నుండి కష్టాలు ఎదుర్కొన్న పూలే సత్య శోధక్ సమాజ్ పేరుతో ఒక సంస్థ ఏర్పాటు చేసి బలహీన వర్గాల తరఫున సామాజిక అసమానతల మీద ఆలు పెరగని పోరాటం చేసి అనగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం సమాజ స్థాపనకై కృషి చేసిన సంఘ సంస్కృత సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఆయన ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అయితే రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కొండ రాజమ్మ, రజక సంఘం మండల అధ్యక్షులు పావురాల ఓదెలు మండల అధ్యక్షులు భద్రపు సమ్మయ్య కుల సంఘాల నాయకులు అజ్మీర సమ్మయ్య లకావత్ సురేందర్ అయు బుద్దీన్ పులిగంటి రాములు రాజయ్య కొండూరు మమత తిప్పల రజిత తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పోషక అభియాన్ బట్వాడ కార్యక్రమం

*నల్లబెల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

గత మూడు రోజులుగా అంగన్వాడీ కేంద్రాలలో పోషన అభియాన్ బట్వాడ కార్యక్రమం కొనసాగుతుంది. ఇందులో భాగంగా శుక్రవారం నారక్కపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో ఆహార వంటకాలను తయారు చేయడంపై ప్రదర్శన, అవగాహన కార్యక్రమాలు అంగన్వాడీ టీచర్లు నిర్వహించారు. స్థానికంగా దొరికే వంట సరుకులతో బలవర్ధకమైన ఆహారాన్ని ఏవిధంగా తయారు చేయాలో వంటకాలు తయారు చేసి అంగన్వాడీ టీచర్లు బాలింతలకు, గర్భిణీస్త్రీలకు సూచించారు. ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల బాలలకు చిన్ననాటి నుండి బలవర్ధకమైన ఆహారాన్ని భుజించే విధంగా అలవాటు చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వెంకటలక్ష్మి, రమాదేవి, శరణ్య, ఆయాలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కేశ్వరంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం...

*మహదేవపూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*




మహదేవపూర్ మండలం ఎల్కేశ్వరం గ్రామంలో శుక్రవారం రోజున ఏఐసీసీ మరియు టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కోట సమ్మయ్య, గుడాల శ్రీనివాస్, వామన్ రావు, బుర్రి శివరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ విధులలో పాద యాత్ర నిర్వహించారు. గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించిన ఎండి అక్బర్ ఖాన్. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు.. మహాత్మాగాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం, ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుంది. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, ఎస్టీ సెల్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

*మల్హార్ రావు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ ఆధ్వర్యంలో పీడిత జన బాంధవులు, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేసరపు నరేష్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే భారత ప్రప్రథమ సామాజిక తత్వవేత్త. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణచివేతకు గురవుతున్న ప్రజలకు ఆత్మస్థైర్యం అందించేందుకు, వారి హక్కుల కోసం, నిరంతరం ప్రతికూల పరిస్థితులలో పోరాటాలు చేసి సత్య ధర్మశోధక మండలిని స్థాపించి, పలు సమస్యలపై పోరాడిన మహోన్నతులు పూలే అని, సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారునిగా, సంస్కరణవాదిగా, సాంఘిక సేవా తత్పరునిగా, బాలికా విద్య ప్రోత్సాహకునిగా, మహిళా హక్కుల పరిరక్షకునిగా, కార్మిక పక్షపాతిగా, దీన జన బాంధవునిగా, లింగ వివక్షకు వ్యతిరేకిగా అణగదొక్కబడిన వర్గాల హృదయాలలో చిరస్థాయిగా మహాత్మ జ్యోతిరావు పూలే నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్ మాదిగ, ఇందారపు మొగిలి మాదిగ, ఇందారపు రవి మాదిగ, ఇందారపు కుమార్ మాదిగ, ఇందారపు సమ్మయ్య మాదిగ, ఇందారపు శ్రీనివాస్ మాదిగ, కేసారపు అరుణ్ మాదిగ, ఇందారపు చరణ్ మాదిగ, ఇందారపు హేమంత్ మాదిగ, రఘు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## పల్లె పల్లెకు రాజ్యాంగాన్ని వివరిస్తాం ..జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో ..

### కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బడితల రాజయ్య

*మల్హార్ రావు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దతుండ్ల, ఆడవాలపల్లె మరియు దుబ్బపేట గ్రామాలలో శుక్రవారం ఏఐసీసీ, పిసిసి మరియు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య, పెద్దతుండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి, ఆడవాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు అజ్మీర రాజు నాయక్, దుబ్బపేట బిక్షపతి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో కాంగ్రెస్ జెండా పట్టుకుని ర్యాలీగా పల్లె పల్లెకు పర్యటించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు బడితల రాజయ్య మాట్లాడుతూ స్వతంత్రం తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ స్వతంత్ర సమరయోధులు అయినటువంటి నాటి శాంతియుతంగా ప్రేమే లక్ష ్యం సేవే మార్గంగా మహాత్మా గాంధీ మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కనుమరుగు చేస్తున్నటువంటి బిజెపి పార్టీ తప్పిదాలను గ్రామ గ్రామాన గడపగడపకు తెలియజేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహర్రావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అయిత రాజిరెడ్డి, మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బానోతు కిషన్ నాయక్ , మండల మహిళా అధ్యక్షురాలు కొండ రాజమ్మ, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు లకవత్ సవేందర్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు మంత్రి రాజసమయ్య, మండల మహిళా ఉపాధ్యక్షురాలు రజిత, మాజీ ఉపసర్పంచ్ కోడూరి మమత , యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు మండల రాహుల్, మాజీ సర్పంచులు బానోతు రాజు నాయక్, లోకే సుధాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి నర్సింగరావు, బండ విష్ణువర్ధన్ రెడ్డి, సబ్బిడి రమణారెడ్డి, జోడు సదయ్య జోడు రాజేష్ జంగపోశయ్య ఆడవాళ్ళ మహేష్ ఆడవాల శ్రీనివాస్, బియ్యని రాజమోళి ఉజ్జా నాయకు అజ్మీర రాజు నాయక్ అజ్మీర లక్ష ్మణ్ నాయక్ గడ్డం వేణు జంగా పోచయ్య మందపల్లి అంజి బబ్బిలిఅనిల్ దొంతుల సతీష్ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప జన్మదిన వేడుకలో దివ్యపడిపూజ

*నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

స్థానిక నర్సంపేట పట్టణంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్త ఆధ్వర్యంలో ఉత్తరాషాడ నక్షత్రం పురస్కరించుకొని అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహానికి ఘనంగా అభిషేకం, శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో 258 మంది స్వాములకు మాలధరించగా మహాన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతల కమలాకర్‌రెడ్డి, దొడ్డ రవీందర్, శ్రీరామ్‌ఈశ్వరయ్య, ఇరుకుల్ల వీరలింగం, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, మదనపెల్లి సత్యనారాయణ, శింగిరికొండ రవీందర్, తోట బాలభాస్కర్‌గుప్తా, బండారుపల్లి చెంచారావు, శ్రీరాం కిరణ్, దొడ్డ వేణు, మల్యాల రాజు, ఆలయ అర్చకులు గురుస్వాములు, గుమస్తా దేశి రాము, హనుమాన్ మాల భక్త కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వడగళ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతంగాన్ని ఆదుకోవాలి

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు**

*నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



రెండు రోజుల క్రితం నర్సంపేట సబ్ డివిజన్లో కురిసిన వడగళ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం నర్సంపేట సబ్ డివిజన్‌లో కురిసిన వడగళ్ల వర్షానికి 100లాది ఎకరాల్లో చేతికి వచ్చిన వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని పొట్టదశలో ఉన్న వరి పంట పూర్తిగా దెబ్బతిన్నదని, వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు ఆర్థికంగా నష్టపోయారని, వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను, వ్యవసాయ రెవెన్యూ అధికారులతో సర్వే జరిపించి పంట దెబ్బతిన్న ప్రతి ఎకరాకు రూ.50000 నష్టపరిహారం అందించాలని ఏఈవోకి మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కోరబోయిన కుమారస్వామి, నాయకులు జినుకుల చంద్రమౌళి, లక్క రాజు, నర్సింహరాములు, కార్తిక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ఐ వీ.గోవర్ధన్**

*నల్లబెల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి అనుమానితులు కంటపడినట్లయితే వెంటనే పోలీసు అధికారులకు సమాచారం అందించాలని నల్లబెల్లి ఎస్ఐ వీ.గోవర్ధన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం చేత రాత్రివేళ ప్రజలు ఆరు బయట నిద్రిస్తున్న తరుణంలో పోలీసు ఉన్నతాధికారుల ఆదేశానుసారం పలు సూచనలను పాటించాలని ఆయన మండల ప్రజలను కోరారు. ఆరు బయట నిద్రించేటప్పుడు బంగారు, వెండి ఆభరణాలు ధరించకుండా ఇంట్లో జాగ్రత్త భద్రపరుచుకోవడంతో పాటు ఇంటి తలుపులకు పకడ్బందీగా ఉండే తాలాలు వేసుకోవాలని ఆయన సూచించారు. వేసవిలో రాత్రి వేళ దొంగల బెడద కారణంగా అపరిచిత వ్యక్తుల పట్ల అప్రత్తంగా ఉండి. ంటి తాలాలను సిన తాలాలను ఒకటికి రెండు సార్లు జాగ్రత్తగా వేశామా లేదా అని చూసుకోవాలన్నారు. బంగారు ఆభరణాలు, డబ్బులను జాగ్రత్తగా భద్రపరుచుకొని ఇతరులకు తెలియజేయకూడదని ఆయన పేర్కొన్నారు. మండల ప్రజలు పోలీస్ శాఖ సూచనలను పాటించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి అనుమానం కలిగిన వ్యక్తుల సమాచారాన్ని పోలీస్‌శాఖకు అందించి తగు రక్షణ పొందాలని స్థానిక ఎస్ఐ వీ.గోవర్ధన్ మండల ప్రజలను కోరారు.

## ఓయు చరిత్ర విభాగ పరిశోధకుడు బానోతు మురళి కృష్ణ

*నెక్కొండ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



మారుమూల గిరిజన తండాల్లో పుట్టి ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ నుండి చరిత్ర విభాగంలో ప్రొఫెసర్ అడపా సత్యనారాయణ పర్యవేక్షణలో టెంపుల్ కల్చర్ ఇన్ తెలంగాణ 800-1687 సిఈఏ హిస్టారికల్ పెర్సపెక్టివ్ ఇన్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం టేకులకుంట తండా గ్రామానికి చెందిన బానోతు అమీకి మంగ్యా దంపతుల కుమారుడు మురళీకృష్ణ చిన్నతనం నుండి ప్రభుత్వ సాంఘీక సంక్షేమ హాస్టల్స్‌లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు. ఇంటర్, డిగ్రీ కూడా ప్రభుత్వ కాలేజీలో చదువుకున్నాడు. పీజీ ఓయు క్యాంపస్‌లో పూర్తి చేసి ఓయూలోనే పీహెచ్‌డి ప్రవేశం పొంది డాక్టరేట్ సాధించారు. ఈ సందర్భంగా చరిత్ర విభాగం అధ్యక్షులు ప్రొఫెసర్ లావణ్య ప్రొఫెసర్ ఇందిరా, డా.అరుణ పరిపాటి డా.పి.రమేష్ చేతుల మీదుగా అందుకోవడం పట్ల బానోతు మురళీకృష్ణను అభినందించారు. గిరిజన పేదరిక కుటుంబంలో జన్మించిన కూడా పట్టుదలతో కష్టపడి చదువుకొని డాక్టరేట్ పొందడం పట్ల సంతోషంగా ఉందని మురళీకృష్ణ తెలిపారు.

# రైతులకు అండగా ప్రభుత్వం

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*చిల్పూర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*



రైతులకు అండగా ప్రభుత్వం కృషి చేస్తుందని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మద్దతుధర అందించడం, మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాల్‌కు 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణమాఫీ, రైతు భరోసా 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. కేంద్రప్రభుత్వం ధాన్యం మద్దతు ధరపెంచాలని, కనీసం 3వేల రూపాయలు ఉండే విధంగా పెంచాలని డిమాండ్ చేశారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని, కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందు బాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహ కులకు సూచించారు. కార్యక్రమంలోవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ దేవస్థాన కమిటీ చైర్మన్ శ్రీధర్ రావు, కాంగ్రెస్ నాయకులు పొలాపెల్లి రంజిత్ రెడ్డి, ఊరడి సతీష్, మామిడాల లింగరెడ్డి,వ్యవసాయ శాఖ అధికారులు, మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

*జనగామ టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం స్టాఫ్ సెక్రటరీ బి.వాసు మాట్లాడుతూ భారతదేశంలో పేద అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, స్త్రీల విద్య కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిబాపూలే అని, సామాజిక ఉద్యమకారుడిగా, కుల వివక్షతకు వ్యతిరేకంగా అన్ని వర్గాల సమానత్వానికి పాటుపడిన మహాత్మా జ్యోతిబా పూలే సేవలు నేటి సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. సమానత్వంలేని కాలంలో సత్య శోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేసి సమానత్వానికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రతన్‌సింగ్, సరోజన, జయరాం, రాములు, రాజయ్య, శత్రు, వీరన్న, ఉపేందర్, సారయ్య, స్వరూప, స్వాతి, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే

*బచ్చన్నపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*



మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతిని పురస్కరించుకొని కులవక్షిత వ్యతిరేక పోరాట సంఘం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బచ్చన్నపేట కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల కార్యదర్శి గంధమల మనోహర్ మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం విద్యాభివృద్ధి కోసం తుది వరకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పోరాడినటువంటి జ్యోతిబాపూలే ఆశయాలు నేటి యువతరానికి కుల వివక్ష లేని సమాజం కోసం ఆత్మగౌరవ బతుకు కోసం ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత ఆదర్శంగా తీసుకుని పోరాటాల నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు శ్రీపతి నరేష్, కొమ్ము శిరీష, భగవాన్, భాగ్య, కెవిపిఎస్ సీనియర్ నాయకులు రామగల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**-జనగామ సీడీపీవో రమాదేవి**

*బచ్చన్నపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండలంలోని అయా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంలో టీచర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జనగామ ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలోని బచ్చన్నపేటలో, కొడవటూరు, కొన్నెలోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్రాల్లో ఆహర పదార్థాలు, చిరుధాన్యాలు, అనుబంధ ఆహారంపై తల్లులకు ఆవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డ వెయ్యి రోజుల వ్యవధి ఆరోగ్యానికి, అభివృద్ధికి పునాది అవుతుందన్నారు. చిన్నారులు, తల్లులు, గర్భిణీలు సకాలంలో పౌష్టికాహరం తీసుకుంటే పిల్లలు ఆరోగ్యవంతులు అవుతారని అన్నారు. అనంతరం చిరుధాన్యాలపై ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు మనోహర్, కవిత, టీచర్లు జ్యోతి, వనజ, రజిని, బాలమణి, కౌసల్య, ఉషారాణి, విజయ, పద్మ, ప్రేమలక్ష్మి, ఏఎన్ఎంలు పద్మావతి, సంతోష, మంజుల, పంచాయతీ కార్యదర్శి నర్సింహచారీ, రాజశేఖర్, రూపాచైతన్య పాల్గొన్నారు .

## సీఎం, ఎమ్మెల్యే పై ఓ రైతు అభిమానం

*పాలకుర్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*

సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిపై ఓ రైతు వినూత్నంగా అభిమానాన్ని చాటుకున్నారు. పాలకుర్తి మండలం శాతపురంకు చెందిన గాదరి రామయ్య కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకుడు. దశాబ్దాలుగా పార్టీలోనే కొనసాగుతున్నారు. సన్నాలకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుండడంతో పాటు సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు జరపడంపై ఆయన అభిమానాన్ని చాటుకున్నారు. ఏకంగా సీఎం, ఎమ్మెల్యేపై ప్రేమ, అభిమానంతో తన ధాన్యం రాసిపై వారి పేర్లను రాయడమే కాకుండా పార్టీ రంగులను వేశారు. రైతులు వాటిని చూసి హర్షం వ్యక్తం చేశారు.



# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు

## బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు

*పరకాల ఏప్రిల్ 11 (ప్రభాత వార్త)*

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు ఫూలేనని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు కొనియాడారు.శుక్రవారం పరకాలమున్సిపల్ విలీనగ్రామం పెద్ద రాజీపేట గ్రామంలో బీజేపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆద్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొని ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం ఇచ్చిన మహా నాయకుడు అన్నారు.ఆయన ఆడపిల్లల చదువు కోసం తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు. సత్యశోధక సమాజం ద్వారా నిరుపేదలకు వివాహాలు జరిపించాడన్నారు. ఎన్నో పాఠశాలలు వసతి గృహాల ద్వారా అనేక మంది విద్యార్థులు జీవితాలలో వెలుగును నింపిన మహనీయుడు అన్నారు. మహిళా విద్యకు ఆంధ్రుడు పూలే అని ఆయన చూపిన మార్గమే ఈనాటిఅభివృద్ధికి మూలాధారంగా నిలుస్తుంద న్నారు. సత్యమేవ జయతే నినాదం తో సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురుప్రసాద్,గుజ్జ సత్యనారాయణ రావు,జిల్లా నాయకులు ఆర్ పి జయంతి లాల్, బెజ్జంకి పూర్ణ చారి,మార్త రాజభద్రయ్య, పరకాల రూరల్ మండలం అధ్యక్షుడు కాసాగాని రాజకుమార్, 64వ బూత్ అధ్యక్షుడు తడక పూర్ణచందర్,బండి రాజునాయకులు కుక్కల విజయ్ కుమార్, సంగా పురుషోత్తం, మార్త బిక్షపతి, ఒదేలు, కొమ్మిడి మహేందర్ రెడ్డి, అడప వెంకన్న,బాబు యాదవ్, ముష్క దేవేందర్, పుట్ట రవీందర్, సుర సంతోష్, మురళి, లింగయ్య, శ్రీనివాసరెడ్డి, వీరస్వామి, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలను నెరవేర్చాలి...మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలను నెరవేర్చాలని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. పరకాల మున్సిపల్ విలీన రాజిపేట గ్రామంలో మహాత్మ జ్యోతి ఫూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నేతలు మాట్లాడుతూ.. జ్యోతిబాపూలే ఆశయాలను నెరవేరుస్తూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు శనిగరపు నవీన్, గొర్రె రాజు ,పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సుజయ్ రణదేవ్ ,సీనియర్ నాయకులు మార్క రఘుపతి, మొలుగూరి శ్రీనివాస్,మక్సుద్ , పెర్వాల రమేష్ పాల్గొన్నారు.ఎస్ ఎఫ్ ఐ ఆద్వర్యంలో... పరకాల పట్టణంలో మహాత్మ,జ్యోతిరావు పూలే వేడుకలు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ హాజరై మాట్లాడుతూ భారత సాంఘిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆని అన్నారు. మహారాష్ట్ర పూణేలో 1827 ఏప్రిల్ 11న జన్మించి ,అట్టడుగు వర్గాల్లో జన్మించి ఆనాటి మను ధర్మం నాలుగు పాదాల నడుస్తుందన్నారు .కుల వ్యవస్థలో అట్టడుగున ఉన్న సమాజంలో పురుషులకు సమానంగా ఏమాత్రం అవకాశాలు పంచుకునే పరిస్థితి స్త్రీలకు లేదు అన్నారు. ముఖ్యంగా బాలికలు పాఠశాలకు వెళ్లి చదువుకోవడం తప్పుగా భావించేవారు అటువంటి పరిస్థితులను మార్చాలని పూలే నడుం బిగించారనీ తెలిపారు.మహిళల కోసం ప్రత్యేక పాఠశాలను నిర్మించి, మహిళలు సమాజంలో గౌరవంగా తిరుగుతున్నారంటే మహాత్మ జ్యోతిరావు వలనే అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎండి గౌస్,భాస్కర్,ఉపాధ్యాయులు సరస్వతి ,ఉదయ్ విజయ్ రామ్మోహన్ విద్యార్థులు పాల్గొన్నారు.



## మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల ఏప్రిల్ 11 (ప్రభాత వార్త)*

మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు, శుక్రవారం సబ్ రిజిష్టర్ కార్యాలయం వద్ద మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు కాం గ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాబోయే కాలంలో మహిళలను అన్నివిధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుం దన్నారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, స్వయం సమృద్ధి సాధించాలనే సద్దుదేశంతో ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. మహిళలు పథకాన్ని సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. మిగితా వారికి ఆదర్శంగా నిలువాలని వివరించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళను కోటీశ్వరులు గా చేసే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, ఏటా రూ. 20 వేల కోట్లు వెచ్చించి బ్యాంకు ద్వారా వారి జీవన ఉపాధిని పెంపొందించే కార్యక్రమాన్ని చేపడుతతూ మహిళా సాధికారికత లక్ష్యంగా ముందుకుపోతున్నామని తెలిపారు. ఇప్పటికే రైతు రుణమాఫీ చేశామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నాం, ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల కింద సహాయం చేయడం జరుగుతుందన్నారు.మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కే నారాయణ, యంపీడీఓ పెద్ది ఆంజనేయులు, తహసీల్దార్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేష్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సుష్మా సబ్ రిజిస్ట్రార్ డి సృజన్ కుమార్, సిఐ క్రాంతి కుమార్, మెప్మా డీఎంసీ యం రజిత, రాణి మెప్మా టీఎంసీ తడుగుల సతీష్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మెప్మా ప్రియదర్శిని పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు సరిత, రుక్మిణి, అమరావతి, పరంజ్యోతి, సాంబయ్య, గోవిందు కుమార్, మెప్మా ఆర్పీలు, ఎస్ ఎస్ జి సభ్యులు తదితరులు పాల్గొన్నారు .



## పూలే గొప్ప సంఘసంస్కర్త మానవతావాది

### పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

*ఏప్రిల్ 11, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త మానవతా వాది అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతి రావు పులే చిత్ర పటానికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు !! ఎం.ఎల్.ఏ. నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎందఱో మహనీయుల పోరాటాల ఫలితంగానే అన్ని హక్కులు సాధించుకోగాలిగామని ఆ మహనీయుల్లో జ్యోతి రావు పులే ఆదర్శం. సమాజంలో అణగారికి వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త,మానవతావాది, మహాత్మా జ్యోతిరావు పూలే. పూలే ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తి దాయకమని నాయిని రాజేందర్ రెడ్డి అంటూ జ్యోతిరావు పూలే ను గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వేముల శ్రీనివాస్, కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ నాగరాజు, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ తోట వెంకట రాజ్ కుమార్, జిల్లా ఐ ఎన్ టి యు సి చైర్మన్ కూర వెంకట్, అంబేద్కర్ రాజు, బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, వీసం సురేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, పల్లె రాహుల్ రెడ్డి, ఇప్ప శ్రీకాంత్, బండారి జనార్ధన్ గౌడ్, రాజమల్లా రెడ్డి. మహమ్మద్ జాఫర్, మాడిశెట్టి సతీష్, వల్లపు రమేష్, రహీమున్నిస్సా బేగం, తాళ్ళపల్లి మేరీ, తక్కలపల్లి మనోహర్, పి. ఆంజనేయులు, గాండ్ల స్రవంతి, మహమ్మద్ ఖుర్షీద్, మండల సమ్మయ్య, లహరి, మల్లం కుమర్, ఆజాద్ సింగ్ పాల్గొన్నారు.



## నేడు హనుమాన్ శోభాయాత్ర

*పరకాల ఏప్రిల్ 11( ప్రభాత వార్త)*

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శోభాయాత్ర నిర్వహించనున్నట్లు విశ్వహిందూపరిషత్ పట్టణ అధ్యక్షుడు పల్నాటి సతీష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరకాల పట్టణంలోని శ్రీ భవానీ కుంకు మేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించనున్నారు. సాయంత్రం 4గంటలకు కుంకుమేశ్వర ఆలయం వద్ద నుంచి బస్టాండ్ చౌరస్తా నుంచి పట్టణ పుర వీధుల మీదుగా తిరిగి కుంకుమేశ్వర స్వామి ఆలయంకు బైక్ ర్యాలీ చేరుకుంటారన్నారు. బైక్ ర్యాలీలో హిందూబంధువులు పాల్గొని శోభాయాత్రను జయప్రదం చేయాలని కోరారు.

## ఆశ్రమ పాఠశాల ఎఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

### ప్రతీ నెల వేతనాలు చెల్లించాలిగుర్తింపు కార్డులు ఇవ్వాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

*ఏప్రిల్ 11, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలలో,పోస్టు మెట్రిక్, ప్రీ మెట్రిక్ హాస్టల్లలో హనుమకొండ వరంగల్లు జనగామ జిల్లాలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంల విస్తృత సమావేశం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ లో జి శ్వేత అధ్యక్షతన శుక్రవారం జరిగింది.ఈ సమావేశానికి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి హనుమకొండ జిల్లా సిఐటియు కార్యదర్శి రాగుల రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ వసతి గృహాలలో ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎమ్ లుగా సుమారు ఐదు వందల మంది ఏడు సంవత్సరాలుగా పని చేస్తున్నారన్నారని, వీరంతా ఆశ్రమ పాఠశాలలకు, వసతి గృహాలకు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటూ ఆదివాసీ విద్యార్థులకు అనునిత్యం వైద్య, ఆరోగ్య సేవలు అందిస్తూ కంటికిరెప్పలా కాపాడుతున్నారన్నారు. ఏఎన్ఎం లకు వారాంతపు, పండగలకు ఎలాంటి సెలవులు ఇవ్వడం లేదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా సెలవులు దొరకక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. సదరు కాంట్రాక్టర్ ఎంత వేతనము నిర్ణయించి ఇస్తున్నారో కూడా వీరికి తెలియని పరిస్థితి ఉందన్నారు. దసరా, సంక్రాంతి వంటి పండగలప్పుడు విద్యార్థులకు సెలవులిస్తే వీరికి వేతనంలో కోత పెడుతున్నారు. పని ప్రదేశంలో వీరికి కనీస మోలిక సౌకర్యాలు ఉండటం లేదు. ఏఎన్ఎం లకు ఇవ్వాల్సిన మెడికల్ కిట్ లో అవసరమైన సామగ్రి మొత్తం ఉండటం లేదన్నారు. కనీసం విద్యార్థులకు సరిపడా మందులు కూడా ప్రభుత్వం సప్లై చేయడం లేదనీ. వీరి వేతనం నుండి ఈఎస్ఐ,పిఎఫ్ కటింగ్ లు జరుగుతున్నాయి కానీ ప్రభుత్వము నుండి జమ కావలసిన ఈఎస్ఐ, పిఎఫ్ డబ్బులు జమ కావడం లేదు ఎలాంటి వివరాలను కూడా కాంట్రాక్టర్ స్పష్టంగా తెలియజేయడం లేదని అన్నారు.ఇస్తున్న వేతనాలు కూడా నెలల తరబడి బకాయిలు పెట్టడం వలన కుటుంబాల పోషణ భారంగా మారిందన్నారు. అగ్రిమెంట్ ప్రకారం మూడు నెలల వేతనాలు అడ్వాన్స్ గా చెల్లించాల్సిన కాంట్రాక్టర్లు చెల్లించడం లేదన్నారు. వేతనాలు సకాలంలో చెల్లించని కారణంగా పస్తులుండంతో పాటుగా పిఎఫ్, ఈఎస్ఐ చెల్లింపులలో అకారణంగా వర్కర్ల వేతనం నుండి పెనాల్టీ కట్టాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే వీరి సమస్యల పై స్పందించి వేతనాలు ప్రతీ నెలా 5తేదీ లోపు సక్రమంగా చెల్లించాలన్నారు. థర్డ్ పార్టీ కాంట్రాక్టర్ నుండి కాకుండా డిపార్ట్మెంట్ ట్రెజరీ ద్వారా నేరుగా వర్కర్ ఖాతాలోకి వేతనం జమ చేయాలన్నారు. వేతనంతో కూడిన వారాంతపు సెలవులు, పండుగల సెలవులు, మెటర్నిటి సెలవులు ఇవ్వాలన్నారు. గుర్తింపు, ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలన్నారు. వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం వెంటనే గిరిజన ఆశ్రమ పాఠశాలల ఏఎన్ఎమ్ ల సమస్యలు పరిష్కరించాలని కాసు మాధవి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లా కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.హనుమకొండ జిల్లా నూతన కమిటీఅధ్యక్షురాలు గుగులోతు శ్వేత ప్రధాన కార్యదర్శి గుగులోతు కవిత ఉపాధ్యక్షులు బోడ రాజేశ్వరి సహాయ కార్యదర్శి మాలోతు సునీత కోశాధికారి టి రాధిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వరంగల్ జిల్లా కమిటీఅధ్యక్షురాలు కే సుజాత, ప్రధాన కార్యదర్శి డి పుష్పలత, ఉపాధ్యక్షురాలు లావణ్య, సహాయ కార్యదర్శి పి సరిత, కోశాధికారి కమల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



# జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త మానవతావాది

## ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*ఏప్రిల్ 11, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*
ఎందరో మహనీయుల పోరాటాల ఫలితంగానే అన్ని హక్కులు సాధించుకోగలిగామని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను అన్నారు. శుక్రవారం పూలే జయంతి సందర్భంగా రీజినల్ మేనేజర్



కార్యాలయంలో ఏర్పాటుచేసిన జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, వారి విద్యాభివృద్ధి కోసం ఎనలేని కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. పూలే ఆశయాలు కార్యచరణ నేటికీ స్ఫూర్తిదా యకమని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్, ఈ ఈ భాస్కర్. పిఒ డి. సైదులు, ఏవో రవీందర్, హనుమకొండ ఆర్టీసీ డిస్పెన్సరీ డాక్టర్లు నాగబండ కీర్తి, మన్మోహన్ సింగ్ లతోపాటు పిఒ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ వీరన్న, ఆర్ఎం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, వరంగల్ టు డిపో ఎం ఎఫ్ అమల, ఏవో ఆఫీస్ సూపరిండెంట్ సురేష్, సెక్యూరిటీ ఎస్సై నయీమ్, హెడ్ కానిస్టేబుల్ బాసాని రవి, కానిస్టేబుల్ అశోక్ లతోపాటు బీసీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎం. సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు శ్రీనివాస్, ప్రభాకర్, నాన్ ఆపరేషన్ బీసీ సంఘం రీజినల్ కార్యదర్శి ప్రవళిక, మంజుల, రాధిక, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కార్యదర్శి నాగయ్య, అధ్యక్షులు దేవేందర్, జోనల్ నాయకుడు బట్టు స్వామి, రీజినల్ నాయకులు ఎల్లయ్య, తదితరులతో పాటు రీజినల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది, ఏవో ఆఫీస్ సిబ్బంది, పిఒ ఆఫీస్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాయపర్తి మండలం యువజన నాయకులు

*రాయపర్తి ప్రభాత వార్త ఏప్రిల్11*
హైదరాబాద్‌లో ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి ఝాన్సీ రెడ్డి గార్లను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు. హైదరాబాద్‌లోని వారి నివాసంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారిని మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారిని కొడకండ్ల మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, అలాగే రాయపర్తి మండలానికి చెందిన యువజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గాభివృద్ధిపై, ప్రజల మౌలిక అవసరాలపై, గ్రామ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై ఎమ్మెల్యే గారికి, ఇంచార్జ్ గారికి తెలియజేశారు. ఎమ్మెల్యే గారు సహానుభూతితో వారి సమస్యలు విన్నారు మరియు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇదే కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు నాయకులకు దిశానిర్దేశం చేస్తూ, పార్టీ బలోపేతానికి పటిష్టమైన సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. యువజన నాయకుల ఉత్సాహం, కార్యకర్తల నిబద్ధతను అభినందించారు. ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గార్లను కలిసిన వారిలో రాయపర్తి మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, ఎండి రియాజ్, ఎండి ఫెరోజ్, బక్కతట్ల రాజశేఖర్, మచ్చ సచిన్, ఉన్నారు.



# తెలంగాణలో ఒబెన్ ఎలక్ట్రిక్ గ్రాండ్ ఎంట్రీ.

**వరంగల్‌లో 1, హైదరాబాద్‌లో 2 కొత్త షోరూమ్ లు.**

**రాష్ట్రంలో వేగం పెంచిన ఒబెన్ ఎలక్ట్రిక్ ఒబెన్ పాన్‌ఇండియా విస్తరణను కొనసాగిస్తోంది**

**ప్రత్యేక లాంచ్ ఆఫర్లో మొదటి 30 మంది కి ఉచిత గోల్డ్ కాయిన్**

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*
భారతదేశపు స్వదేశీ, ఆర్ అండ్ డి తో నడిచే ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తయారీదారు ఒబెన్ ఎలక్ట్రిక్, 3 కొత్త షోరూమ్ లను ప్రారంభిస్తూ తెలంగాణలోకి గణనీయమైన ప్రవేశం చేయడం జరిగిందని వ్యవస్థాపకురాలు సిఈఓ మధుమితా అగర్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ (సికింద్రాబాద్ కొండపూర్) లో 2, వరంగల్‌లో ఒకటి, ఒక్కొక్కటి ప్రత్యేకమైన ఒబెన్ కేర్ సర్వీస్ సెంటర్లను కలిగి ఉన్నాయి అన్నారు. ఈ విస్తరణ దక్షి ణ భారతదేశంలో బ్రాండ్ యొక్క పెరుగుతున్న ఉనికిని బలోపేతం చేస్తుంది.
ప్రారంభ ఆఫర్ కింద ఒబెన్ ఎలక్ట్రిక్ ప్రారంభ స్వీకర్తల కోసం ప్రత్యేకమైన ఆఫర్ను విడుదల చేసినట్లు తెలిపారు.. కొత్తగా ప్రారంభించిన ప్రతి షోరూమ్లో ఒబెన్ రోర్ ఈజెడ్ ను కొనుగోలు చేసే మొదటి 30 మంది వినియోగదారులకు కాంప్లిమెంటరీ బంగారు కాయిన్ ను ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు.
ఒబెన్ యొక్క అధికపనితీరు గల ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లకు పెరుగుతున్న డిమాండ్ బలమైన అమ్మకాల తర్వాత సేవ ద్వారా నడిచే ఈ విస్తరణ బ్రాండ్ యొక్క దేశవ్యాప్త వృద్ధిలో మరో కీలక మైలురాయని సూచించారు. వినియోగదారులు డీలర్ భాగస్వాముల నుండి పెరుగుతున్న ఆసక్తి మద్దతుతో, ఒబెన్ ఎలక్ట్రిక్ ప్రతి నెలా 810 కొత్త షోరూమ్లను ప్రారంభిస్తోంది మరియు 26 ఆర్థిక సంవత్సరం నాటికి 100కి పైగా షోరూమ్లు, సర్వీస్ సెంటర్లతో 50కి పైగా భారతీయ నగరాల్లో ఉనికిని స్థాపించే మార్గంలో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ విస్తరణపై వ్యాఖ్యానిస్తూ, ఒబెన్ ఎలక్ట్రిక్ యొక్క పాన్‌ఇండియా వృద్ధి ప్రయాణంలో తెలంగాణ కొత్త ఆశాజనకమైన మార్కెట్ను సూచిస్తుంది. స్థిరత్వం గురించి పెరుగుతున్న అవగాహన, ద్విచక్ర వాహన విభాగంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు స్పష్టమైన మార్పుతో, ఇక్కడ మా ప్రవేశం సకాలంలో, వ్యూహాత్మకంగా ఉంది. ఈ విస్తరణ పర్యావరణ స్పృహ గల వినియోగదారుల నుండి మాత్రమే కాకుండా వేగంగా అభివృద్ధి చెందుతున్న మా డీలర్ నెట్‌వర్క్ నుండి కూడా బలమైన డిమాండ్ ద్వారా నడపబడుతుంది. మా అధిక పనితీరు, మేక్‌ఇన్‌ఇండియా ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్ల ద్వారా, అమ్మకాల తర్వాత బలమైన మద్దతుతో, ఎలక్ట్రిక్ మొబిలిటీని రాష్ట్రవ్యాప్తంగా రైడర్లకు మరింత అందుబాటులో నమ్మదగినదిగా మార్చాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము అని అన్నారు.
ఇటీవల పంజాబ్, గుజరాత్, మధ్యప్రదేశ్ మరియు తెలంగాణ అంతటా 15 షోరూమ్ లు మరియు సర్వీస్ సెంటర్లను ప్రారంభించిన ఒబెన్ ఎలక్ట్రిక్, తన రిటైల్ పాదముద్రను డిసెంబర్ 2024లో 11 షోరూమ్ ల నుండి ఏప్రిల్ 2025లో భారతదేశం అంతటా 35కి పెంచింది. ఈ స్కేల్అప్ సంస్థ యొక్క విజయవంతమైన సిరీస్ ఎ నిధుల సేకరణను అనుసరిస్తుంది మరియు దేశవ్యాప్తంగా ఈవి స్వీకరణను నడిపించాలనే దాని దృష్టిని బలపరుస్తుంది. భారతదేశంలోని ఏకైక నిలువుగా ఇంటిగ్రేటెడ్ చేయబడిన ఈవీ మోటార్ సైకిల్ బ్రాండ్‌గా, ఒబెన్ ఎలక్ట్రిక్ ఎల్ ఎఫ్ పీ బ్యాటరీలు, హోమ్ ఫాస్ట్ ఛార్జర్లు మరియు వెహికల్ కంట్రోల్ యూనిట్లతో సహా అన్ని ప్రధాన భాగాలను డిజైన్ చేసి, తయారు చేస్తుంది. ఇది నిజమైన మేక్ ఇన్ ఇండియాకు కంపెనీగా మారుతుంది మరియు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.
దీని తాజా మోడల్, ఒబెన్ రోర్ ఈ జెడ్, పట్టణ ప్రయాణంలో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది. రూ. 89,999 నుండి ప్రారంభమయ్యే ధరలతో, హైపెర్ఫార్మెన్స్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ ఐ డి సి ఈక్వివలెంట్ రేంజ్ 175 కిమీ, 3.3 సెకన్లలో 040 కిమీ/గం యాక్సిలరేషన్ మరియు 95 కిమీ/గం టాప్ స్పీడ్, సాటిలేని రైడింగ్ అనుభవాన్ని అందిస్తుందని అన్నారు.

# కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సమస్య సీఎం దృష్టికి తీసుకెళ్తా

## - వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రవీందర్‌రెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*
గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌తో ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించుకొని, ఆందోళనలకు పూనుకుంటున్న సందర్భంలో శనివారం కాకతీయ యూనివర్సిటీలో కేయూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు చేస్తున్న ధర్నాకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విచ్చేసి కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల డిమాండ్స్ ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని, తప్పకుండా సీఎం పరిష్కరిస్తారని నమ్మకం ఉందని, కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆందోళన చెందవద్దని ఆయన తెలిపారు. అంతకుముందు కాకతీయ యూనివర్సిటీ రెండవ గేటు నుండి రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ పిలుపులో భాగంగా నిరసన ర్యాలీని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు కేయూ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు నిర్వహించి అనంతరం ధర్నా చేశారు. అదేవిధంగా ఈ ధర్నాకు టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి విచ్చేసి గతంలోనే మీ సమస్యను ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్ రెడ్డి దృష్టికి తీసుకుపోయినానని, రెండు మూడు రోజుల్లో సీఎం అపాయింట్మెంట్ తీసుకొని తప్పకుండా మీ సమస్యను విన్నవించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ధర్నాకు విచ్చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దృష్టికి పలు అంశాలను కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తీసుకపోగా, తమ న్యాయమైన డిమాండ్‌ను త్వరలో పరిష్కరిస్తే మా కుటుంబాలు ఆందోళన చెందకుండా ఉంటాయని, జీవో నెంబర్ 21 మాకు భయాందోళనకు గురి చేస్తుందని, కొంతమంది అధికారులు దాష్టకం మూలంగానే ఈ జీవన తీసుకొచ్చారని మమ్మల్ని రెగ్యులరైజేషన్ చేసిన తర్వాతనే రిక్రూట్మెంట్ చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం కేయూ కోఆర్డినేషన్ కమిటీ నేతలు డా.పి.కరుణాకర్ రావు, డా.శ్రీధర్ కుమార్ లోద్, డా.సాదు రాజేష్, డా.మాదాసి కనకయ్య, డా.బి సతీష్, డా.నిరంజన్, డా.ఆశీర్వాదం, డా.సంకినేని వెంకన్న, డా.బిక్షపతి, డా.ఫిరోజ్, డా.ఆరూరి సూర్యం ,డాక్టర్ గడ్డంకృష్ణ, డా.జూల సత్య డా.సూర్యనారాయణ, డా.నాగయ్య, డా.చంద్రశేఖర్, డా.రఘువర్ధన్ రెడ్డి, డా.కవిత, డా.శ్రీదేవి, డా.స్వప్న, డా.వీణ, డా.సునీత, డా. సుచరిత పాల్, డా.సుజాత, డా.శ్రీలత, డా.సంగీత్ కుమార్, డా.బ్లెస్సీ ప్రియాంక, డా.ఉషా, డా.కల్పనకిరణ్, వాణిశ్రీ, డా.స్వామి, డా.సదాశివ, తూర్పాటి వెంకటేశు, ఆరడి ప్రసాద్, డా. సత్యనారాయణ, డా. వందన, పాల్గొన్నారు.



# పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*
కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకులు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణా రెడ్డిని కలిసి పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి పత్రం హైదరాబాదులో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పార్ట్ టైమ్ అధ్యాపకుల సంఘం బాధ్యులు డాక్టర్ తిరునాహరి శేషు మాట్లాడుతూ వివిధ యూనివర్సిటీలలో పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ప్రత్యక్ష రిక్రూట్మెంట్ ఉద్యోగాలలో పార్ట్ టైం అధ్యాపకులను అంతర్గత అభ్యర్థులుగా గుర్తించి ఉద్యోగాలలో వెయిటేజ్ ఇవ్వాలన్నారు. పార్ట్ టైం, కాంట్రాక్టు అధ్యాపకులకు జాబ్ సెక్యూరిటీ ఇచ్చిన తర్వాత నే రిక్రూట్మెంట్ చేయాలన్నారు. పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పదోన్నతి కల్పించాలన్నారు. రిక్రూట్మెంట్లో జీవో నెంబర్ 21లో కొన్ని మార్పులు చేయాలని కోరారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలకు అర్హత పీజీ కాబట్టి పీజీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డిగ్రీకి ఇచ్చిన 8 మార్కులను తీసివేసి పీహెచ్డీకి కలిపి మొత్తం 18మార్కులను పీహెచ్డీ కే ఇవ్వాలని కోరారు. జెఆర్ఎఫ్, యు జిసి నెట్, స్లేట్, సెట్ ఎంఫిల్ డిగ్రీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జీవో నంబర్ 21లో పేర్కొన్న విధంగా ఏ,బి సెక్షన్‌లలో వచ్చిన మార్కులను కలిపి 1:30 నిష్పత్తి రేషియోలో నూతన రిక్రూట్మెంట్ లో పార్ట్ టైం అధ్యాపకులకు ఇంటర్వ్యూలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి స్పందిస్తూ మీ విషయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మీకు న్యాయం జరిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని సానుకూలంగా స్పందించారు తెలిపారు. ఈ కార్యక్రమములో డాక్టర్ నరేందర్ డాక్టర్ దేవోజి నాయక్ పాల్గొన్నారు.



## ఘనంగా పూలే 198వ జయంతి వేడుక.

### నివాళులర్పించిన మాజీ వైస్ చైర్మన్ రేణుకుంట్ల సదయ్య.

*శాయంపేట, ఏప్రిల్ 11,( ప్రభాతవార్త)*

బహుజన చైతన్య మహిళా విద్యకు విశేష కృషి చేసిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్రేణిగుంట్ల సదయ్య అన్నారు. శుక్రవారం జ్యోతిరావు



పూలే 198వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు సదయ్య మాట్లాడుతూసామాజిక ఉద్యమాలకు మార్గదర్శి, బహుజన చైతన్య దీప్తి, వివక్షలపై పోరాడిన మహనీయుడు పూలే అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకుపోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల విజయ్ కుమార్( నాని), బీసీ సామాజిక ఉద్యమ నాయకులు దామర కొండ కొమురయ్య, తహరాపూర్ గ్రామ వార్డు మెంబర్ బిఆర్ఎస్వి జిల్లా నాయకులు సంతోష్, పసుల ప్రవీణ్ కుమార్ ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అరికిళ్ల దేవయ్య, ఎండి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిదాన్..

### కార్యక్రమం విజయవంతం....

### కరట్లపల్లి రమేష్...

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలంలోని దామెర గ్రామంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి గ్రామ అధ్యక్షులు ఠాకూర్ రామ్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జై బాపు జై భీమ్ సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా. ప్రజలు నీరాజనం పట్టి పాదయాత్రలో సక్సెస్ చేసినందుకు జిల్లా మండల గ్రామ నాయకులకు ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా కరెట్లపల్లి రమేష్ మాట్లాడుతూ



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ప్రజా సంక్షేమం కోసం . మహాలక్ష్మి ౹ ఉచిత ప్రయాణం తో మొదలైన సంక్షేమ పథకాలు 21 వేల కోట్ల రుణాలు మహిళలకు ఏర్పాటు చేయగా ఎస్సీ వర్గీకరణ. యంగ్ ఇండియా. రెసిడెన్షియల్ స్కూలు .సంక్షేమ హాస్టళ్లకు కాస్మోటిక్ చార్జీలు పెంపు మెట్రో రైలు విస్తరణ రీజినల్ రింగ్ రోడ్డు రాజు యువ వికాసం ఇంద్రమ్మ ఇల్లు 500 గ్యాస్ సిలిండర్ గృహ జ్యోతి రైతు భరోసా లాంటి సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఏకైక రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వమని సంక్షేమ పథకాలన్నీ ప్రజలు వినియోగించు కోవాలని ఈ సందర్భంగా కరెట్లపల్లి రమేష్ మీడియాకు వివరించారు రాబోయే రోజుల్లో మరెన్నో సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ పార్టీ ముందు ఉంటదని ఈ సందర్భంగా అన్నారు...

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

### ..సభఏర్పాట్లనుపరిశీలించిన.మాజి ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ 25 ఏండ్ల బిఆర్ఎస్ పార్టీ రజిత ఉత్సవములో భాగంగా భారీ బహిరంగ సభను కార్యకర్తలు నాయకులుముందుండి విజయవంతం చేయవలసిందిగా



కోరారు శుక్రవారం రోజున సభ స్థలాన్ని పరిశీలించి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు మండల కేంద్రంలోని చింతలపల్లి సమీపంలో ఈనెల 27 న జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారుఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ టిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి ధర్మసాగర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కర్ర సోమిరెడ్డి ధర్మసాగర్ మండలం మాజీ జెడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు టి ఆర్ ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డివోడితెల యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టి గౌడ్ పెంచికల్పేట్ మాజీ సర్పంచ్ దుగ్యాని సమ్మయ్య కోరే రాజకుమార్ పాటి. భగవాన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సభ స్థలాన్ని పరిశీలిస్తున్న.నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి....

*ప్రభాత వార్త ఏల్కతుర్తి*

ఈనెల 27న 25 సంవత్సరాల రజతోత్సవ మహాసభకు. 33 జిల్లాల కార్యకర్తల భారీ బహిరంగ సభ ఉన్నందున ముఖ్య నేతలు మండల కేం



ద్రానికి వచ్చి మండల అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో ముఖ్య నేతలకు సమస్తలాన్ని చూపిస్తూ రైతులతో సమావేశమోతు న్నారు వారి లో. పార్టీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు ఏనుగుల రాకేష్ రెడ్డి కమలాపూర్ పార్టీ మండల అధ్యక్షులు సత్తన్న మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి రాష్ట్ర గొల్లే మహేందర్ మాజీ ఎంపీటీసీ కడారి రాజు కొమ్మిడి మహిపాల్ రెడ్డి గారుమాజీ యూత్ అధ్యక్షులు పైడిపల్లి కిరణ్ తోచిట్టి గౌడ్ మొదలవారు ఉన్నారు.

## వికసిత భారత్ సాధనకు సమ్మిళిత వృద్ధి అత్యావశకం

### ప్రొఫెసర్ రవీందర్ లేనా..

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం ఏప్రిల్ 11 :*

ఈ రోజు స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాల అర్ధశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడిన అంతర్జాతీయ అతిథ ఉపన్యాస కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా సౌత్ ఆఫ్రికాకు చెందిన డర్బన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ దేనా పాల్గొని ప్రసంగించాడు. వికసిత భారత్ సాధనకు సమ్మిళిత వృద్ధి అత్యావశకం అని రవీందర్ లేనా పేర్కొన్నారు. భారతదేశము 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా



మారాలంటే, సమ్మిళిత వృద్ధి ద్వారానే సాధ్యం అని ప్రొ. రవీందర్ దేనా అభిప్రాయపడ్డారు. అభివృద్ధికి వెలుపల ఉన్న అన్ని వర్గాలను అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చే విధంగా అభివృద్ధి సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరొక అతిథి ప్రొఫెసర్ బీ సురేష్ లాల్, హెడ్ ఆఫ్ ది ఎకనామిక్స్ డిపార్ట్మెంట్, కాకతీయ యూనివర్సిటీ, మరియు కేయూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మాట్లాడుతూ ఇప్పటివరకు భారతదేశము అనుసరించిన అభివృద్ధి నమూనాల వలన భారత ఆర్థిక వ్యవస్థ స్తబ్దత నుండి శక్తివంతమైన స్థితికి రూపాంతరం చెందిందని పేర్కొన్నారు. 2047 వరకు అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ఎదగడానికి మానవ వనరుల అభివృద్ధితో పాటు గ్రామీణ వ్యవస్థాపన సౌకర్యాల సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. ఈ అంతర్జాతీయ అతిది ఉపన్యాస కార్యక్రమానికి ప్రొఫెసర్ గాలి రాజారెడ్డి ప్రిన్సిపల్ అధ్యక్షత వహించారు. రాజారెడ్డి అధ్యక్ష ఉపన్యాసంలో మాట్లాడుతూ మానవ వనరుల వృద్ధికి విద్యారంగం నైపుణ్య రంగాలు చాలా దోహదం చేస్తాయి అని వాటి అభివృద్ధి ద్వారానే దేశ ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్ధశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఎం రవీందర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ వెంకటరమణ, ఎం వెంకన్న, డాక్టర్ పి మాలతీలత తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## కేయూ సైక్లింగ్ పురుషుల జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పురుషుల సైక్లింగ్ జట్టును ఎంపిక చేసినట్టు క్రీడా కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బికనూర్లోని మహారా గంగా సింగ్ యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని వారు తెలిపారు. క్రీడాకారులను కేయూ ఉపకులపతి ఆచార్య కె ప్రతాప్రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అభినందించారు.



## దేశ అభివృద్దే బీజేపీ ధ్యేయం

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండలంలోని నల్లగుంట గ్రామంలో గావ్, బస్తీ ఛలో అభయన్ కార్యక్రమంలో భాగంగా 109, 110 బూతులలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూక్య జవహర్ లాల్ హాజరయ్యారు. మొదటగా 109, 110 బూతులలో ఉన్న రామాలయం మరియు కృష్ణాలయం లను దర్శించుకొని గుడి ప్రాంగణం లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి స్వచ్ఛ భారత్ చేశారు. అనంతరం కేంద్రం ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకంలోను కేంద్ర ప్రభుత్వ వాటా ఉందని, రేషన్ బియ్యం ఇస్తున్నటువంటి దానిలో కూడా కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోలు ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేవలం ఒక కిలో మాత్రమే ఇస్తుందని, గ్రామ పంచాయతీకి వచ్చే నిధులలో కూడా ఆర్థిక సంఘం నిధులు ఉన్నాయని, ఉపాధి హామీ పథకం కు సంబంధించిన నిధులు కూడా కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద ప్రతి పల్లెటూరుకు కూడా వచ్చే రోడ్లు కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో ఇండ్లు కూడా మంజూరు చేస్తున్నదని, రైతులకు వచ్చే పీఎం సమ్మాన్ నిధి సంవత్సరానికి రూ.6000 ఇస్తూ ఎరువులపై సబ్సిడీ ఇస్తుందని, ఆయుష్మాన్ భారత్ కింద ఎంతో మందికి ఆరోగ్య సేవలు అందిస్తున్నదని అన్నారు. బిజెపి పార్టీ కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టే పార్టీ కాదని, దేశం కోసం ధర్మం కోసం పనిచేసే పార్టీ అని, ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా నిలపాలనే ధ్యేయంతో ముందుకు పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

